REGISTERED No. 1118.

విడిపత్రిక అణా

అనుబంధము

ఆంధ్రపత్రిక

Founder
K. NAGESWARA RAO

ANDHRA PATRIKA DAILY

Editor
S. SAMBHU PRASAD

Vol. 26 } మద్రాసు 17-9-39 ఆదివారము MADRAS, SUNDAY SEPTEMBER 17, 1939 { No. 146

314537

రష్యా పోలండు పై దండెత్తెనా?

జర్మనీ అల్టిమేటమును పోలెండు తిరస్కరించుట

వార్సానగరవాసులకు జర్మనుల బెదరింపు

పోలెండు సేనలు జర్మను వ్యూహములను భగ్న మొనర్చుట

బగ్గునదికి, సాన్‌నదికి, విశ్చులానదికి మధ్య నున్న త్రిభుజంలో పోలెండు సేనలను అరికట్టవలెనని జర్మనులు వ్యూహములు పన్నుట

ముందుకు సాగిన జర్మను సేనలకు వెనుకనున్న జర్మను సేనలనుండి సహాయము రాకుండా పోలిషుపటాలములు శత్రువును భేదించుచున్నవి.

రుమేనియా దేశానికి, హంగరీ దేశానికి పోలండునుండి పోవు రాజమార్గములను జర్మనులు ఛేదింప యత్నించుచున్నారు.

హిట్లరు పోలెండు యుద్ధరంగం అంతా పరిశీలించెను

వార్సా లొంగిపోవలెనని అల్టిమేటం

లండను, సెప్టెంబరు 17:—

శనివారం సాయంత్రం 3-10 గంటలకు వార్సామీద జర్మనీ విమానముల నుండి కరపత్రములను పడేసినట్లు జర్మనీ రేడియోవార్త ప్రకటించినది. అందులో 12 గంటలలోగా వార్సా లొంగిపోవలెనని అల్టిమేటం ఉన్నదట. అల్టిమేటమును త్రోసివేసినట్లయితే, పట్నంలోని ప్రజలంతా 12 గంటలలో కాళీచేసి పోవలెనని కోరబడిరి. అట్లా వెళ్లిపోవటానికి ప్రత్యేకంగా రెండు మార్గాలు చూపిరి. తరువాత వార్సా యుద్ధరంగమగు ననిన్ని యేమి జరిగినప్పటికి అనుభవించవలెనని అందులో తెలిపిరి. ఈ అల్టిమేటమును ఉదయాన ఆఫీసరుద్వారా బట్వాడా చేయుటకు జర్మనులు ప్రయత్నించిరి. కాని పోలిషు ప్రధాన సేనాని ఆయనకు ప్రవేశమును గలుగజేయనీయలేదు.

పోలెండు వార్త

వార్సా, సెప్టెంబరు 17:—

ఇచట యీ క్రిందివిధముగ ప్రకటింపబడినది:—శత్రువుల ఫిరంగులనుండి వార్సా పట్టణ మధ్యమునకు మంటలు చాలదూరము ప్రసరింపజేయబడినవి.

అల్టిమేటం కరపత్రములలో పోలిషు ప్రభుత్వము వార్సాను జన ముండే పట్నము గాకుండ చేసి యుద్ధరంగముగ మార్చినట్లు కలదు. ఇంతవరకు జర్మనీ రైల్వే స్టేషన్లమీదను, వాయువిమానాశ్రయములమీదను, బారకాసులమీదను బాంబులను వేసినట్లును, యికమీద ఓపికతో నుండలేనట్లును ఆ అల్టిమేటములో నున్నది.

బర్లిను, సెప్టెంబరు 15:—

జర్మనుప్రభుత్వ ప్రకటన:—

పోలిషుయుద్ధరంగమును హిట్లరు నేడు విమానంమీద దీర్ఘప్రయాణంచేసి సందర్శించెను.

జర్మనులకు ప్రతిబంధకములు హెచ్చుచున్నవి

రోము, సెప్టెంబరు 15.—

"అజ్జర్వేటరు రోమనో" అను ఇటలీపత్రిక యిట్లు వ్రాసెను:—

పోలెండులోని జర్మను సేనలకు అంతకంతకు ప్రతిబంధకములు హెచ్చుచున్నవి. ఇటీవల కురిసిన వర్షములవల్ల పటాలములు చురుకుగా కదలలేకుండా ఉన్నవి. బరువులాగే మోటారురహదారి ఎక్కువగనుటవల్ల చిన్నచిన్నరస్తాలు రాకపోకలకు వీలుగాలేవు. ఈయుద్ధంలో వార్సా ముట్టడి ధైర్యసాహసములకును, స్వదేశాభిమానమునకును గొప్పతార్కాణముగా నున్నది.

జర్మనుల ఘోరదురాగతములు

ప్యారిసు, సెప్టెంబరు 15:—

పోలండులోని లోవునగరములోని రేడియోద్వారా జర్మనుల ఘోరకృత్యములు యీక్రింది రీతిగా ప్రకటింపబడెను:—

యూదుపట్టణములమీదను, పల్లెలమీదను జర్మనులు బాంబులవేయుచున్నారు. పోలండులోని దక్షిణభాగంలోను మధ్యభాగములోను జరిగేది అతి భయంకరంగా ఉన్నాయి. "అజ్జంవచ్చిన దేదైనా సరే వార్సాకు తూర్పుగా 15 మైళ్లదూరంలో కాటోజిన్ అనుచోట తీవ్రయుద్ధం జరుగుచున్నదని పోలిషుప్రజలే ఒప్పుకొనుచున్నారు.

దీనినిబట్టి చూడగా జర్మనులు కేవలము వార్సానగరమును పట్టుకొనునిమిత్తమే ప్రయత్నించుచున్నట్లుగా లేరు. తూర్పుప్రస్యానుండి జర్మనుసేనలు ఎక్కువగా ఆగ్నేయదిశగా బ్రెస్టులిటోస్కువైపుకు పోవుచున్నవి.

దక్షిణదిశను జర్మనులు ఒకవైపున లోవునగరముపై దండెత్తుచు, మరొకవైపున లోవునగరానికి, లూబ్లినునగరానికి మధ్య టోమాస్జోవ్‌పట్టణమువైపుగాను రావురుస్కాపట్టణం వైపుగాను జర్మను సేనలు ముందుకు చొచ్చుకొని పోవుచున్నవి.

ఈవిధంగా రెండువైపులనుండి జర్మనుసేనలు రావడం చూడగా, బగ్గునది, సాన్‌నది, విశ్చులానది, యీ మూడింటికి మధ్యనున్న త్రికోణంలో ఉన్న పోలండుసైన్యాన్ని జర్మనులు చుట్టుముట్టి అరికట్టవలెనని ఆలోచించుచున్నారు. పోలిషుసైన్యంలోని పెద్దభాగమును యీవిధంగా అరికట్టవలెనని యోచిస్తున్నారు.

ఈ విధంగా జర్మనులు ప్రయత్నించడం చాలా ప్రమాదకరమైన ప్రయత్నం. ఎందువల్లననగా ఒక్కవరుసగా ఉండే ఆయువుపట్టువంటి అనేకప్రాంతములను జర్మనులు ముందుగా జయించి వశపరచుకొంటూ ఇరువైపుల విస్తరించవలెను. అందుకొరకై ఆయువుపట్టులయిన రైలుమార్గములను రహదారిమార్గములను పోలండు సేనలు ధ్వంసంచేసినయెడల వెనుకనున్న జర్మను సైన్యం తప్పించుకొని, ఇరువైపుల నున్న జర్మను సేనలపై బడి పోరాటమును సాగింపవచ్చును.

లోవ్ నగరమును రక్షించుట కొరకును, పోలండు నుండి రుమేనియారాజ్యానికి పోవు రాజమార్గములను రక్షించుటకును పోలండు సేనలు అధికముగా మరికొన్ని పంపబడుచున్నవి.

డ్రోహోబిచ్ వద్దనను బోరిస్లా వద్దను కిరసనాయిలు గనులు కలవు. వానిని వశపరచుకొనుటకు జర్మనులు ప[illegible] నియోగించి ప్రయత్నించుచున్నారు. కాని అవి వారికి ఉపయోగపడకుండా ఆ కిరసనాయిలు బావులను అనటి యంత్రాలను పోలిషు సైనికులు నాశనం చేసి పోవుటకు సిద్ధంగా ఉన్నారు.

పశ్చిమ రంగంలో (ఫ్రాన్సు సరిహద్దులవద్ద) ఫ్రెంచిసేనల మూలంగా జిత్తికి ఎక్కువగనుటవల్ల పోలండులోని జర్మనువిమానములు అనటికి పంపబడుచున్నవి.

సీగ్ఫ్రీడుగుర్గ శేషశేషయొక్క ఫోటోలను ఫ్రెంచి విమానములను బ్రిటిషువిమానములును గతకొలది దినములనుండియు తీయుచున్నవి. ఫ్రెంచిసేనలు యింతవరకును జర్మను సరిహద్దులలోనికి ప్రవేశించి 500 చదరపుమైళ్ల ప్రదేశమును అక్రమించెను.

జర్మను విమానాశ్రయ వినాశనము

లండను, సెప్టెంబరు 16:—

వార్సానుండి రేడియోద్వారా యిట్లు ప్రకటింపబడెను:—

పోలండులో జర్మనువిమానములు పోస్నానియా అను చోట నిల్వయుంచబడుచున్నవి. అచటినుండియే జర్మనువిమానములు గత కొలది దినములనుండియు వార్సామీదకు వచ్చి బాంబులను వేయుచుండెను. పోలండు విమానములు పోస్నానియా విమానాశ్రయమును వద్దకు వెళ్లి ఆవిమానాశ్రయమును పూర్తిగా నాశనంచేసెను. ఇందువల్ల జర్మనులవిమానదండయాత్రలు తగ్గినవి.

జర్మనువిమానములు రయిలుమార్గములపై బాంబులువేయుట

బర్లిను, సెప్టెంబరు 15:—

జర్మనుప్రభుత్వము నేటిరాత్రి యిట్లు ప్రకటించెను:—

జర్మనువిమానములు రయిలుమార్గములమీద బాంబులను వేసి వాటిని ధ్వంసంచేయుటవల్ల వెనుకకుపారిపోవుటకు యత్నించుచున్న పోలండుసేనలకు చిక్కులను కల్పించెను. విశ్చులానదికి తూర్పుగానున్న కాల్బలములపై బాంబులవేయబడెను. అచటి మరఫిరంగులను రస్తాలును చాలా చెడగొట్టబడెను.

పోలండు సేనలను అరికట్టుట ఎట్లు?

ప్యారిస్, సెప్టెంబరు 15:—

లీజారు అను ఫ్రెంచి పత్రికయును, ఎలోడి-ప్యారిస్ అను ఫ్రెంచి పత్రికయును యిట్లు వ్రాసెను:—

పోలండు సేనలకు హంగరీ దేశంతోను రుమేనియాదేశంతోను రాకపోకల సంబంధంలేకుండా చేయుటకు తీవ్రమైన పోరాటం జరుగుచున్నది. వర్షాలు కురియుచుండుటవల్ల జర్మను సేనలకు ఆటంకములు కలుగుచుండుటచేత స్మిగ్లీడిజ్జు అను పోలిషుసేనాని చేతిక్రింద అజేయముగా నున్న పోలిషు సైన్యానికి కొంత సహాయ దుష్పాయంగా ఉంది.

'లా ఎపోకు' అను ఫ్రెంచి పత్రిక యిట్లు వ్రాయుచున్నది:—

పోలండులోని తూర్పు రంగములో నున్న పోలండు సేనలను పూర్తిగా అరికట్టవలెనని యు, హత మొనర్పవలెనని యు జర్మనులు ఆలోచించుచున్నారు. ఈ పనిని జర్మనులు చేయవలెనంటే రుమేనియా దేశంతో ఈ పోలిషు సైన్యమునకు రహదారులేకుండా దారులు కొట్టవలెను విస్తులై పునున్న చవిటిపర్రల నైపుకు ఆపోలిషు సేనలనువెనుకకు తరుమగొట్టి చిట్టచివరకు రష్యను సరిహద్దులవరకు తరుమవలెను.

జర్మనుల వ్యూహము

పోలిషు సేనలను అరికట్టుట

లండను, సెప్టెంబరు 15:—

పోలండు ఉత్తరభాగమునను, మధ్యభాగములోను, దక్షిణభాగములోను పోలిషు సేనలకు ముప్పు వాటిల్లుచున్నది. సేనలవద్ద నుండి ముందుకుసాగిన జర్మను సేనలకు సరకు సామగ్రులు సప్లయి కావలవు.

ఈ విధంగా జర్మను సేనలు చిక్కుపడగలవు.

ఇందుకు లాడ్జునగర విజయము తార్కాణముగా నున్నది.

ఈ నగరమును జర్మను సేనలు జయించెను.

కాని, దానిని తమస్వాధీనంలో ఉంచుటట్లుగా జర్మనులు కట్టుదిట్టం చేసికొనకుండా ముందుకు సాగిపోవుటవల్ల జర్మనులు జయించిన దానిని తిరిగి పోలిషు సేనలు వశపరచుకొనెను.

జర్మనులు యీ రీతిగా చుట్టు ముట్టకుండుటకు ప్రయత్నించేయెడల ఆమధ్య త్రికోణంలో నుండి పోలీసు సైన్యం తప్పించుకొని, ఇరువైపుల నున్న జర్మను సేనలపై బడి పోరాటమును సాగింపవచ్చును.

లోవ్ నగరమును రక్షించుట కొరకును, పోలండు నుండి రుమేనియారాజ్యానికి పోవు రాజమార్గములను రక్షించుటకును పోలండు సేనలు అధికముగా మరికొన్ని పంపబడుచున్నవి.

డ్రోహోబిచ్ వద్దనను బోరిస్లా వద్దను కిరసనాయిలు గనులు కలవు. వానిని వశపరచుకొనుటకు జర్మనులు ప[illegible] నియోగించి

సోవియటు సైన్యము పోలెండు ప్రవేశించుట

లండన్, సెప్టెంబరు 17:—

సోవియటు సైన్యము పోలెండు సరిహద్దులను దాటినటులమాస్కో రేడియో ప్రకటించెను.

లండను, సెప్టెంబరు 17:—

రాత్రి సోవియటుప్రభుత్వంవారు మాస్కోలోని పోలిషుప్రతినిధి కొక లేఖను బంపిరి. అందులో తమ యోగక్షేమముల గాపాడుకొనుటకును, తూర్పు పోలెండులోని తెల్లరష్యనులు, యుక్రేనియను అల్పసంఖ్యాకులను రక్షించుకొనుటకు సోవియటు రెడ్ ఆర్మీని యీ ఉదయం 6 గంటలకు పోలిషు సోవియటు సరిహద్దు దాటవలసినదిగా ఉత్తరువు చేయునట్లు తెలుపబడినది. ఈ విభంగా మాస్కోనుంచి జర్మనువార్తా ప్రచురణసంఘం తెలిపినది. (రూటరు)

రష్యా సైనిక సమీకరణము

10 లక్షలు క్రొత్తగా పటాలములలో చేరిరి

మాస్కో, సెప్టెంబరు 15:—

ఆగస్టు 31 తేదీన గావింపబడిన శాసనము ప్రకారము సైన్యములో చేరవలెనని ఉత్తరువు చేయబడిన నిర్బంధ సైనికులు నేడు, వెంటనే వచ్చి పటాలములలో చేరవలెనని ఆజ్ఞాపింపబడిరి. దీనివలన 10 లక్షలమంది సైనికులు వెంటనే పటాలములలో చేరవలసివచ్చునని అంచనా వేయబడెను.

"ధనస్వామ్య ప్రభుత్వములకు యుద్ధజ్వరము బాగుగ తలకెక్కినది. కనుక రష్యా సర్వసిద్ధమై మెలకువతో నుండుట చాల అవసరము" అని 'ప్రవాద' పత్రిక వ్రాసెను. (రూటరు)

జపానీయులు ఐరోపా రాష్ట్రములనుండి వచ్చివేయవలెను

విదేశాంగ కార్యాలయమువారి హెచ్చరిక

టోకియో, సెప్టెంబరు 15:—

ఐరోపారాష్ట్రములయందు గల జపానీయులందరిని సాధ్యమైనంతత్వరలో స్వదేశమునకు మరలి రావలసినదని హెచ్చరించిరి.

క్రొత్తగా అమలులోనికి తేబడిన పాసుపోర్టు నిబంధనలవలన, జపానీయులు విదేశములలో సంచారమొనర్చుట దుస్సాధ్యమగునాపర్చబడును.

ఇటలీయందలి జపాను సైనికాధికారులు

రోము, సెప్టెంబరు 15:—

జపానునుండి ఇచ్చటకు వచ్చియున్న ఆర్థిక సైనిక, నౌకారాయబార వర్గములవారు లండను మీదుగా జపానుకు తిరిగి వెళ్లుదురన్నారు.

ఆర్థిక రాయబారవర్గము లండనందు నిలిచిపోవచ్చును. (రూటరు)

పశ్చిమరంగమున ఫ్రెంచిసేనల విజృంభణము

సీర్కుకు ఉత్తరంగా 2 గ్రామాలు ఫ్రెంచివశమయ్యెను

సార్బ్రికెను ఆక్రమింపవలెనని ఫ్రెంచిసేనలు సిద్ధమగుచున్నవి

నీడ్‌నదికి యావలి యొడ్డున జరిగిన యుద్ధంలో జర్మను సేనలు వెనుకకు తరిమివేయబడెను

నీడ్‌నదికి ఆవలియొడ్డున సీగ్ఫ్రీడు లైను కలదు

సీర్కువద్ద జర్మను సేనల పరాజయం

మోసెల్లివద్ద రైలుమార్గమును జర్మనులు ధ్వంసం చేసికొనిరి

ప్యారిస్, సెప్టెంబరు 16:—

సీగ్ఫ్రీడు లైనువద్ద ఫ్రెంచిసేనలతో జర్మను సేనలు పోరాడుచున్నవి. ఇచట ఫ్రెంచి సేనలు గతరాత్రి ఆక్రమించిన ప్రాంతమును కట్టుదిట్టం చేసికొనుచున్నవి. మోసెల్లి సరిహద్దులవద్దనున్న సీర్కువద్ద పోరాటం జరిగెను. జర్మనులు వెనుకను తరుమబడిరి. తిరిగి జర్మనులు ఆ ప్రాంతంలోకి రాకుండా ఫ్రెంచిసేనలు ఆ ప్రాంతమును ఫిరంగి మోటార్లతో వచ్చి ఆక్రమించుకొనెను. జర్మనులు వెనుకకు పారిపోవుచు మోసెల్లివద్దనున్న రైలుమార్గమును ధ్వంసముచేసికొని పోయిరి.

సార్‌కు పడమరగా 12 మైళ్ల దూరంలో ఫ్రెంచి సేనలు ముందంజవేయుచేయుచున్నవి.

జర్మనుల పట్టణములు ఖాళీచేయబడెను

బ్రస్సెల్సు, సెప్టెంబరు 16:—

సీగ్ఫ్రీడు లైనుకు సమీపంలో ఉన్న జర్మను పట్టణము లనేకము తాత్కాలికావసరంగా ఖాళీచేయబడెను.

ఫ్రెంచిసేనల ముందులక్ష్యం

పారిసు, సెప్టెంబరు 16:—

ఫ్రెంచిసేనలు సార్‌బ్రూకెనుమీదకు పోవలెనని గురిచూచుకొని ముందుకు సాగుచున్నవి. ఫ్రెంచిసేనలు యీ వరకే సార్‌బ్రూకెను వశపరచుకోవలసినది. కాని ఫ్రెంచిసేనలు వెనుకనుంచి కట్టుదిట్టంగా బందోబస్తుచేసికొని వచ్చుచుండుటవల్ల సార్‌బ్రూకెను ముట్టడించుటకు ఇంకను పూనుకొనలేదు.

ప్యారిసు, సెప్టెంబరు 16:—

ఫ్రెంచి సేనలమీదకు జర్మను విమానములు వచ్చెను. కాని ఫ్రెంచివిమానములు జర్మనువిమానములను వెంటాడి తరిమివేసెను. జర్మనులను తరిమివేయునప్పుడు జర్మనులకు చాల నష్టము కలిగెను.

బ్రసెల్సు మోసెల్లి ప్రాంతంలోని ఫ్రెంచి సేనలు పెర్లు అను గ్రామమును వశపరచుకొనెను. ఇప్పుడీసేనలు సార్బర్గుకు అచటికిపోవు రస్తా మీదుగా పోవుచున్నది. అని లక్సెంబర్గునుండి వార్తలు వచ్చెను.

లక్సెంబర్గువద్ద జరిగిన పోరాటంలో జర్మనులు మోసెల్లికి అడ్డంగాఉన్న ఇనుపకంచెనను పనుల నొట్టిరి. మందునుండుగోళ్లు దానిని పేల్చుటవల్ల ఇనుపముక్కలు ఎగిరి లక్సెంబర్గులో షెంగను అను ఖాళీచేయబడినగ్రామపుపీఠములలో పడెను. అప్పుడు ఫ్రెంచివారు భయంకరంగా పోరాటం సాగించిరి. అందువల్ల జర్మనులు పెర్లుగ్రామం వదలి పారిపోయిరి. తొందరగా వారు పారిపోవుటవల్ల రయిలుమార్గంమీద నున్న మరికొన్ని వంతెనలను ధ్వంసించుటకు వారికి అవకాశం లేకపోయెను. ఈ పోరాటముయొక్క చివరిభాగమును కొందరు ప్రక్కను నున్న అరణ్యములలో నుండి చూచిరి.

పోలిషు సేనాని

పోలండు సైన్యాధికారి స్మిగ్లీడిజ్జిగారు

బ్రిటిషురాయబారిమోటారుపై జర్మనులు కాల్చుట

ప్యారిసు, సెప్టెంబరు 16:—

పోలండులో కర్జమి మానీవద్ద బ్రిటిషురాయబారి కార్యాలయము కలదు. జర్మనువిమానము ఇచటికువచ్చి చాలాక్రిందుగా ఎగిరెను. బ్రిటిషురాయబారి తాలూకు మోటారుకారుమీద మరఫిరంగితో కాల్చెను. ఆమోటారుకారులో ఒక స్త్రీ, కొందరు బిడ్డలు ఉండిరి. ఎవరికిని దెబ్బలు తగులలేదు.

సార్‌బ్రూకెనువద్ద పోరాటము

రోము, సెప్టెంబరు 16:—

లాప్రోలో అను పత్రికకు ప్యారిసులోని ఆ పత్రికా విలేఖరి యిట్లు వ్రాసెను:—

ఫ్రెంచిసేనలు ముందుకు సాగుచుండుటవల్ల సార్‌బ్రూకెనకు అపాయము కలుగగలదు. సార్‌బ్రూకెను రంగంలో చాలా జర్మను విమానములు క్రిందకు పడగొట్టబడెను. ఫ్రెంచి సేనలు చాలా బాగా పోట్లాడుచున్నవి.

జర్మను వార్తలు

బర్లిను, సెప్టెంబరు 16:—

జర్మను ప్రకటన:—

పశ్చిమ రంగంలో ఫ్రెంచి సేనలు విశేష నష్టంతోవెనుకకు తరుమగొట్టబడెను.

సీగ్ఫ్రీడులైనువద్ద జర్మనులకు జిత్తిడి ఎక్కువైనది

ప్యారిసు, సెప్టెంబరు 16:—

సీగ్ఫ్రీడులైనువద్ద ఫ్రెంచిసేనలవల్ల జర్మనులకు జిత్తిడి ఎక్కువైనది. ఇంతవరకును జర్మను సేనలు ఆత్మరక్షణార్థం పోరాడుచున్నవి. కాని ఫ్రెంచిసేనలు జర్మనుసరిహద్దులలో ఆక్రమించినప్రాంతాలనుండి వారిని తరిమివేయవలెననేపట్టుదలతో జర్మను సేనలు పోరాడుచున్నది.

సీర్కును ఫ్రెంచివారు వశపరచుకొనుటవల్ల జర్మనులకు జేడి పుట్టినది.

ఫ్రెంచిసేనలను జవరలు గామెలిన్ గారు వదిలించుచున్నారు. ఫ్రెంచివారు సార్బ్రికెను పట్టుకొనుటకు సిద్ధంగా ఉన్నారు. జర్మనువిమా

(5 పేజీ చూడుడు)

ప్రాచీనాంధ్ర వాణిజ్య వైభవము

శ్రీ మాదేమండ రామారావుగారు

శ్రీ మాదేమండ రామారావుగారు ఈ నెల 7 వ తేదీన మదరాసు రేడియో స్టేషను నుండి ప్రాచీనాంధ్ర వాణిజ్య వైభవమును గురించి ఈ క్రింది ఉపన్యాసమును గావించిరి:—

మనలో అనేకమందికి ప్రాచీనకాలం నించీ భారతదేశం నేటివలెనే ఇతర దేశములతో సంబంధము లేకుండా, సముద్రాంతర దేశాలలోకి వ్యాపించిన సామ్రాజ్య నాగ రకతలు లేకుండా ఎల్లకాలమును కూపస్థమండూకమువలె ఉండనే నమ్మకం ఒకటి ప్రబలంగా ఉన్నది. ఇటీవల మన దేశంలోనూ, దేశాంతరాలలో చేయబడ్డ పరిశోధనల యొక్క ఫలితాలు ఈ యమాంతరి యైనది కాదని నిరూపిస్తున్నాయి. అంతేకాక ఈ యీ దేశాలలో విరివిగా లభించిన కట్టడములూ, శాసనములూ, మొదలయిన చారిత్రిక చిహ్నములను పరిశీలించి చూస్తే ఒకప్పుడు భారతీయులు ఆసియా, ఆఫ్రికా, ఐరోపా ఖండాలలో చాలచోట్ల వలసలను, ఏర్పరచుకొని వాటిలో తమ నాగరికతను, భాషలను, కళలను, వాఙ్మయాన్నీ వ్యాపింపచేశారని స్పష్ట మవుతుంది. క్రీస్తు శకారంభ కాలంనుంచి 13 వ శతాబ్దంవరకూ భారతదేశం ఆ నాటి ప్రాచ్య, పాశ్చాత్య దేశాలకి ఆదర్శప్రాయంగా వుండేది. ఈ విధంగా బహుదూర దేశాలలో సచేతనం భారతీయ కీర్తి గౌరవములను విస్తరించడంలో ఆంధ్రులు ముఖ్యమైన పాత్రను నిర్వహించారు. అందులోనూ సముద్ర వాణిజ్యం విషయంలో ఆంధ్రులది అందె వేసిన చెయ్యిగా ఉండేది.

ఏ రెండు దేశాలకైనా వర్తకం విరివిగా సాగవలెనంటే, అంతకు ముందు వాటినడుమ వారి ఒక సంబంధం యేదో వుండి వుండాలి. ఈ దేశాలవారు ఒకే జాతికిగాని, ఒకే భాషకుగాని, ఒకే రాజకీయాధికారానికి గాని చెందిన వారైతే వారి వాణిజ్య సంబంధం అవిచ్ఛిన్నంగా సాగుతుంది. ఈ నాటి ఆంగ్ల దేశం యొక్క వాణిజ్య వైభవానికి ఆ దేశం యొక్క వలస రాజ్యాలే ముఖ్య కారణం. ఈ రాజ్యాలవారు మాతృదేశం నుంచి వలసవచ్చినవారే అనుటవల్లను, మాతృదేశాధికారాన్ని అంగీకరించుటచేతను, ఆంగ్ల దేశంవారితో వర్తకం సాగించి అభివృద్ధిచెందడానికి అవకాశంఏర్పడింది. అదేవిధంగా బహుప్రాచీన కాలంనుంచీకూడా ఆంధ్రదేశీయులు విదేశాలతో వర్తకం సాగిస్తూఉండేవారు. దీనికి కారణం ఆయా దేశాలలో ఆంధ్రుల వలసరాజ్యాలుండడమే. ఈవిధంగా పూర్వాంధ్రుల వాణిజ్యాభివృద్ధికి విదేశాలలో వారు రాజ్యాలను నిర్మించడానికి సన్నిహితమైన సంబంధం వున్నది.

క్రీస్తుశకారంభకాలంలో ఆంధ్రులు మిక్కిలి సాహసవంతులుగాఉండి, దేశాంతరాలకు వలసపోయి, అచ్చట తమ నాగరికతను వ్యాపింపచేశారనిచెప్పటకు ఎన్నో నిదర్శనాలు ఉన్నవి. ఈకాలంలో చైనాకు దక్షిణంగా "చంపా" అనే ఒక రాజ్యంవుండేది. గోదావరీముఖద్వారం నుంచి కొండిన్యుడనే బ్రాహ్మణుడొకడు ఇక్కడికివచ్చి, యీదేశానికి పాలకుడైనట్లు ఒక ఐతిహ్యం ఉన్నది. ఇక్కడిరాజులు ఆంధ్రదేశాన్ని పాలించిన పల్లవరాజులవలెనే "ధర్మ మహారాజ" అనిన్నీ "వర్మ" అనిన్నీ పిలువబడేవారు. ఇక్కడదొరకిన శాసనాలలిపి ఆంధ్ర శాతవాహన రాజుల శాసనలిపిని పోలి వున్నది. అంతేకాక ఈ చంపారాజ్యంలో అమరావతి, శ్రీవిజయ అని రెండు విభాగాలుండేవి. ఇవి గుంటూరు జిల్లాలోని అమరావతిని, కృష్ణాజిల్లాలోని చెజవాడనీ స్ఫురింపచేస్తున్నాయి. చంపాకి దగ్గరగా కాంభోజ అనే మరి ఒక రాజ్యం ఉండేది. ఈదేశపురాజులుకూడా పల్లవరాజుల బిరుదులను, పేర్లను గలిగి వుండేవారు. ఇక్కడ ఉండిన మహేంద్రగిరి ఆంధ్రదేశంలోని మహేంద్రగిరిని స్ఫురింపచేస్తూంది. ఈ దగ్గరనే ఇండో-చైనాలో మరి ఒక వలసరాజ్యం ఉండేది. ఇందులో లిగోర్ అనే భాగాన్ని గోదావరీతీరం నుంచి వచ్చిన దంతకుమారుడనే ఆంధ్రుడు స్థాపించాడు. ఈ పరిసరాలలోనే ఉన్న సయాం రాజ్యంలో కాకుళమనే రేవుపట్టణం కృష్ణాజిల్లాలోని శ్రీకాకుళాన్ని స్ఫురింపచేస్తూంది. బర్మాలోను, పరిసరాల్లోనుకూడా ప్రాచీనాంధ్రులు వలసరాజ్యాలని స్థాపించారు. బర్మాలోని పెగూతీరానికి కళింగమని పేరు. ఆంధ్రదేశంనించి వచ్చి, యిక్కడ స్థిరపడిన వారికి తైలింగులని పేరుండేది. ఈ తైలింగులిపి క్రీ. శ. 4 వశతాబ్దినాటి ఆంధ్రదేశీ లిపిని పోలివున్నది. పెగూ అనే రాజ్యాన్ని శాన్‌లన్‌క్రోం అనే ఆంధ్రశాలుకాయన రాజవంశజుడు స్థాపించాడు. అరకాన్ అనే రాజ్యంలో త్రిలింగ అని, పెంటపోలిస్ అని 2 నగరాలుండేవి. వీటిలో రెండవది గుంటూరుజిల్లాలోని పెంటపల్లిని స్ఫురింపచేస్తూంది. మడేద్వీపకల్పంలోకూడా ప్రాచీనాంధ్రుల స్మృతిచిహ్నాలు అనేకం ఉన్నవి. ఆకాలంలో యీదేశానికి వలసవచ్చినవారికి కళింగులని పేరుండేది. ఈదేశంలో ఉన్న సింహాపురం ఆంధ్రదేశంలోని నెల్లూరును స్ఫురణకు తెస్తుంది. అదే విధంగా ఆసియాఖండానికి ప్రాద్వీపకల్పంలోకికూడా ఆంధ్రులు వ్యాపించారు. కళింగదేశంనుంచి వచ్చిన త్రిత్రేష్టుడనే బ్రాహ్మణుడు ఇక్కడ నాగరికతను వ్యాపింపజేశాడని ఒక ఐతిహ్యం ఉన్నది. ఇక్కడ కూడా రాజులపేర్లు, భాష, లిపి ఆంధ్ర పల్లవ రాజుల పేర్లను, వారి శాసనాలలోని లిపినీ, భాషను పోలి ఉన్నవి. అంతేకాక ఆంధ్రులవలెనే జావాద్వీపవాసులు శాలివాహనశకాన్ని ఉపయోగించేవారు. ఈద్వీపంలో మనోహరములైన శిల్పాలు ఎన్నో వున్నాయి. ఈ శిల్పసంప్రదాయం ఆంధ్రదేశీయమే అని పండితులు నిర్ణయించారు.

ఈవిధంగా ప్రాచీన మధ్యయుగకాలములలో ఆంధ్రులు అనేక దేశాలకు వలసపోయి, అక్కడ స్థిరపడి, రాజ్యాలు నిర్మించారు. వీరుతాకూడా మాతృదేశంలోవుండే సమభావములను, ఆచారవ్యవహారాలను, నాగరికతను అనుసరిస్తూ వుండేవారు. అంతేకాక వీరు ఆయా దేశాలలోవుండే అనాగరిక ప్రజలకు తమ నాగరికతను అలవడజేశారు. ఈ విధంగా ఈ యీ దేశాలవారు నాగరికులుకాగా వారికి సున్నితములైన, ఉత్తమతరగతికి చెందిన, వస్తువులు, ఉపకరణములు, భోగ్యపదార్థాలు కావలసివచ్చి, వాటినన్నిటినీ వారు ఆంధ్రదేశం నుంచి తెప్పించుకొనేవారు. అందువల్ల ఆంధ్రదేశంయొక్క విదేశవాణిజ్యం బహువిధములుగా అభివృద్ధి చెందింది. అంతేకాక నాటి ఆంధ్రులు పడమటిదిశన్నున్న దేశాలతోకూడా వాణిజ్యాన్ని సాగించారు. ఆరోజులలో ఈజిప్టు, పర్షియా, రోం మున్నగుదేశాలు మహోన్నతస్థితిలో ఉండేవి. ఆంధ్రదేశంలో తయారుచేయబడే సున్నితములైన వస్తువులను, అందులో ముఖ్యంగా మస్లిను లనే సన్నబట్టలను ఈవిదేశీయులు అధికంగా ప్రేమించి, తమదేశాలకి దిగుమతి చేయించుకునేవారు. దీనికిబదులుగా ఆంధ్రులు తమదేశంలో విరివిగా దొరకనివస్తువులను ఈ విదేశాలనుంచి తెప్పించుకునేవారు. సిద్ధాంతానికికూడా యెన్నో నిదర్శనాలు ఉన్నవి. మొట్టమొదట ఆంధ్రదేశాన్ని పరిపాలించిన శాతవాహనుల యొక్క, తర్వాతయేలికలైన పల్లవరాజులయొక్క నాణెములమీద ఓడలబొమ్మలు ముద్రింపబడి ఉన్నవి. ఈకాలములో మనదేశాన్ని చూడవచ్చిన ప్లినీ, టాలెమీ మున్నగు విదేశీయ యాత్రికులు నాటి ఆంధ్రులు విదేశీయ వాణిజ్యాన్ని అనేకవిధాల కొనసాగిస్తూ ఉన్నారు. ఈకాలంలో రోమనుసామ్రాజ్యాన్ని పరిపాలించిన చక్రవర్తుల నాణెములు ఆంధ్రదేశములోని నెల్లూరు, విజయకొండ కడప ప్రాంతాలలో దొరికినవి. అదేవిధంగా వేగి చాళుక్యరాజులయిన శక్తివర్మయొక్క, రాజరాజు యొక్క నాణెములు అరకానేలోను, సయాంలోను దొరకినవి, క్రీ॥ శ॥ 13 వ శతాబ్దిలో కాకతీయ గణపతిదేవుడు మోటుపల్లి రేవులోవేయించిన అభయశాసనం ఆకాలపు విదేశీయవాణిజ్యాన్ని వివరిస్తుంది. మార్కోపోలో అనే ఇటలీదేశ యాత్రికుడును యీప్రశంస చేసియున్నాడు. శ్రీనాథుడనుకవి గ్రంథములవల్ల కొండవీటి రెడ్డిరాజుల కాలంలోగూడ యీవాణిజ్యం విరివిగాసాగుతూ ఉండినట్లు తెలుస్తుంది. ఈవిధంగా శతాబ్దముల కాలము ఆంధ్రదేశీయులు ప్రాచ్య పాశ్చాత్య దేశాలతో అవిచ్ఛిన్నమయిన వాణిజ్యాన్ని సాగించినట్లు స్పష్టమవుతూంది.

క్రీ. పూ. 3 వ శతాబ్దిలో శాతవాహన వంశజులయిన ఆంధ్రులు దక్షిణాపథాన్ని అంతటినీ ఆక్రమించి ఒక మహాసామ్రాజ్యాన్ని స్థాపించారు. ఈ సామ్రాజ్యంలో తూర్పుతీరాన్ని, పడమటితీరాన్నికూడ యెన్నో రేవులుండేవి. ఆనాటి ఆంధ్రనావికులు రెండురకాల ఓడలని నిర్మించేవారు. ఇందు ఒకరకానికి చెందినవి చిన్నఓడలు. ఇవి కృష్ణాగోదావరీ ముఖద్వారాల వద్ద బయలుదేరి, ఉత్తరంగా గంగాముఖద్వారం వరకూ, దక్షిణాన్న సింహళద్వీపంవరకూ తీరం వెంబడే ప్రయాణంచేస్తూ మధ్య మధ్య తగిలేరేవులలో ఆగి సరకులను ఎగుమతి దిగుమతి చేస్తూ ఉండేవి. రెండవరకానికి చెందినవి పెద్ద పెద్ద ఓడలు. వానిలో కొన్ని కృష్ణాగోదావరీ ముఖద్వారాల వద్దబయలుదేరి బర్మా, మలే, జావా, ఇండోచైనా మొదలగు ప్రాచ్యదేశాలకీ, పర్షియా, ఈజిప్టు, రోం మొదలైన పాశ్చాత్యదేశాలకీ ప్రయాణంసాగిస్తూ ఉండేవి. ఈ పెద్ద పెద్ద ఓడలు పడమటితీరాన ఉండే బ్రోచ్, సోపారా, కల్యాణి, వైజయంతి, మందగర మున్నగు రేవులలో బయలుదేరి పాశ్చాత్యదేశాలకు పోతూ వుండేవి. ఈ కాలంలో ప్రాగాంధ్రదేశంలో బందరు మోటుపల్లిప్రాంతాలు సన్నబట్టలనేతకు చాలాప్రసిద్ధికెక్కి ఉండేవి. వర్తకులు వీటిని ప్రధానరాజమార్గాలమీద పడమటితీరాన ఉన్న రేవులకు తీసుకుపోయి ఐరోపాఖండానికి ఎగుమతిచేసేవారు. తూర్పుతీరాన్నికూడా యాకాలంలో మంచిరేవులుండేవి. పులికాట్‌సరస్సుతీరాన్ని ఒకటి పినాకినీ ముఖద్వారంవద్ద ఒకటి, గుంటూరుజిల్లాలోని పెదగంజాం లోత్తపట్టణం; కృష్ణాజిల్లాలోని కృష్ణాపట్టణం, ఘంటశాల, గూడూరు, మచిలీపట్టణం; గోదావరి జిల్లాలోని అమలాపురం, కోరంగి ఈ సందర్భంలో పేర్కొనదగినవి. ఈ రేవులద్వారా అమూల్యములైన వస్తువులు ఎగుమతి దిగుమతి లభ్యమౌతూ వుండేవి. ఆనాటి వర్తకులు సింహళం నుంచి మంచిగంధము, ముత్యములు; జావానుంచి సుగంధ ద్రవ్యాలు; సుమాత్రానుంచి బంగారము చైనానుంచి కర్పూరము మున దేశానికి ఈ రేవుల ద్వారా దిగుమతిచేసేవారు. సన్నబట్టలు, మేలైన దూది రోసుకు, ఈజిప్టుకు ఎగుమతిచేయబడేవి.

క్రీ. శ. 3 వ శతాబ్దంలో శాతవాహన సామ్రాజ్యం నశించినమ్మట ఆంధ్రదేశం పెక్కురాజ్యాలుగా చీలిపోయింది. ప్రాంతీరాన్ని జయించి చెట్లు ఒక స్వతంత్రరాజ్యాన్ని స్థాపించి ఒక శతాబ్దానికిపైగా పరిపాలించారు. వీరున్నూ దేశంలో శాంతి సౌఖ్యాలను, సిరిసంపదలనూ అభివృద్ధిచేశారు. ఈ రెడ్డిరాజులలో పనుగరిగి రెడ్డి విలాసప్రియుడై, తరచుగా వసంతోత్సవములను మహావైభవంతో చేయిస్తూండేవాడు. ఈ ఉత్సవాలకి కావలసిన సుగంధద్రవ్యాలను అవచి వంశజులైన వైశ్యసోదరులు విదేశాలనుండి తెప్పించి రాజుకు ఇచ్చేవారు. పసాయి నుండి కర్పూరవృక్షాలు, గోవానుండి జాజికాయ, చోటగిరిమండి కస్తూరి, జలంగోగినుండి బంగారు మొలకలు, ఆవగనుండి ఆణిముత్యాలు, చైనా నుండి పట్టువస్త్రాలు మోటుపల్లి రేవుద్వారా ఆంధ్రదేశానికివచ్చేవి. వీటిని ఆంధ్రవర్తకులు దేశమంతా విక్రయించి, విజయనగర సామ్రాజ్యానికి, బహుమనీ రాజ్యానికికూడా తీసుకువెళ్ళేవారు.

ఈ విధంగా బహుప్రాచీనకాలంనుంచీ, శతాబ్దాలకాలం ఆంధ్రులు బహుదూర దేశములతో సముద్రవాణిజ్యాన్ని సాగించి దేశముయొక్క వైభవాన్నీ, కీర్తి గౌరవాలనీ పెంపొందింపచేశారు.

ఆగ్రాలో అమిత వర్షాలు

22 దుక్కుల వర్షం-12 గురి మరణం-27 గురు రక్షింపబడుట

ఆగ్రా, సెప్టెంబరు 16:—

ఆగ్రాలో నిన్న మధ్యాహ్నంనుండి కురిసిన అమితవర్షంవల్ల ఆస్తికి, ప్రాణాలకి చాలానష్టం కలిగింది. గత 24 గంటలలో 22 దుక్కులవర్షం కురిసింది. రోడ్లు మునిగిపోయాయి. ట్రాఫిక్ ఆగిపోయింది. 12 గురి మరణించారు. 27 గురి మరణించారు. 27 గురిని పోలీసులు రక్షించారు. ముస్లిం స్వచ్ఛంధదళసేవకులు పోలీసులకు సాయంచేశారు. గ్రామాలకు సహాయము చేసేందుకు కొంతమంది వెళ్లారు.

(అ. ప్రె)

బర్మాగవర్నరు

రంగూన్, సెప్టెంబరు 17:—

బర్మాగవర్నరు సర్ ఆర్చిబల్డ్ కాక్రేను యివ్వాళ మధ్యాహ్నం ఓడదిగిరి.

క్రీ. శ. 7 వ శతాబ్దినుండి 11 వ శతాబ్ది మధ్యభాగం వరకూ వేంగిచాళుక్యులు ఆంధ్రదేశాన్ని పరిపాలించారు. ఈకాలంలో తరచుగా శత్రురాజుల దండయాత్రలున్నూ, రాజవంశంలో అంతఃకలహాలూ సంభవించడంవల్ల మరియొకసారి సాహసవంతులైనవారు విదేశాలకు వలస పోయినట్లు కనబడుతుంది. వీరున్నూ ఆయాదేశాలలో స్థిరపడుటతోటే ఆ దేశాలకు ఆంధ్రుల వర్తకం కూడా వ్యాపించడం సంభవించింది

మధ్యయుంగలో, అనగా క్రీ. శ. 12-14 శతాబ్దములమధ్య కాకతీయాంధ్ర వంశీయులు ఛిన్నాభిన్నమైయున్న యావదాంధ్ర దేశాన్నీ, అనేకమంది చిన్నచిన్న రాజుల పరిపాలనకులోనైయున్న ఆంధ్రప్రజల నందరినీ తమ యేకచ్ఛత్రాధిపత్యం క్రిందికి తీసుకువచ్చి ఒక మహాసామ్రాజ్యాన్ని నిర్మించారు. ఢిల్లీ సామ్రాజ్యం తర్వాత ఈ సామ్రాజ్యమే భారతవర్షంలో మిక్కిలి ప్రబలంగా వుండేది. ఈ కాకతీయ రాజులు తమ ప్రజలయొక్క సౌకర్యాన్నే పరమాదర్శంగా పెట్టుకొని కృషిని, పరిశ్రమలను, వాణిజ్యాన్నీ అనేక విధాల ప్రోత్సహించారు. దేశంలోవుండే వర్తకులు సంఘములుగా యేర్పడి దేశీయ విదేశీయ వాణిజ్యాలను అభివృద్ధి చేశారు. దేశంలో శాంతి సౌఖ్యాలు ప్రబలడంవల్ల సిరిసంపదలు వృద్ధి చెందడంవల్ల, నాగరికత ప్రబలింది. సన్నబట్టలు, సుగంధద్రవ్యాలు, ఆభరణాలు, వెండి బంగారాలు విరివిగా ప్రతివారు కోరసాగారు. ఇది కూడా విదేశీయ వర్తకానికి దోహదాన్ని కలిగించింది. క్రీ. శ. 13-వ శతాబ్దంలో చిరకాలం నుంచీ ప్రసిద్ధంగా వుండిన మోటుపల్లి రేవు క్షీణించి, ఈప్రాంతపు రాజులు ఈ రేవుకు చేరే ఓడలను కొల్లగొట్టటంవల్ల, వర్తకులను బాధపెట్టడంవల్ల, వర్తకు లీరేవుకు రావడం మానివేశారు. కాకతీయగణపతిదేవ చక్రవర్తి యీ అక్రమాన్ని అణచివేశాడు. అంతేకాకుండా అదివరకు వర్తకులు ఇస్తూవుండిన పన్నులను చాలభాగం తీసివేసిన్నీ, విదేశాలనుంచి యీ రేవులో దిగుమతి చేయబడే వస్తువులమీద విధించబడే సుంకములను నిర్ణయించి కట్టడిచేసిన్నీ యీ మహారాజు వర్తకులకు అభయం ఇస్తూ మోటుపల్లి రేవులో ఒకశాసనం వేయించాడు. ఈ శాసనం మూలంగా ఆరోజులలో మనదేశానికి దిగుమతి అయే వస్తువులను గురించి వివరాలు తెలియవస్తున్నాయి. వీటిలో మంచిగంధము, కర్పూరము, ముత్యములు, పన్నీరు, దంతము, కస్తూరి, జవ్వాజి, రాగి, సత్తు, సుగంధద్రవ్యాలు, మిరియాలు, పట్టు ముఖ్యమైనవి. ఈ ప్రాంతంలో నేతపరిశ్రమ మిక్కిలి అభివృద్ధిలో ఉండేది. మార్కోపోలో అనే ఇటలీదేశ యాత్రికుడు మోటుపల్లి ప్రాంతంలో సాలెపురుగు గూటిలోని భారములంత సన్నని భారంతో బట్టలు నేసేవారన్నిన్నీ, వాటిని భగించడానికి అన్నిదేశాలరాజులు ఉచ్చుటపడే వారనిన్నీ వ్రాసివున్నాడు. అంతేకాక ఈ ప్రాంతంలో వజ్రాలు విరివిగా దొరికేవి. వాటిని సానపెట్టి, బాసుచేసి యెందరో వర్తకులు విదేశాలకు పంపేవారు.

కాకతీయ సామ్రాజ్యం క్రీ॥ శ॥ 1323 లో నశించినమ్మట ఆంధ్రదేశం పెక్కురాజ్యాలుగా చీలిపోయింది. ప్రాంతీరాన్ని జయించి చెట్లు ఒక స్వతంత్రరాజ్యాన్ని స్థాపించి ఒక శతాబ్దానికిపైగా పరిపాలించారు. వీరున్నూ దేశంలో శాంతి సౌఖ్యాలను, సిరిసంపదలనూ అభివృద్ధిచేశారు. ఈ రెడ్డిరాజులలో పనుగరిగి రెడ్డి విలాసప్రియుడై, తరచుగా వసంతోత్సవములను మహావైభవంతో చేయిస్తూండేవాడు. ఈ ఉత్సవాలకి కావలసిన సుగంధద్రవ్యాలను అవచి వంశజులైన వైశ్యసోదరులు విదేశాల నుండి తెప్పించి రాజుకు ఇచ్చేవారు. పసాయి నుండి కర్పూరవృక్షాలు, గోవానుండి జాజికాయ, చోటగిరిమండి కస్తూరి, జలంగోగినుండి బంగారు మొలకలు, ఆవగనుండి ఆణిముత్యాలు, చైనా నుండి పట్టువస్త్రాలు మోటుపల్లి రేవుద్వారా ఆంధ్రదేశానికివచ్చేవి. వీటిని ఆంధ్రవర్తకులు దేశమంతా విక్రయించి, విజయనగర సామ్రాజ్యానికి, బహుమనీ రాజ్యానికికూడా తీసుకువెళ్ళేవారు.

ఈ విధంగా బహుప్రాచీనకాలంనుంచీ, శతాబ్దాలకాలం ఆంధ్రులు బహుదూర దేశములతో సముద్రవాణిజ్యాన్ని సాగించి దేశముయొక్క వైభవాన్నీ, కీర్తి గౌరవాలనీ పెంపొందింపచేశారు.

దక్షిణ పోలండుపై యుద్ధం

జర్మనులకు విశేషనష్టం

లండను, సెప్టెంబరు 16:—

పోలండు ప్రభుత్వ ప్రకటన:—

ఈశాన్యమునుండి వచ్చుచున్న జర్మనుసేనలను పోలిషుసేనలు నిరోధించినవి. బగ్గనది మీదనున్న బ్రెస్టులైటోవుకు బిగూలిస్టాకువైపుకు జర్మను సేనలు వచ్చుచున్నవి. కాని పోలిషుసేనలు ప్రతిఘటించినవి. మధ్యపోలండులో వార్సానగరరక్షణకై పోలండుసేనలు ధైర్యంగా పోరాడుచున్నవి.

దక్షిణపోలండులో లోవిజు ప్రాంతంలోను స్కీర్నివిసు ప్రాంతంలోను ఘోరపోరాటం ఇంకను జరుగుచున్నది. ఇచట జర్మనుసేనలకు చాలా నష్టమును పోలండుసేనలు కలుగజేసెను. ఇతరరంగములో మార్పు ఏమిన్నీ లేదు.

విల్నామీద బాంబులు

ప్యారిసు, సెప్టెంబరు 16:—

వార్సానుండి రేడియోద్వారా యిట్లు ప్రకటింపబడెను:—

పోలండులో విల్నానగరంమీద 18 జర్మను విమానములు 200 బాంబులను వేసెను. చాలమంది పౌరులు మరణించిరి. వారిలో స్త్రీలుపిల్లలుకలరు. రష్యా సరిహద్దులవద్దనున్న మోతోడెట్నో సమీపంలో కూడా బాంబులు వేయబడెను.

ప్రిమిల్‌నగరం జర్మనులు పట్టుకొనిరట

బర్లిను, సెప్టెంబరు 16:—

జర్మను ప్రభుత్వ ప్రకటన:—

లోవునగరమునకు పడమరగా 60 మైళ్ల దూరములోనున్న ప్రిమిల్ అను పట్టణము జర్మను సేనల వశమైనది.

బర్లిను, సెప్టెంబరు 16:—

జర్మను ప్రభుత్వప్రకటన:—

ప్రేమిల్ అను పట్టణమున్న బియాలిస్టోకు అను పట్టణమున్ను జర్మనుల వశమైనవి.

దక్షిణపోలండులో అక్కడక్కడ చెదరియున్న పోలండు సేనలను జర్మనుసేనలు ప్రస్తుతము తరిమివేయుచున్నది. లోవునగర ద్వారమువద్దను బిల్గోరాజ్ వద్దనున్న టాన్యూవద్దను పోరాటము జరుగుచున్నది. మోటారు శకటములపై పోవుచున్న జర్మను సేనలు ప్రిమిల్ పట్టణమును ఆక్రమించెను. ఈమోటారు సేనలు పోల్డీమాజుకు చేరినవి.

కటోవద్ద పోలిషు సేనలను చుట్టుముట్టబడై జరుగుచున్న వ్యూహము మరింత బిగింపబడింది. వార్సను ఆగ్నేయముగా యీ వ్యూహములోనుండి తప్పించుకొని పోవుటకై పోలిషుసేనలు ప్రయత్నించినవిగాని, ఆ పోలిషు సేనలు ప్రతిఘటింపబడెను. 8 వేల పోలిషు సైనికులు ఖైదీలుగా పట్టుకొనబడిరి.

160 ఫిరంగులు పట్టుకొనబడెను.

వార్సాకు పరిసరములందున్న ప్రాగావద్దకు జర్మను సేనలు చేరియున్నవి.

బియాలిస్టాకు పట్టణము జర్మనులచే పట్టుకొనబడెను. కాని బియాలిస్టాకు కోటకొనవలె యింకను యుద్ధము జరుగుచున్నది.

లోవు నగరంవద్ద పోలండు ప్రభుత్వ కేంద్రము

పారిసు, సెప్టెంబరు 16:—

పోలండునుండి వచ్చినవార్తలను బట్టిచూడగా ఉత్తర పోలండులోనున్న సేనలు పోజ్నానియానున్న పోలండు సేనలకు పరస్పర సంబంధం కలిగి పనిచేయుచున్నవి.

వార్సాలోను టలానోవిజ్ వద్దను, విల్నావద్దను, గలరేడియో స్టేషనులు సరిగానే పనిచేయుచున్నవి.

పోలండు ప్రభుత్వ కార్యాలయము లన్నియును యిప్పుడు లోవు నగర ప్రాంతంలోఉన్నవి. ఇచటనున్న పోలండు అధికారవర్గం ఆయా యుద్ధరంగాలలోనున్న పోలెండు సైనికాధికారులతో ఉత్తరప్రత్యుత్తరములను సాగించుచుండెయున్నది.

రైలుమార్గములను ఛేదించుట

ప్యారిస్, సెప్టెంబరు 16:—

జర్మనులు తమ మోటారుసైన్యములను రైలుమార్గములను రస్తాలను నాశనము చేయుటకై పంపుచున్నారు. ఈవిధంగా చేసి పోలిషుసైన్యము అటుయిటు పారిపోకుండా ఒక్కచోటకు కేంద్రీకరింపజేయవలెనని ఆలోచించుచున్నారు.

లీలెంప్సు అను ఫ్రెంచి పత్రిక యిట్లు వ్రాసెను:—

వార్సానగరమును పడమటివైపునుండి జర్మనులు ముట్టడించుట లేదు. పోజ్నానియాలోను, పడమర పోలెండునందున్న సామెల్లెములోను చిక్కుపడియున్న పోలెండుసేనలు గతి ఏమనునో చెప్పజాలము.

బ్రెస్టులిటోవ్స్కుకైపునకు ఎడమవైపునుండి వచ్చుచున్న జర్మను సేనల గమనము మందగించినది. కాని కుడివైపునుండి వచ్చు జర్మనుసేనలు బలయుతముగా మెలిసిరుగుచునే యున్నది. లోవు నగరమునకు దక్షిణంగా ఉన్న క్రోసోలోవిజ్ అను ప్రదేశమును జర్మనులు వశపరచుకొనజూచుచున్నారు. ఇక్కడకూడ జర్మనుసేనల ఒత్తిడి తగ్గినది.

నైజాము రాష్ట్రములోని భూవసతులు

నిరుద్యోగులకు వసతులు

వాడపల్లి మురహరి రావుగారు

(1) ఈ రాష్ట్రమందు 1 కోటి 40 లక్షలు ప్రజలు గలరు. మహారాష్ట్ర జిల్లాలు అయిన నాందేటు, ఉస్మానాబాద్, పర్భిణి, బీరంగా బాదు తెలింగనా జిల్లాలకంటె సారవంతమైనవి. ఒరంగల్, కరీంనగరు, నల్గొండ మెదకు, నిజాంబాదులో కొంతభాగము తెలుసువారి రాజ్యమై యున్నది రాయచూరు, గుల్బర్గా మహబూబు నగరులో కొంతభాగము కన్నడ ప్రజల రాజ్యమై యున్నది. మొత్తముమీద తెలుగు రాజ్యమే ఎక్కువ విస్తీర్ణము గలదు. ప్రజలు చాల బీదవారై యున్నారు. దీనికి పెక్కు కారణములు గలవు. అవి ఈ జిల్లాలు, దక్కను పీఠభూమియందు గలవు. ఎక్కువభాగము ఎర్రభూములుగా యుండును. రాయి, గులక గలిగి ఎక్కువసారము లేనివై యుండును. కాని లోయలలో, మెరకలయందు చాల మంచిభూములు గలవు. మదిర, కంభం, ప్రాంతములలో మంచి నల్లభూములు గలవు. కొన్నిచోట్ల మంచితోటల కనుకూలమైన ఎర్రకప్పనేలలు గలవు కొందరు ప్రముఖులు, పెద్ద భూఖామందులు తమ భూములు చూడవలె నని కోరగా నేను అనేక ప్రదేశములు చూచియుంటిని.

ఈ రాష్ట్రములో చాల ప్రాజెక్టులు గలవు అందు నైజాము సాగరు ప్రాజెక్టు చాలపెద్దది. దీనిని కట్టుటకు నాల్గుకోట్ల, యిరువదియేడు లక్షలు ఖర్చు అయినవి. మాంజీరా అను గోదావరి యుపనదికి అడ్డకట్టగట్టి యొక పెద్ద సరస్సు నేర్పరచినారు. ఈసరస్సునుంచి కాలువలు త్రవ్వినారు. అందు పెద్దకాలువ పొడుగు నూరుమైళ్లు. దీనిక్రింద 2 లక్షల 75 వేల యకరములు సాగు అగునని అంచనా వేసినారు. ఇందు చాలభాగము భూమి నిజాంబాదుజిల్లాలో యుండును. ఈపని పూర్తిచేసి 6 సంవత్సరములు అయినది. చాలాభూములు వ్యవసాయమున కింకను రాలేదు. 20 వేల యకరములు చెఱుకుపంటకు పనికివచ్చునని అంచనావేసినారు. ఇంతవరకు ఒకపాలు భూమిగూడ పూర్తి వ్యవసాయమునకు రాలేదు. ఏమిటికారణము. మొట్టమొదట జనసంఖ్య తరుగు ఉన్నవారును బీదరైతులు. పెట్టుబడి లేకపోవుట ముఖ్యకారణము. భూఖామందులు పట్టణవాసులై యున్నారు. ఇదిగాక సరాసరి రుశిస్తు యొక్క 1 కి రు 16 మొదలు 20లు వరకు యున్నది. భూములు సమముట్టముగా లేవు 1 యకరమునకు 6 మొదలు 20 మట్లువరకు యుండును. భూమికి పసుబలము ఎక్కువకావలసి యున్నది. దమ్ము చాలఎక్కువగా చేయవలసి యున్నది. పసుబలము చాలనే చాలదు. కూలీలు చాలకనరు. వారును చేవ్రుంటకారు. ఇట్టిపరిస్థితులలో యింకను 20 సంవత్సరములకుగాని కొన్నివసతులు ఏర్పడినవి గాని, సర్కారుశిస్తు తగ్గినగాని యీభూమంతయు లాభదాయకమైన కృషికి రానేరదు. ఇప్పటికే చెఱుకుపంట చెఱుకుఫ్యాక్టరీలు బయలుదేరినవి. మైసూరు, కన్నంబాడి ప్రాజెక్టుక్రింద చెఱుకుపంట పండించినట్లు పండించవలె నని మాండేసుగరు ఫ్యాక్టరీలాగున యిక్కడకూడ నిర్మించవలయు ననియు ఆదర్శములై యున్నవి.

పంజాబులో నీరు నిలబడుటచేత ఏటేట 20 వేల యకరములు చవిటిభూములు అయిపోవుచున్న వని తేలినది. ఈభూములను బాగుచేయుటకు ఎట్లు అని పెద్దసమస్య అయియున్నది. దీనికి ఒక్కటే మార్గమున్న దని ఋజువైనది. మురుగు కాలువలు ఎక్కువచేసి బాగుగా మురుగు పోవు ఏర్పాట్లు ముందరకల్పించి మాగాని చేయవలసి యున్నది.

ఈ పరిస్థితులే నిజాము సాగరు ప్రాజెక్టు క్రింద ఏర్పడునని కొందరు భయపడుచున్నారు. ఇంజనీరింగు నిపుణత్వము ఈ పరిస్థితి నుండి తప్పించుకొనుటకు దారి చూపును. ఇప్పటి సమస్య ఈ భూములు ఎట్లు లాభదాయకముగా సాగుకు తీసికొని రావలయునో యనునది ముఖ్యమై యున్నది.

వైరా, పాలారు, అనునవి ఇంక రెండు ప్రాజెక్టులు ఇవి బెజవాడకు సమీపములో యున్నవి. అనగా బ్రిటిషులోరైతులు వెళ్లి నివసించు దయము చేసికొనుటకు వీలుగా నున్నట్లు తోచుచున్నది. కాని ఇక్కడను శిస్తులు ఎక్కువనియు రైతాంగము తక్కువని తెలిసికొనవలయును. యా 1 కి షూమారు రు 100/- సగటుధర గలదు. ఇంకను తక్కువకు వచ్చు భూములుగలవు. ఈప్రాజెక్టుల క్రింద 50 వేల యకరములు గలవు. ఇవిగాక అనేక చెఱువులు గలవు. రామప్పచెఱువు లక్నవరం చెఱువు పాకాలచెఱువు చాల గొప్పవి. ఈ చెఱువులక్రింద చాలయకరముల మాగాని సాగు చేయునవతి గలదు. ఒకటెంగాలి రామప్పచెఱువు క్రింద 700 యకరములు సాగుచేయుచున్నారు. ఈచెఱువులు పూర్వము రాజులకాలములో కట్టబడి ఈరోజువరకు కాపాడబడుచున్నవి. ఇట్లే అనేక చెఱువులుగలవు. ఇందు చిన్నవి, పెద్దవి గలవు.

మెట్టసాగు, తోట్టలు:—బీరంగాబాదు జిల్లాలో యిప్పుడిప్ప

భారత శాసనసభ:

విడాకుల బిల్లు

నిష్ఫలమగుట

ప్రభుత్వ ప్రాతికూల్యం

కూతుళ్ళకు ఆస్తిహక్కు-కల్పించుటకు బిల్లు

సిమ్లా, సెప్టెంబరు 15:—

హిందూ స్త్రీలకు విడాకుల హక్కు కల్పించే తమబిల్లును సెలెక్టు కమిటీకి పంపవలసిందని దేశముఖ్ గారు భారత శాసనసభలో గత సమావేశంలో ఒక ప్రతిపాదన తెచ్చారు. ఆ ప్రతిపాదనపై ప్రస్తుత సమావేశంలో ఒకరోజు చర్చ జరిగింది. ఆచర్చ మళ్లీ ఇవ్వాళ కొనసాగింది. దేశముఖ్ గారి ప్రతిపాదన, చివ్వరకు 32-15 వోట్లతో ఓడింది. బిల్లు భగ్నమైనదన్నమాట.

ప్రభుత్వ ప్రాతికూల్యం

గత సమావేశంలో బిల్లు పట్ల సర్కారుగారు వ్యక్తంచేసిన ప్రభుత్వవైఖరి మారలేదని ప్రభుత్వ దేశీయాంగ సభ్యులైన తార్న్ గారెరిగించి బిల్లును ఈ క్రిందిరీతిగా తీవ్రంగా విమర్శించారు:—

"బిల్లు ప్రతిపాదకులైన దేశముఖ్ గారు తప్ప ఒక్క హిందూ సభ్యుడైనా బిల్లు కనుకూలంగా మాట్లాడలేదు. అనుకూలంగా మాట్లాడినది ముస్లిం సభ్యులే. ఇది హిందూ స్త్రీలకు సంబంధించిన బిల్లు. ఈబిల్లు వర్తించని ముస్లిములు తెలిపే అభిప్రాయానికి అంత ఎక్కువ విలువ ఇయ్యడానికి వీలులేదు. దేశముఖ్ గారు ఏ పార్టీకి సంబంధించినవారో ఆ పార్టీ అభిప్రాయం లెక్కలోకి తీసుకుందామంటే, దేశముఖ్ గారు, తాము తెలిపిన అభిప్రాయం తమ సొంత అభిప్రాయమనే చెప్పారుగాని పార్టీ అభిప్రాయము నిచెప్పలేదు. ఆ పార్టీకి సభ్యులందరూ ఉపన్యసించి ఉంటే, బిల్లు మీద ప్రజాభిప్రాయాలలో వ్యక్తమైనంత విభేదం వారి ఉపన్యాసాలలోగూడా గోచరించి ఉండేదేనని, పార్టీ తరఫున దేశముఖ్ గారు మాట్లాడలేకపోవడాన్ని బట్టి మనం ఊహించవచ్చు. ప్రభుత్వసభ్యులుగా ఉండిన సర్కారుగారు బిల్లుకు తెలిపిన ప్రతికూలతనైఖరిని మంచిమరల డానికి ప్రభుత్వం వారికెట్టి కారణమూ కనబడటంలేదు. సర్కారుగారు బిల్లును ధ్వంసం చెయ్యడానికి పట్టుపట్టగా, నేను దాక్షిణ్యం చూపటం సబబుకాదు. (సభలోనవ్వు) ఈ బిల్లులోని తర్కం కుతర్కం. ఉత్సాహం అసహ్యమైన ఉత్సాహం. బిల్లుయొక్క చరిత్ర మెచ్చుకోతగ్గది కాదు. బిల్లుయొక్క చరిత్రి మెచ్చుకోతగ్గది కాదు. బిల్లు తలకెట్టిన విధంగా సంస్కరణం జరుగకూడదని విదితమైనది. దాని ప్రయోజనం అంతవరకే.

ప్రభుత్వ వాగ్దానం

ఆలోచనాఫలితమైన సమగ్రమైన వేరొక బిల్లును హిందూస్త్రీలకు విడాకులహక్కు ఇచ్చే నిమిత్తం, తీసుకునివస్తే, ప్రభుత్వంవాంబిల్లు యొక్క అర్హతా నర్హతలను జాగ్రత్తగా పరిశీలిస్తారు.

సిద్ధాంతంపట్ల ప్రాతికూల్యం లేదు

విడాకుల సిద్ధాంతానికి ప్రభుత్వం ప్రతికూలం కాదు.

దేశముఖ్ గారి సెలెక్టుకమిటీ ప్రతిపాదన ఓడిపోయింది.

ఇతర అనధికారబిల్లులపైన చర్చ

మూడుముఖ్యమైన అనధికారబిల్లులను ప్రజాభిప్రాయానికి పంపడానికి సభవారంగీకరించారు. మూడుబిల్లులూ అఖిలచంద్రదత్తాగారివే.

కోర్టు ధిక్కారమనేమాటకు నిర్వచనం

కోర్టు ధిక్కారం అంటే ఏమిటి అని వీరి మొదటిబిల్లునిర్వచిస్తున్నది. కోర్టువారు చెప్పేతీర్పులను విమర్శిస్తే ఎక్కడ కోర్టు ధిక్కారనేరం క్రింద పట్టుకుంటారో అని పత్రికలకు భయంగా ఉన్నది. కోర్టు ధిక్కారం అంటే ఏలానా అని నికరంగా నిర్వచిస్తే ఆపరిమితులకు లోబడి విమర్శలు చెయ్యటానికి వీలుంటుంది. ఇట్టి వీలుండటం అవసరం" అని దత్తాగారు వాదించారు.

బిల్లులో నిర్వచనం బాగుండలేదనీ, నిర్వచనం చెయ్యాలని వెనుక ఎన్నో ప్రయత్నాలు జరిగినయిగాని చివరకు గొప్పవక్తలైన సర్ చిమన్‌లాల్ సెటల్వాదు ప్రభృతులు నిర్వచించకుండా విడిచిపెట్టటమే మంచిదని నిశ్చయించారనీ, ప్రభుత్వ సభ్యులైన తార్న్ గారు జవాబు చెప్పారు. కాని ప్రజాభిప్రాయానికి పంపాలనే ప్రతిపాదనకు తమకు అభ్యంతరం లేదన్నారు.

వకీళ్లందరూ ఒకే తరగతి - వకీళ్ల సంఘం మీద హైకోర్టు కధికారం ఉండరాదు

వకీళ్లందరూ ఒకే తరగతిగా ఉండాలిగాని పై తరగతి క్రింద తరగతి అనే విభేదాలుండగూడదనీ, వకీళ్ల సంఘాల మీద హైకోర్టుల కధికారం ఉండదనీ, దత్తాగారి రెండవ బిల్లు తెలుపుతున్నది. సంస్కరణం అతి త్వరగా తెచ్చిపెట్టాలని బిల్లు ఆశిస్తున్నట్లు ప్రభుత్వ సభ్యులైన బజ్రుల్లా గారాక్షేపిస్తూ, కేంద్ర ప్రభుత్వానికే, రాష్ట్ర ప్రభుత్వాలకూ కనిని అధికారమున్న విషయం గనుక రాష్ట్ర ప్రభుత్వాల అభిప్రాయమూ, న్యాయమూర్తుల, వకీలు ప్రముఖుల అభిప్రాయమూ తెలుసుకోటం అవసరం కాబట్టి ప్రజాభిప్రాయానికి పంపటమే యుక్తమని అందు కంగీకరించారు.

హిందువుల కూతుళ్లకు ఆస్తిహక్కు-

హిందువుల కూతుళ్లకు, కొడుకులతోపాటు ఆస్తిపొందటానికి హక్కు కలిగించేబిల్లు దత్తాగారి మూడవబిల్లు. "రాష్ట్ర ప్రభుత్వాలకూ కేంద్ర ప్రభుత్వానికి కలిసి సంబంధపడినవిషయం గనుక వాటి అభిప్రాయం తెలుసుకోటం అవసరం. ప్రజాభిప్రాయానికి (అనగా రాష్ట్రప్రభుత్వాల అభిప్రాయానికికూడా అన్నమాట) పంపుమని కోరే ప్రతిపాదన సమంజసంగానేఉన్నది" అని తార్న్ గారొప్పుకున్నారు.

ముస్లిములకు సంబంధించినబిల్లు

ఏ ముస్లిమైనా, బిల్లువ్రాయకుండా చనిపోతే, వారసులులేని పక్షంలో ఆ ఆస్తి ముస్లిం సంఘానికి సంక్రమించాలని శాసించేబిల్లును సిద్ధికాలీ ఖానుగారు ప్రవేశపెట్టారు.

ప్రవేశపెట్టటమూ, సెలెక్టుకమిటీ ప్రతిపాదనా, ఒకేరోజు

కొంచెంపుండి సెలెక్టుకమిటీకి పంపవలసిందని ప్రతిపాదించారు. బిల్లును ప్రవేశపెట్టటం, సెలెక్టుకమిటీకి పంపాలని ప్రతిపాదించటం ఒకేరోజున జరుగటం ఆచారవిరుద్ధం అని అధ్యక్షులు సూచించగా, వెనుక ఇట్టిబిల్లు ఇంకొకరు తీసుకునిరాగా అనివార్యమైన కారణంవల్ల ఆ బిల్లు నిరుపయోగమైనదనీ, ఆబిల్లువంటిబిల్లేతమది అనీ, సెలెక్టుకమిటీకి పంపటం తమ ఉద్దేశ్యమనీ, ఆచారవిరుద్ధంగా సభలో ఎన్నోసూట్లు జరిగిందనీ సిద్ధికాలీగారు జవాబుచెప్పారు.

ఆనేగారు బిల్లుయొక్క సిద్ధాంతాన్ని విమర్శించారు. వెనుక తెచ్చిన బిల్లులో ప్రభుత్వంవారు తెలిపినలోపాలను ప్రస్తుత బిల్లులో సవరించనందుకు జస్టిస్ గారు విమర్శించారు. సెలెక్టుకమిటీ ప్రతిపాదన కెవ్వరూ అడ్డు చెప్పలేదు. ప్రతిపాదన నెగ్గింది.

ఇవ్వాళ కేవలం ప్రవేశపెట్టడం మాత్రం జరిగిన అనధికార బిల్లులు:—

"వధువుకూ వరుడికీ, పరువెనిమిది సంవత్సరములవయస్సువస్తేగాని సంయోగం పనికిరాదని నిషేధించే నవ్రలాయిగారిబిల్లు.

సంపాదకులకు అర్హతలు

మెడిక్యులేషను పరీక్ష స్యాసుకాని వారుగాని, నీతిభంగకరమైన నేరానికి శిక్షపొందిన వారుగాని పత్రికతరఫున డిక్లరేషను ఇయ్యడానికిగాని పత్రికాసంపాదకులుగా పని చెయ్యడానికిగాని అర్హులుకారని నిర్ణయించే నవ్రలాయిగారి సవరణబిల్లు. ఇట్లాచెయ్యటంవల్ల మతద్వేషాలకు కారకమైనవ్రాతలు వ్రాసే పత్రికలు దేశంలో లేకుండా పోతాయి అని బిల్లు ఉద్దేశ్యం.

యాత్రికులకు ఓడలలో తగినంతస్థలం లేకపోవటంవల్ల ఇబ్బందిపడుతున్నారు గనుక తగినంత స్థలం ఏర్పాటు చెయ్యాలని శాసించే ఫజల్ హక్ ఖిరాన్‌గారి బిల్లు.

సోమవారంనాడు అనధికార తీర్మానాల మీద చర్చ జరుగుతుంది.

(అ. ప్రె.)

* * *

దేశముఖ్‌గారి ప్రకటన

విడాకుల బిల్లును గురించి ప్రభుత్వవాగ్దానానికి సంతోషం

బొంబాయి, సెప్టెంబరు 16:—

హిందూస్త్రీలకు విడాకులహక్కు కల్పించే తమబిల్లు భారతశాసనసభలో భగ్నమవటం గురించి బిల్లుప్రతిపాదకులైన దేశముఖ్ గారీ క్రింది ప్రకటన చేస్తున్నారు:—

"బిల్లుకు పట్టినగతికి విచారించటంలేదు. ఆలోచనాఫలితమైన సమగ్రమైన బిల్లు తీసుకుని వస్తే విచారిస్తాము- అని ప్రభుత్వంవారు చేసిన వాగ్దానం ఉత్సాహాని కెడమిస్తున్నది. బిల్లుయొక్క సిద్ధాంతంపట్ల ప్రభుత్వాని కెట్టిప్రాతికూల్యమూలేదు. హిందూసంఘం ఊరికే ఉండిపోరాదు. తెచ్చిన బిల్లులో లోపాలు వెతకటానికి బదులు లోపరహితమైన బిల్లును వెంటనే తయారు చెయ్యటానికి సంస్కర్తలూ శాసనసభ్యులూ పూనుకోవాలి." (అ. ప్రె.)

బిల్లాబోర్డు మెంబరు హత్య

ముద్దాయిలపై చార్జిషీటు

కర్నూలు, సెప్టెంబరు 15:—

జిల్లాబోర్డు మెంబరు శ్రీ కండే వెంకట సుబ్బయ్యగారి హత్య సందర్భంలో పోలీసువారు నంద్యాల జాయింటు మేజస్ట్రేటువద్ద కోయిలకుంట్ల నుకాములో 12 మంది ముద్దాయిలపైన ఇం. పీ. కోడ్డు 302 సెక్షను క్రింద లెంపారరీ చార్జిషీటు దాఖలు చేసారి.

దానిని మేజస్ట్రేటుగారు ఫ్రయిలో తీసికొని కోయిలకుంట్ల తాలూకా మేజస్ట్రేటుగారివద్దకు విచారణకు బంపిరి.

దేశీయవైద్యమహాసభ

ప్రథమ రాయలసీమ దేశీయవైద్య మహాసభ ఆర్లగడ్డలో యీనెల 24-వ తేదీ శ్రీ వి. సి. సుబ్బారెడ్డిగారి అధ్యక్షతను జరుగును.

(స్వ. వి.)

గనోక్వెల్

అన్ని సెగలను తగ్గించును.

అన్నిచోట్ల దొరకును. సీసా॥ రు 2—0—0

ఈశ్వరఫార్మసీ, P.B. 127, మద్రాసు.

భారతదేశము: యుద్ధము

బ్రిటిషు ప్రభుత్వమువారు ప్రకటన గావింపనుండుట (?)

(ప్రత్యేకవిలేఖరి)

సిమ్లా, సెప్టెంబరు 15:—

జాంసాహెబుగారు రాజప్రతినిధితో గావించిన సంభాషణలు ఫెడరేషనకు సంబంధించి యుండలేదని తెలియుచున్నది. యుద్ధము సమాప్తమగువరకు ఫెడరేషను విషయము ఆలోచింపబడదనుట నిశ్చయము. జాంసాహెబుగారు నరేంద్రమండలి అధ్యక్షుడగుటచేత ఆహోదాలో గాంధి, జిన్నా ఆనీ, సర్వులాగారల మాదిరిగా అంతర్జాతీయ స్థితిగతుల విషయమై చర్చించుటకు ఆహ్వానింపబడెను. దేశమునందలి వివిధపక్షములవారి అభిప్రాయములను కనుగొనుట తనవిధియనుటచే యితరులతోబాటు జాంసాహెబుగారుగూడ ఆహ్వానింపబడిరి.

వార్ధాలో కాంగ్రెసు వర్కింగ్ కమిటీవారి నిర్ణయము విషయమై ప్రభుత్వాధికారుల అభిప్రాయము యింతశీఘ్రముగా తెలియుటలేదు. సిమ్లానుండి లండనుకును, లండనునుండి సిమ్లాకును ఉత్తర ప్రత్యుత్తరములు జరుగవలసి యుండుటచేత అధికారులు తమనైఖరి నిర్ణయించుకొనుటకు కొంతకాలముపట్టును. కాంగ్రెసు వర్కింగ్ కమిటీవారి నైఖరి రాజకీయనాయకుల కెవ్వరికిని ఆశ్చర్యము గొల్పుటలేదు. ఎందువలననగా వర్కింగుసంకమిటీవారు ప్రకటించియుండిన భావములవంటి భావములనే గత మంగళవారము నాడు స్టేటు కాన్సిలు చర్చల సందర్భమున ప్రోగ్రెసివ్ పార్టీవారును, ముస్లిమ్‌లీగు పార్టీవారును ప్రకటించి యుండిరి. రాజప్రతినిధితో మాటలాడి వచ్చినతరువాత జిన్నాగారుగూడ అట్టి భావములనే ప్రకటించియుండిరి. జర్మనీతో ఆంగ్లేయులు యే సిద్ధాంతములకై యుద్ధమునకు దిగిరో ఆసిద్ధాంతములనే భారతదేశము పట్ల వర్తింపజేయవలెనని ఆయన కోరియుండెను. కేంద్రప్రభుత్వమును పునర్నిర్మింప వలెనని సర్ తేజబహదూర్ సప్రూగారుకూడ కోరియుండిరి. అధికారు లేమిచేయుదురో తెలియకున్నను, స్థితిగతులను స్పష్టముచేయుచు రేపోమాపో బ్రిటిషు ప్రభుత్వమువారుగాని, రాజప్రతినిధిగాని ప్రకటన చేయుదురని రాజకీయనాయకులు ఆశించుచున్నారు. (తంతి)

ఆంధ్రదేశవార్తలు

అనంతపురం

మునిసిపలు ఉపాధ్యక్షుని యెన్నిక

(స్వకీయవిలేఖరి)

అనంతపురం, సెప్టెంబరు 15:—

అనంతపురం మునిసిపలు కౌన్సిలు కు శ్రీ మేడా రామయ్యశెట్టిగారు వైసు చైర్మనుగా 18 తేదీ సభలో యెన్నుకోబడిరి. వీరు కాంగ్రెసు పార్టీకి రాజీనామా నిచ్చినవారు. ఆ సభకు కాంగ్రెసు పార్టీవా రెవరు పోలేదు.

అనధికారసహకారోద్యోగ సంఘం

పై సంఘ సమావేశం 18 తేదీ జరుపబడి ప్రభుత్వేతర సంస్థలందు ఉద్యోగములను జేతములను తగ్గింపరాదని తీర్మానించిరి.

గుడివాడ

తాలూకా కాంగ్రెసు సంఘం

(స్వకీయవిలేఖరి)

గుడివాడ, సెప్టెంబరు 15:—

గుడివాడ తాలూకా కాంగ్రెసు సంఘము నిన్న అధ్యక్షులగు రంగారెడ్డిగారి ఆధిపత్యమున సమావేశమై, రాష్ట్రీయ కాంగ్రెసు సంఘము బోసు సన్మాన సందర్భమున జారీచేసిన ఉత్తరువుపై చాలదూరము చర్చించి రాష్ట్రీయ కాంగ్రెసు సంఘమువారే తమ నిశ్చయమును పునరాలోచన జేసుకొనవలెనని కోరుచు తీర్మానించిరి. తరువాత రైతుపుడించే సరుకులపన ధరలు తగ్గకుండా చూడవలెనని, ధాన్యమునకు బస్తా 6 రూ॥ చొ॥ ఉండేటట్లు నిర్ణయించవలెనని, భూమితనఖా బాంకు వడ్డీని 4½ శాతము తగ్గించవలెనని మున్నగు తీర్మానముల జేసిరి.

ముద్దనూరు

ధరలు పెరుగుట

ముద్దనూరు, సెప్టెంబరు 15:—

ఇక్కడ పది దినాలనుంచి ధరలు పెరుగుచుండుటచేత అట్లా పెంచరాదని స్థానికోద్యోగులు దండోరా మూలంగా తెలియజేసినారు.

వర్షం

నిన్న యిక్కడ వర్షం కురిసింది. ఇది పైర్లకు మంచిదని రైతులు సంతోషించిరి.

(స్వ. వి.)

అవనిగడ్డ

స్కూలుఫైనలు కేంద్రము

అవనిగడ్డ, సెప్టెంబరు 15:—

అవనిగడ్డ హైస్కూలు విద్యార్థుల తలిదండ్రుల, సంరక్షకులసంఘము పెద్దిరామయ్యగారి అధ్యక్షతను సమావేశమై యీసారి స్కూలుఫైనలు పరీక్షకు కేంద్రమును అవనిగడ్డలో నుంచవలెననియు మార్చవలదనియు అధికారులు గోరుచు తీర్మానించిరి. (స్వ. వి.)

రేపల్లె

కాంగ్రెసు భవనం

రేపల్లె, సెప్టెంబరు 15:—

ఇచట తాలూకా కాంగ్రెసు భవననిర్మాణార్థం జిల్లాబోర్డువారు తమ అధీనంలో ఉన్న 10 సెంట్ల స్థలమును యిచ్చుచు 14వ తేదీ బోర్డు సమావేశంలో తీర్మానంచేసిరి. ఇక భవన నిర్మాణ ప్రయత్నములు జరుగును. (స్వ. వి.)

బద్వేలు

ధరలు పెరుగుట

(స్వకీయవిలేఖరి)

బద్వేలు, సెప్టెంబరు 15:—

ఇక్కడ వర్షం లేకపోవుటవలనతోడు యుద్ధం వచ్చినప్పటినుంచి ధరలు పెరిగిపోయినవి. పేదరాదని నాటింపు చేయబడినప్పటికి లాభము లేకుండా ఉన్నది.

త్రిప్పు సొసైటీ

ఇచట త్రిప్పు సొసైటీ స్థాపింపబడినది. డైరెక్టర్లు యెన్నుకొనబడిరి. (స్వ. వి.)

నూజివీడు

తాలూకా కాంగ్రెసుసంఘం

నూజివీడు, సెప్టెంబరు 15:—

నూజివీడు తాలూకా కాంగ్రెసుసంఘకార్య నిర్వాహకవర్గపు ఎన్నికలు 18 వ తేదీ జరుపబడి మేకల రాములుగారు అధ్యక్షులుగను, శ్రీ పోతాప్రగడ లక్ష్మీనరసింహారావు పంతులుగారు కార్యదర్శిగను యెన్నుకోబడిరి. మిగిలిన కార్యనిర్వాహకసభ్యులును యెన్నుకోబడిరి.

పట్టణ కాంగ్రెసు సంఘమునకు జనాబ్ కొత్వాల్ అబ్బాసలీసాహెబు బహద్దరుగారు అధ్యక్షులుగను, శ్రీ భట్టి గోవిందరాజులుగారు కార్యదర్శిగను యెన్నుకోబడిరి. ఇతర కార్యనిర్వాహకసభ్యులును యెన్నుకోబడిరి.

రేణిగుంట

వర్షం

(స్వకీయవిలేఖరి)

రేణిగుంట, సెప్టెంబరు 15:—

ఇక్కడ వర్షములేక బాధపడుచుండగా యీ తెల్లవారుజామున 4 అంగళాల వర్షము పడ్డది. గుంటలకు, బావులకు, చెరువులకు రెండుసెలలకు సరిపోయేనీళ్లు వచ్చినవి.

తిమ్మంచర్ల

వర్షము

(స్వకీయవిలేఖరి)

తిమ్మంచర్ల, సెప్టెంబరు 15:—

పైర్లు వర్షంలేక యెండిపోతుండగా మొన్న ఒక దుక్కివర్షం కురిసి రైతుల ఆందోళన తీర్చినది. సగంపంట పండవచ్చునను కొనుచున్నారు.

తిరువూరు

గ్రామపరిస్థితులు

తిరువూరు, సెప్టెంబరు 15:—

తిరువూరుతాలూకాలో గ్రామపరిస్థితు లేర్పడినవి. పేదలు తిండిలేక చాల బాధపడుచున్నారు. వైశ్యసంఘమువారు సహాయముచేయ సంసిద్ధులగ నున్నారు. ధర లేమాత్రమును హెచ్చింపవలదని డిస్ట్రిక్టుహాస్పిటలుగారు వారికి తెలియజేసిరి.

పేదవిద్యార్థులకు పుస్తకములు

తిరువూరు హైస్కూలులో చదివే పేద విద్యార్థులకు పంచాయతీబోర్డువా రిచ్చిన పుస్తకములు వచ్చెరా 13 వ తేదీ పంచిపెట్టబడినవి.

(స్వ. వి.)

ఖాజీపాలెం శ్రీ సరస్వతి నిలయ వార్షికోత్సవాహ్వానము

కార్యదర్శి యిట్లు వ్రాయుచున్నారు:-

20-9-39 తేదీ బుధవారమునాడు మా శ్రీ సరస్వతీనిలయ అష్టమ వార్షికోత్సవము శ్రీ కల్లూరి చంద్రమౌళి బి. యస్. సి. (Abdn), ఎం. ఎల్. ఎ. గుంటూరుజిల్లాబోర్డు ప్రెసిడెంటు వారి అధ్యక్షతను జరుపబడును. నాటిసభను శ్రీ మంతెన వెంకట్రాజు గుంటూరుజిల్లాకాంగ్రెసు అధ్యక్షులవారు ప్రారంభింతురు గాన నాటి ఉత్సవమునకు గ్రంథాలయాభిమాను లెల్లరు విచ్చేయ ప్రార్థన.

సంఘర్షణ!

సమాజానికీ
ఆమె జీవితానికీ,—
ఆమెకూ
ఆమె తండ్రికీ,—
ఆమెకూ
మూఢాచారాలకు,—

సంఘర్షణ!

ఇవన్నీ "మల్లీపెళ్లి"లో
మీరు ప్రత్యక్షంగా
చూడగలరు

★

నటీనటులు:

★ వై. వి. రావు
★ కాంచనమాల
★ రాజరత్నం
★ విద్వాన్ శ్రీనివాసన్
★ సరస్వతి రంగస్వామి
★ కొచ్చర్లకోట సత్యనారాయణ

కవి:
కవితా కళానిధి
బలిజేపల్లి లక్ష్మీకాంత కవి

మ్యూజిక్:
వి. రామచంద్రరావు

స్టూడియో:
న్యూటోన్

మిమ్ము ఆకర్షించే యీ సామాజిక చిత్రం అతి చురుకుగా రసవంతంగా తయారౌతూవుంది

Producers:
Sri JAGADISH FILMS
11, Ormes Road, Kilpauk, Madras.

Distributors:
Bombay Picture Corporation
Arcot Srinivasachar st. Bangalore City

భారత స్వాతంత్ర్యాన్ని అంగీకరించండి

ప్రజాస్వామ్య సిద్ధాంత ప్రకటనల ఫలితమదే కావాలి

కాంగ్రెసు ప్రకటనను దేశాలన్నీ అంగీకరింపవలె నని కోరుట

బ్రిటనుకు యేషరతు లేకుండానే సహాయము చేయవలెను

గాంధిమహాత్ముని ప్రకటన

వర్కింగు కమిటీ నిర్ణయముపై వ్యాఖ్యలు

వర్కింగుకమిటీప్రకటనమీద గాంధిమహాత్ము డొకప్రకటన చేస్తూ బ్రిటను ప్రజాస్వామ్యధర్మాలను కాపాడేటట్లు ప్రకటించినందుకు భారతదేశమే గాకుండా బ్రిటిషు రాజ్యాధికారంక్రింద నున్న దేశాలన్నీ గూడా స్వతంత్రదేశా లని ప్రకటించాలని కోరారు.

వర్కింగు కమిటీ ప్రకటన ఒక్క భారతీయులకే గాకుండా, బ్రిటిషు ప్రభుత్వాన్ని బ్రిటిషు ప్రజలను, ప్రపంచంలో ఉండే అన్నిదేశాలను ఉద్దేశించి చేయబడిన దని, కాంగ్రెసువాదులే కాకుండా, రాజకీయపక్షా లన్నియు, అన్ని మతములవారును ఆ ప్రకటనను బలపరచవలెనని మహాత్ముడు కోరుచున్నాడు.

బ్రిటిషు ప్రభుత్వానికి యేమీ షరతులు లేకుండా సహాయము చేయవలె ననిన్ని కోరుచున్నాడు. ఈ కోరికనే హరిజన్‌లో వ్యాసం వ్రాస్తూ గూడా తెలిపిరి.

కాంగ్రెసు : అహింస

వార్ధా, సెప్టెంబరు 15:—

గాంధిమహాత్ముడు వర్కింగు కమిటీ నిర్ణయముపై నీ క్రింది ప్రకటన గావించెను:—

ఇప్పుడు ఐరోపాఖండంలో ప్రారంభమైన యుద్ధంలో భారతీయులు బ్రిటిషువారికి సహాయం చెయ్యడాన్ని గురించి భారతకాంగ్రెసు కార్యసంఘంవారు ఒక తీర్మానమును ఆమోదించడానికి నాలుగురోజులు పట్టింది. సభ్యు లందరూ నాలుగురోజులు సాకల్యంగా చర్చించి తీర్మానాన్ని ఆమోదించారు.

జవహరలాలుగారు తీర్మానం వ్రాయుట

సంఘంవారి కోరికప్రకారము పండిత జవహరలాలుగారు చిత్తు తీర్మానాన్ని వ్రాశారు. దాని మీద సభ్యులందరూ తమతమ అభిప్రాయాలను స్పష్టంగా వెల్లడించారు.

నేను ఒక్కడినీ వేరయిపోయినాను

భారతీయులు యీసమయంలో యేసహాయమును చేసినా యేషరతులూ లేకుండ చెయ్యాలని నా అభిప్రాయం. ఈ విషయంలో కార్యసంఘసభ్యు లెవరూ నాతో యేకీభవించలేదు. గనుక నేను ఒక్కడినే వేరయిపోయాను. అహింసా సిద్ధాంతంమీద సంపూర్ణమైన నమ్మకం వుంటేగాని యిది సాధ్యపడదు.

కార్యసంఘంవారికిగల అధికమైన బాధ్యత

భా. కాం. కార్యసంఘంవారు అధికమైన బాధ్యతను నెరవేర్చవలసి వున్నందున వారు పూర్తిగా అహింసా సిద్ధాంతాన్ని అనుసరించజాలరు.

బ్రిటిషువారిపట్ల అధికమైన సద్భావం

శత్రుపక్షంవారు ఆపదకు గురియైనప్పుడు రెండవ పక్షంవారు ఆ అవకాశాన్ని వుపయోగించుకోకుండా వుండాలంటే రెండవ పక్షంవారు అహింసాసిద్ధాంతాన్ని పూర్తిగా అవగతం చేసుకొనివుండాలి. వారికి అత్యధికమైన ఉదారభావం కూడా వుండాలి. ప్రస్తుతం భారతదేశంలో కాంగ్రెసువారిలోను, యితరులలోను అహింసా సిద్ధాంతాన్ని పూర్తిగా అవగతం చేసుకొన్న ఉదారభావులసంఖ్య చాలా కొద్దిగానే ఉంది అని కార్యసంఘంవారి అభిప్రాయం. అయినప్పటికి వారు యీ తీర్మానం చెయ్యడంలో బ్రిటిషువారిపట్ల అత్యధికమైన సద్భావమును వెల్లడించి యేవున్నారు.

జవహరలాలుగారు ఆంగ్ల దేశంవారికి మిత్రుడే

ఈ చిత్తు తీర్మానమును వ్రాసిన జవహరలాలుగారు కళాకారుడు. సామ్రాజ్యవాద తత్వానికి అన్నిరూపాలలోను ప్రతిఘటించడంలో జవహరలాలుగారినిమించగల వారెవ్వరూలేని మాట నిజమే కానీ జవహరలాలుగారు ఆంగ్లదేశంవారికి మిత్రుడే. జవహరలాలుగారి భావాలు న్నూ, మనస్తత్వమున్ను ఆంగ్లేయులనే యెక్కువగా పోలి వుంటాయిగాని భారతీయులను యెక్కువగా పోలి వుండవు. ప్రపంచంలో యేదేశంవారికి యేలాటి అన్యాయం జరిగినా జవహరలాలుగారు సహించలేరుగనుక ఆయన విశ్వమానవకోటికంతకూడా మిత్రుడే.

జాతీయాభిమానం: అంతర్జాతీయ సామరస్యం

జవహరలాలుగారి జాతీయాభిమానం నిరుపమానం. కానిఆయన అంతర్జాతీయసామరస్యమును కూడా హృద్యంగా కోరుతుండడంవల్ల ఆయన జాతీయాభిమానం అధికమైన శ్రేష్ఠత్వమును పడయగలిగింది. ఈ తీర్మానరూపమైన ప్రకటన కేవలం భారతీయులకొరకూ కాదు, కేవలం బ్రిటిషుదొరతనంవారికోసమూ కాదు. కేవలం బ్రిటిషువారికోసమూ కాదు. ఇది ప్రపంచంలో అన్ని దేశాలవారికొరకూకూడా వ్రాయబడింది.

పరాధీన దేశాల స్వాతంత్ర్యం

ఇండియాదేశంతోపాటు విదేశీయుల ఆక్రమణకు లోబడిన అన్ని దేశాలకొరకూ యిది ముఖ్యంగా వ్రాయబడింది. భారతీయులు కేవలం భారతదేశ స్వాతంత్ర్యమునుగురించిమాత్రమే కాకుండా తమలాగే పరాధీనులుగావున్న యితర దేశాలవారి స్వాతంత్ర్యమునుగురించికూడా ఆలోచించేలాగు జవహరలాలుగారు యీతీర్మానం మూలకంగా కార్యసంఘంవారిద్వారా భారతీయులనందరిని నిర్బంధించారు.

యుద్ధవిషయక వుపసంఘం

కార్యసంఘంవారు యీ తీర్మానమును ఆమోదించడంతోపాటు జవహరలాలుగారి సలహా ప్రకారం వక యుద్ధవిషయక సంఘమునుకూడా యేర్పరిచారు. ఈ సంఘానికి నెహ్రూగారిని అధ్యక్షులుగా నియమించారు. ఈ సంఘంలో వల్లభాయి పటేలుగారినీ, మౌలానా అబులు కలాం ఆజదుగారిని సభ్యులనుగా నియమించవలసిందని నెహ్రూగారు చేసిన సూచనను కూడా కార్యసంఘం వారామోదించారు. యుద్ధ సందర్భంలో యిటుపైని కాలక్రమంగా జరిగే అన్ని మార్పులను గురించిన్నీ యీ వుపసంఘంవారు ఆలోచించి తగిన యేర్పాటులను చేస్తూవుంటారు.

ఈ తీర్మానమును భారతీయులందరూ కూడా ఆమోదించవలెను

ఈ తీర్మానమును కాంగ్రెసులో అన్ని పార్టీలవారూ కూడా ఆమోదిస్తారనే నేను నమ్ముతున్నాను. దీనిలో లవమాత్రమైనా దౌర్బల్యం వుందని వామ పక్షానికి చేరిన యే మహానాయకుడు కూడా చెప్పజాలడు. కాంగ్రెసువారు కార్యమును ప్రారంభించవలసిన అవసరం దేశంలో నిజంగా కలిగేయెడల కాంగ్రెసువారు పనిచేయడంలో శక్తిలోం లేశమూ కూడా వుండకూడదని కాంగ్రెసువారందరు గట్టిగా నమ్మి వుండవలెను. ఇది కాంగ్రెసు చరిత్రలో అతి ముఖ్యమైన దశ. ఇటువంటి సమయంలో కూడా కాంగ్రెసు వారిలో కొందరు అల్ప విషయాలకోసం పట్టింపులు పడుతూ కాంగ్రెసులో చీలికలను కలిగిస్తూ వుండడం చాలాశోచనీయమే అవుతుంది.

కాంగ్రెసువారిలో గాఢమైన యేకీభావము

భా. కాం. కార్యసంఘంవారి కార్యంవల్ల అమూల్యమైనలేక మహత్తరమైన ఫలిత మేదైనా కలగవలెనంటే కాంగ్రెసువారిలో గాఢమైన ఐకమత్యం యేర్పడక తప్పదు. ఈ తీర్మానంలోని భావాలను దేశంలో యితర రాజకీయ పార్టీలవారు కూడా ఆమోదిస్తారనే నమ్ముతున్నాను.

బ్రిటిషుదొరతనంవారు తమ పాలసీని స్పష్టంగా వెల్లడించాలి

బ్రిటిషు దొరతనంవారు పరాధీన దేశాలన్నిటిని గురించిన్నీ తమపాలసీని వెంటనే స్పష్టంగా ప్రకటించడమే కాకుండా యుద్ధపరిస్థితులలో చూపదగినరీతిని దీనిని కార్యరూపంగా కూడా చూపించాలని కార్యసంఘంవారు కోరారుగనుక భారతదేశంలో అన్ని రాజకీయపక్షాలవారున్ను, అన్ని మతాలవారున్ను ఈవిషయంలో కార్యసంఘంవారితో పూర్తిగా యేకీభవిస్తారనే నేను నమ్ముతున్నాను.

అన్ని దేశాలలోను ప్రజాపరిపాలనం యేర్పడాలి

ప్రజాపరిపాలనపద్ధతిని నిలబెట్టడానికే తాము జర్మనీపైని యుద్ధమునూ ప్రకటించామని యీ యుద్ధం ప్రారంభమైనప్పటినుంచి బ్రిటిషు రాజకీయ నాయకులు ప్రతిరోజున గొంతెత్తి చాటుతూనే వున్నారు. కాబట్టి ఈప్రకటన సార్థకం కావలెనంటే బ్రిటిషు దొరతనంవారికి లోబడి వున్న ఇండియా మొదలైన అన్నిదేశాలలోను ప్రజాపరిపాలన పద్ధతిని యేర్పరుస్తూ బ్రిటను దొరతనంవారు వెంటనే వక ప్రకటనను చెయ్యవలెను. ఈ మాత్రమైన వీరు చెయ్యకపోతే పాలిత దేశాలవారు యుద్ధంలో బ్రిటిషువారికి మనఃపూర్వకంగా సహాయం చెయ్యడం అసంభవం. అహింసా సిద్ధాంతంమీద గట్టినమ్మకం వుంటేతప్ప పరాధీనస్థితిలో వున్న యేదేశం వారున్ను బ్రిటిషువారికి మనఃపూర్వకంగా సహాయం చెయ్యలేరు, చెయ్యరు. వీరు సహాయం చేసినా అది నిర్బంధంవల్ల చేసిన సహాయమె అవుతుంది. బ్రిటిషు రాజకీయనాయకుల మనస్తత్వం పూర్తిగా మారాలి. అది వక్కటే యిప్పుడు జరగవలసిన పని. మేము ప్రజాప్రభుత్వ పద్ధతిని కాపాడడానికి పూనుకున్నామని క్షణక్షణమూ బ్రిటిషు రాజకీయ నాయకులు చేస్తూవున్న ప్రకటనలన్నీ ఉత్తర కుమార ప్రజ్ఞలు కాకుండా వుండడానికి వారాలాగు చేసితీరాలి.

భారత కాంగ్రెసువారి సహాయం యొక్క విలువ అపారం

నిజమైన ప్రజాపరిపాలన పద్ధతిని కాపాడడానికి భారతదేశీయుల పక్షమున భారత కాంగ్రెసువారు మనఃపూర్వకంగా బ్రిటిషువారికి సహాయం చేసేయెడల దానివల్ల బ్రిటను ఫ్రాన్సు దేశాలకు ప్రపంచంలో అత్యధికమైన నైతిక బలం కలుగుతుంది. దీని విలువ అపారం. కాంగ్రెసుకు సైన్యంలేదు, వారికి అహింస తప్ప మరే ఆయుధమూలేదు! కాంగ్రెసువారందరూ కూడా అహింసా సిద్ధాంతాన్ని సమగ్రంగాను, సక్రమంగాను అనుసరిస్తూ వుండకపోయినా కాంగ్రెసుకు వున్న ఆయుధం అదివక్కటే.

భారతీయులు మనఃపూర్వకంగా సహాయం చేయవలెనని బ్రిటిషువారు కోరుతారా లేక భారతీయులకు యిష్టంలేకపోయినా వారిని బలవంతంగా యుద్ధంలోకి లాగాలనే బ్రిటిషువారు కోరుతారా? అని మహాత్ముడు వ్రాసి ప్రకటించాడు.

రాత్రి ప్రశాంతసమయంలో మహాత్ముడు వ్రాయుట

సాయంకాలం ప్రార్థనలు ముగిసిన తరువాత రాత్రి ప్రశాంతసమయంలో వకహరికెనులాంతరు వెలుగులో మహాత్ముడు యీ స్టేటుమెంటును సెగాన్‌గ్రామంలో తన కుటీరంలో వ్రాశాడు. ఆశ్రమంలో అక్కడక్కడ కొందరు రాట్టాల మీద నూలు వడుకుతూవుండడంవల్ల కలగుతూవున్న మధురమందధ్వని తప్ప మరేధ్వనీ అప్పుడు కలగలేదు. తక్కిన ఆశ్రమవాసులు తమతమ నిత్యకృత్యాలను చడి చప్పుడులేకుండా నెరవేర్చి బిచానాలమీద పరుండడానికి వుద్యుక్తులై వున్నారు. మునల ఆశ్రమాలలో పర్ణశాలలు చాలావున్నట్లే మహాత్ముని ఆశ్రమంలోకూడా చాలా కుటీరాలు వున్నాయి. పనులుచేసుకుంటూనే కొందరు ఖులాసాగా నవ్వుతూ కబుర్లు చెప్పుకుంటున్నారు.

వ్రాత పూర్తికాగానే మహాత్ముని కుటీరంలోకి పత్రికావిలేఖరులను తీసుకొని వచ్చారు. మహాత్ముడు వ్రాసినప్రకటనను మహాదేవదేశాయిగారు వాక్యంతరువాత వాక్యంగా చెపుతూవుంటే విలేఖరులందరూ ఆసీపం చుట్టూ కూర్చుని దానిని వ్రాసుకున్నారు. మహాత్ముడు పక్కగదిలోకూర్చుని వింటూనేవున్నాడు. మధ్యమధ్య వక్కొక్కమాటను సవరించి చెబుతూవచ్చాడు. ప్రకటన పూర్తికాబోయేసమయంలో మహాత్ముడుకూడా విలేఖరులు కూర్చున్న గదిలోకి వచ్చాడు.

"ప్రకటన పూర్తిఅయిందా?" అని వక విలేఖరి అడిగాడు.

"ఇది చాలదా?"అని మహాత్ముడు అన్నాడు మహాత్ముడు ఎల్లప్పుడూ వసారాలోనే పడుకుంటాడు. (అ. ప్రె.)

* * *

హరిజనపత్రిక వ్యాసం

బొంబాయి, సెప్టెంబరు 16:—

"నాసానుభూతికి మూలాధారం" అనే శీర్షికతో యుద్ధాన్నిగురించి మహాత్ముడు వ్రాసిన వ్యాసమును నేడు వెలువడిన హరిజనపత్రికలో ప్రకటించారు.

"ఈయుద్ధవిషయంలో నేను బ్రిటను ఫ్రాన్సుదేశాలపట్ల సానుభూతిని తెలుపుతున్నాను" అని నేను రాజప్రతినిధితో మాటలాడిన వెంటనే ప్రకటించాను. యౌవ్వనదశనుంచి నా హృదయంలో నేను ప్రాణసమానంగా పోషించి భద్రపరుస్తూవున్నట్టిన్నీ, పతితపావనియై గంగానదీమతల్లివలె యెన్నడూ యెండిపోని పూట కలిగినట్టిన్నీ అహింసాసిద్ధాంత అహింసాహ్రదమునందలి అమృతమును నిరంతరమును పానము చేస్తూవుండడంవల్ల కలిగిన సహేతుకమైన నిశ్చితాభిప్రాయంతోనే నే నీలాగు ప్రకటించాను గాని తాత్కాలికమైన భావోద్రేకంవల్ల నే నీలాగు ప్రకటించివుండ లేదు.

"బ్రిటను ఫ్రాన్సుదేశాలపట్ల సానుభూతిని తెలుపుతూ నేనుచేసిన ప్రకటనపైని అనుకూలాభిప్రాయాలున్నూ, ప్రతికూలాభిప్రాయాలున్నూ వెలువడ్డాయి. "ఇది కేవలం భావోద్రేకంవల్ల కలిగిన కరుణాగానం" అని వకరు వ్రాశారు.

"ఇది రాజకీయనాయకునికి సహజమైన ప్రకటన" అని మరి వకరు వ్రాశారు.

"ఇది వీరపురుషునికి సహజమైన ప్రకటన" అని యింకొకరు వ్రాశారు.

వారివారి దృక్పథాలనుంచి చూస్తే యీ విమర్శలన్నీ సరియయినవే కాని నా దృక్పథంను తలచిచూస్తే యివన్నీ పొరపాటు అభిప్రాయాలే. నేను నా సంతృప్తికోసమే యీప్రకటనను చేశానుగాని మరి యెవరి సంతృప్తికోసమూ చెయ్యలేదు. ఆప్రకటనలోని ప్రతివాక్యమూ నేను మనఃపూర్వకంగా వ్రాసిందే గనక వాటికన్నిటికి నేను బద్ధుడనుగానే వున్నాను. జీవకారుణ్యంతోకూడిన ప్రకటనలకు వున్న రాజకీయవిలువతప్ప అంతకంటె అధికమైన రాజకీయవిలువ ఏదీ దీనికి లేదు. భావాలకు పరస్పర సంబంధం వుండితీరుతుంది.

ఒకవిమర్శకునికి జవాబు

ఒకవిలేఖరి నాప్రకటనను తీవ్రంగా ఆక్షేపిస్తూ నాకు వ్రాశాడు. అతనిలేఖలో కొన్ని భాగాలకు నాకే అర్థం సరిగా తెలియలేదు. కాని మొత్తంగా దానిభావమంతా నాకు బోధపడింది.

ఇంగ్లాండుమీద మీరా రెండుకు సానుభూతి చూపించాలి?

ఇంగ్లాండులో లండనునగరంలో పార్లమెంటు భవనాలూ వెస్టుమినిస్టరు అబ్బే మొదలయినవి యుద్ధంవల్ల నష్టమవుతాయని మీకు విచారం కలిగేయెడల జర్మనీలోవుండే అమూల్యభవనాలు నాశనమవుతాయనికూడా మీకు విచారం కలగనక్కరలేదా? మీకు ఇంగ్లాండు జర్మనీదేశాల మీదమాత్రమే సానుభూతి కలగడానికేమి కారణం? జర్మనీమీద మీకు సానుభూతి యెందుకు కలగలేదు? 1914లో ప్రారంభమైన అయిరోపా మహాసంగ్రామంలో విజయులయిన మిత్రమండలివారు జర్మనీదేశాన్ని నాశనంచెయ్యబట్టేగదా యిపుడు హిట్లరు ఆ దేశాలమీద యుద్ధం ప్రారంభించాడు.

ప్రతీకారం లోకసమ్మతమైనది

అపకారంచేసినవానికి మళ్లీ అపకారంచెయ్యడమే కర్తవ్యమని ప్రపంచంలో అన్నిదేశాలలోను అత్యధికసంఖ్యాకులు అంగీకరించివున్నారు. మీరుకూడా ఆలాగు అంగీకరించివుంటే, మీరు జర్మనీదేశంలో పుట్టివుంటే, హిట్లరుకు గల ధీశక్తి మీకు వుంటే, యిప్పుడు హిట్లరు చేసినపనినే మీరుకూడా చేసివుందురు.

హిట్లరుకు చేంబర్లేనుకు భేదంలేదు

నాజీలపద్ధతిని గురించి మన కేమీ తెలియదు. దాన్ని గురించి మన దేశానికి వచ్చే గ్రంథాలన్నీ నాజీలకు ప్రతికూలురైనవారు వ్రాసినవే. నాజీల పద్ధతి చెడ్డదో మంచిదో మనకు తెలియదు. అది చెడ్డదే అనుకున్నా జర్మనీకి ఇపుడు డిక్టేటరుగా వున్న హిట్లరుకున్నూ ఇంగ్లాండుకు యిప్పుడు ప్రధానమంత్రిగావున్న చేంబర్లేనుకున్ను యే విషయంలోనూ భేదంలేదు. చేంబర్లేను యిప్పుడు జర్మనీలో డిక్టేటరుగావుండివుంటే అతడుకూడా హిట్లరుపద్ధతినే అనుసరించి వుండేవాడు. మీరు హిట్లరును చేంబర్లేనుతో పోల్చడంవల్ల హిట్లరుకు చాలా అన్యాయం జరిగింది.

సామ్రాజ్యకాంక్ష

సమానపరిస్థితులలో ఇండియాలో చేంబర్లేను (ఇంగ్లాండు) యేర్పాట్లకున్నూ మరివక దేశంలో హిట్లరు (జర్మనీ) యేర్పాట్లకున్నూ యేమి భేదం వుంది? ఇంగ్లాండు ఫ్రాన్సుదేశాలకు అనేకశతాబ్దాలనుంచిన్నీ సామ్రాజ్యకాంక్ష వుంది. జర్మనీకి (హిట్లరు) సామ్రాజ్యకాంక్ష యిప్పుడు కొత్తగా గలిగింది. ఈ విషయంలో ఇంగ్లండు ఫ్రాన్సుదేశాలు జర్మనీకి గురువులు. మీరు రాజప్రతినిధినుందిరానికివెళ్లి రాజప్రతినిధితో మాట్లాడినప్పుడు, రాజప్రతినిధి హిట్లరుదారుణకృత్యాలను వివరించి మీకు చెప్పడంవల్ల మీ మనసు కారుణ్యమయం అయిపోయినందున మీరు వుచితజ్ఞతను గోల్పోయి యీ వ్యాసం వ్రాశారని నే ననుకుంటున్నాను." అని యీవిలేఖరి వ్రాశాడు.

విలేఖరికి మహాత్ముని ప్రత్యుత్తరం

"ఇంగ్లండుదేశంవారు చేసిన అక్రమాలలో సత్యమని నేను నమ్మినవాటి నన్నిటిని అతితీవ్రంగా నేను నిరసిస్తూనేవున్నాను. నేను ఇంగ్లండువారిని సర్వవిధాలా ప్రతిఘటిస్తూనే వున్నాను. ఈ ప్రతిఘటనశక్తిన్నీ దీనినిగురించి నాకోరికయున్నూ లేశమైన తగ్గిపోలేదు. ఈ విషయాలలో నేను మరెవ్వరికీ తీసిపోను. అయితే ప్రతివానికీ కాలాకాలాలు వున్నాయి. మేమును పూనవలసినకాలమూ సకలకర్మలను వర్జించవలసినకాలమూ యెలాగువున్నాయో ఆలాగే మాటలాడవలసిన కాలమున్ను పనిచేయవలసిన కాలమున్నుకూడా ప్రత్యేకంగావున్నాయి.

నేను సత్యాగ్రహనిరతుడను- నాకు శత్రువేలేడు

నేను సత్యాగ్రహ నిరతుడను. సత్యాగ్రహనిరతుల నిఘంటువులో శత్రువుఅనేమాట యెక్కడాలేదు. కాబట్టి నాకు శత్రువేలేడు. నేనిప్పుడు కొత్తగా సత్యాగ్రహనిఘంటువును వ్రాయదలచుకోలేదు గనక యిదివరకున్న మాట్లమాటులకే కొత్తఅర్థాలనూ చెపుతూవుంటాను సత్యాగ్రహులను ప్రజలవందరినీ సమానంగానే ప్రేమించాలి. తనకుఉపకారం చేసినవాడిని అపకారం చేసినవాడిని వక్కరీతిగానే చూడాలి. కనుక నేను ఇంగ్లండుమీదనే కోపుతాను.

జర్మనీ వినాశనం కాగూడదు

నేను చేసిన ప్రకటనలో జర్మనీ వినాశనం కాగూడదని స్పష్టంగానే వ్రాశాను. "జర్మనీ శిథిలాలపైని భారతజ స్వరాజ్యసౌధాన్ని నిర్మించడానికి నే నెంతమాత్రం అంగీకరించను" అని నేను దీనిలో వ్రాశాను. జర్మనీలోని అమూల్యభవనాలు నాశనమయినాకూడా నాకు చాల విచారం కలిగితీరుతుంది. హిట్లరుకు నా సానుభూతితో లేశమైన ప్రయోజనంలేదు. ప్రస్తుతం జర్మనీనిగురించి నా భావాలను వెల్లడించడం అనవసరం.

హిట్లరే యీయుద్ధానికి కారణం

ప్రస్తుతం యుద్ధాన్ని గురించి ఆలోచించడంలో ఇంగ్లండువారు వెనుకచేసిన దుష్కార్యాలను, జర్మనీవారు వెనుకచేసిన సత్కార్యాలను గురించి ఆలోచించవలసిన ప్రసక్తియే లేదు. ఇటువంటి పరిస్థితులలో వెనక యితరదేశాల వారేమిచేశారని కూడా నే నిప్పుడాలోచించ నవసరంలేదు. ఈ యుద్ధానికి హిట్లరే ముఖ్య కారణమనే గట్టి నమ్మకం కలిగింది. అది తప్పయినా వప్పయినా ఆ అభిప్రాయం మారదు. డాంజిగును జర్మనీలో కలపడానికి హిట్లరుకు న్యాయమైన హక్కు వున్నదనే నే ననుకుంటాను. అతనికి హక్కులేదని నే ననను. డాంజిగులోవున్న జర్మనులు అంగీకరిస్తే అతడు దానిని జర్మనీలో కలుపుకోడానికి నాకేమీ ఆక్షేపణలేదు. పోలండులో కాందరునుకూడా జర్మనీలో కలుపుకోడానికి హిట్లరుకు న్యాయమైన హక్కు వుండివుండవచ్చును. ఈ వివాదను మధ్యవర్తులద్వారా పరిష్కరించుకోడానికి హిట్లరు అంగీకరించకపోవడం గొప్ప తప్పిదమని నా అభిప్రాయం. అందువల్లనే యీ యుద్ధానికి అతడే కారకుడని నేనంటున్నాను.

నిష్పాక్షికమైన విచారణ

ఈ వివాదను పరిష్కరించడానికి నిష్పాక్షికమైన విచారణ సంఘంవుండాలి. జర్మనీ అభిమానులున్నూ, మిత్రమండలి అభిమానులున్నూ కూడా యీ సంఘంలో ఉండకూడదు. ఆలాటివారివల్ల అన్యాయమె జరుగుతుంది గాని న్యాయం జరుగదు. ఒక దొంగచేసిన పని తప్పయినా అది తప్పని తోడిదొంగ చెప్పడు. అది మంచిపని అనే చెపుతాడు. నిష్పాక్షికమైన విచారణ సంఘం యీ వివాదను పరిష్కరించడానికి హిట్లరు అంగీకరించవలెనని ప్రపంచంలో అన్ని దేశాలవారున్ను కూడా కోరుతున్నారు.

ఆటవికుల న్యాయం

మధ్యవర్తి సంఘంవారు హిట్లరుకు అనుకూలంగా తీర్పు చెప్పి నా అది న్యాయమైన తీర్పవడానికి వీల్లేదు. ప్రపంచంలో యిప్పటికీ ఆటవికుల న్యాయమే బాగా చెలామణీ అవుతోందని మాత్రమే దీనివల్ల స్పష్టపడుతుంది. మొదట అడవిమృగాలరూపంగా వున్న ప్రాణులే యిప్పుడు పరిణామంవల్ల మనుష్యరూపంతో వున్నాయి. ఈలాగు రూపం మాత్రమే మారిందిగాని అడవిమృగాలకు సహజమైనపద్ధతు లేవీ వీరిలో మారలేదని యీతీర్పువల్ల మరివక సారి లోకానికి వెల్లడి అవుతుంది.

"కేవలం తాత్కాలిక భావోద్రేకంవల్ల నే నేను ఇంగ్లాండు ఫ్రాన్సుదేశాలపట్ల సానుభూతిని ప్రకటించలేదు. నాకప్పుడు హిస్టీరియా జబ్బు కలిగినందువల్ల నే నలాగు ప్రకటించలేదు. నేను మంచి ఆరోగ్యంతో వుండి బాగుగ ఆలోచించే యీప్రకటనను చేశాను. అయితే నేను భగవంతుడనుకాను గనుక నా అభిప్రాయాలలో పొరబాటులు కలగనేకలగవని నేను చెప్పజాలను.

రాజప్రతినిధితో నేను చెప్పిన దింతే

50 యేళ్లనుంచి మనసులో అహింస స్థిరపడివున్నది గనుక దానిపై నాధారపడే నే నీప్రకటనను చేశాను. నేను బాగా ఆలోచించే యీ ప్రకటనను చేశాను గనుక నానిర్ణయానికి మూలాధారమైన అహింసయందు గట్టినమ్మకం కలవారందరూ నాతో చేరవలెనని మాత్రమే నేను కోరుతున్నాను. ఆ సానుభూతిని వెల్లడించడం యెలాగ? అనేది కేవలం విషయం. నేను భగవంతుని ప్రార్థించడం తప్ప మరేమీ చెయ్యలేను. "యుద్ధంలో దిగిన దేశాలలో అపరిమితమైన నష్టం కలుగుతూవుంది. వారిపట్ల నేను సానుభూతిని తెలపడం తప్ప వారికి వెంటనే లాభకరమైన యేవిధమైన సహాయమునూ చేయగలస్థితిలో నేను లేను" అని నేను రాజప్రతినిధితో చెప్పాను అని మహాత్ముడు వ్రాశాడు. (అ. ప్రె.)

* * *

సర్ సర్వేపల్లి రాధాకృష్ణ గారు

భా. కాం. కార్యసంఘంవారి తీర్మానముపై ప్రకటన

కలకత్తా, సెప్టెంబరు 16:—

"యుద్ధాన్ని గురించి భారత కాంగ్రెసు కార్యసంఘంవారు చేసిన తీర్మానంలో భారతీయుల కోరికలను దశేయాలను పూర్తిగా వెల్లడించారు. జర్మను నాజీల నిరంకుశ చర్యలను పరదేశాక్రమణకాంక్షను తీవ్రంగా నిరసించారు. ఈలాటి నిరంకుశత్వాన్ని నిరోధించి ప్రపంచంలో అన్ని దేశాలలోను శాంతిస్వాతంత్ర్యాన్ని స్థిరపరచడానికి ఎటువంటి త్యాగాలనైనా చేయడానికి భారతీయులు వెనుదీయరని స్పష్టపరిచారు.

"బ్రిటిషువారు ఇండియాను యిప్పుడున్న స్థితిలోనే యిటుపైని కూడా వుంచదలిచారా? లేక వారు నిరంతరం ప్రకటిస్తూవున్న ప్రజాప్రభుత్వ స్వాతంత్ర్య ఆశయాలను వెంటనే యిండియాలో కూడా ఆచరణలో పెడతారా? బ్రిటిషువారు యీ యుద్ధం ప్రకటించడానికి నిజమైన కారణమేది? అని కార్యసంఘంవారు బ్రిటిషు దొరతనంవారిని నిలదీసి అడిగారు.

ఈ యుద్ధాన్ని ప్రకటించడానికి గల ముఖ్య కారణమును దొరతనంవారు భారతీయులకు వెంటనే స్పష్టంగా తెలియచెయ్యాలి. ఈ యుద్ధ సమయంలో బ్రిటిషువారికి యిబ్బందినీ కలిగించవలెనని కోరేవారు ఇండియాలో చాలా కొద్దిమందే వుంటారు. అపత్కాలంలో చేరమాడిగూడదు. రాయబారాలను జరుపగూడదు. కాని వెనుకబడివున్న చిన్న దేశాలన్నిటిలోను స్వాతంత్ర్యంతో కూడిన ప్రజాపరిపాలనమును యేర్పరచడమే తమ ముఖ్య కర్తవ్యమని బ్రిటను దొరతనంవారు వెంటనే స్పష్టంగా ప్రకటించాలి. ఈయుద్ధం చాలా సంవత్సరాలపాటు జరుగుతుందని బ్రిటిషు దొరతనంవారే ప్రకటించారు గనుక భారతదేశంలో ప్రజలు సంతృప్తిని ఐకమత్యమును కలిగివుంటే అందువల్ల బ్రిటనుకు నైతికంగానూ, ఆర్థికంగాను కూడా చాలా అధికమవుతుంది. బ్రిటనురాజకీయనాయకులు ఉదారభావంతో పనిచేస్తే భారతీయు సానుభూతితో బ్రిటను అధికోత్సాహంతో అత్యధికమైన సహాయం చేస్తారు.

ఈ యుద్ధంవల్ల అన్ని దేశాలలోను ధనవ్యయమూ, జననష్టమూ అత్యధికంగా కలుగుతుంది వేలకొద్ది కుటుంబాలు దుఃఖంలో మునిగిపోతాయి. వాటికి నిరాధారస్థితి కలిగింది. ఇందుకు జీవకారుణ్యం గల దయామయులందరూ చాలా విచారపడుతున్నారు. దీని ఫలితంగా ప్రపంచంలో స్థిరమైనశాంతి స్వతంత్రాలు యేర్పడకపోతే యీ ధన జననష్టమంతా పూర్తిగా వ్యర్థమవుతుంది. కనక వీటికోసం అన్నిదేశాలవారు గట్టిపట్టుదలతో పని చేయవలెను. ప్రపంచంలో ప్రతి దేశంవారున్నూ యిప్పుడు జాతీయ స్వతంత్రాధికారమూ ఆర్థిక స్వయం సమ్మత మొదలయిన ఆశయాలతోకూడి వుండడంవల్ల ప్రపంచంలో అరాజకస్థితి యేర్పడింది మళ్లీ ప్రపంచరాజకీయాలలో క్రమపద్ధతిని స్థిరంగా యేర్పరచకపోతే అడపా తడపా ఈలాటి దారుణయుద్ధాలు జరుగుతూనే వుంటాయి. ఇప్పుడు ప్రపంచ పరిస్థితులు పూర్తిగామారిపోయాయి. వారం రోజులలో ప్రపంచమందంతటా సంచారం చేయడానికిన్నీ ప్రజలకందరికీ సమృద్ధిగా ఆహారమును సమకూర్చడానికిన్నీ యిప్పుడు అవకాశాలు కలిగాయి. నిరంకుశ ప్రభుత్వాలకు లోబడిన దేశాల సంఖ్య క్రమంగా తగ్గిపోతోంది. విశ్వమానవచరిత్రలో వీరిని గురించిన ప్రకారం గతకాల విషయాలలో చేరడాని కట్టేకాలం పట్టేదు. మళ్లీ సక్రమపద్ధతి ప్రపంచమందంతటా యేర్పడడానికి యీ యుద్ధం ప్రసవవేదన వంటిది.

నానాదేశసంఘం మనుష్యులను నాగరకులుగా చేయడానికి యేర్పడ్డ వక గొప్పసంస్థ. కాని దానిని నడిపిస్తున్నవారు పాతపద్ధతిని అతిక్రమించకుండా వుండడంవల్ల దాని వుద్దేశం విఫలమయింది. ఇప్పుడు చట్టాలను మూలబడవేయడానికిన్నీ మనుష్యులను అడవి మృగాలనుగా చేయడానికిన్నీ నిరంకుశులు పూనుకొన్నారు. కాబట్టి నాజీ పద్ధతికిన్నీ, దౌర్జాన్యానికిన్నీ ప్రతికూలంగావున్న దేశాలవారందరూ యేకీభవించి పనిచేసే యెడల భారతీయులు వారికి సర్వవిధాలా మనఃపూర్వకంగా సహాయం చేస్తారు. ముందుగా బ్రిటిషు కామనువెల్తు స్వతంత్ర దేశాల ఫెడరేషనుగా యేర్పడాలి." అని సర్ సర్వేపల్లి రాధాకృష్ణగారు ప్రకటించారు. రాధాకృష్ణగారు యీవార్త రాత్రి కలకత్తా నుంచి కాశీ వెళ్లారు. (అ. ప్రె)

* * *

రాష్ట్రీయ కాంగ్రెసు సంఘములకు విన్నపము

వార్ధా, సెప్టెంబరు 16:—

భారతకాంగ్రెసు కార్యసంఘంవారు నియమించిన యుద్ధవిషయికసంఘంలో సభ్యులుగా వున్న నెహ్రూ, పటేలు, అజదుగారు యీ సర్కులరు లెటరును రాష్ట్రీయ కాంగ్రెసు సంఘాల కన్నిటికీ యీరోజున పంపారు.

"ప్రపంచయుద్ధం మళ్లా వచ్చితీరుతుందని చాలకాలంక్రితమే కాంగ్రెసువారు నిశ్చయించి, అందుకు తగినయేర్పాట్లన్నిటినీ యిదివరకే చేశారు. కాంగ్రెసువారు ముఖ్యమైన జాతీయ సమస్యలనుగురించి శ్రద్

మైన భావాలూ స్పష్టంగా వ్రాశారు. దానిని చదివితే సంగతులన్నీ విూకే బోధపడుతాయి.

ప్రపంచంలో అన్నిదేశాల స్వాతంత్ర్యాన్ని గురించిన్ని, భారతదేశ స్వాతంత్ర్యాన్ని గురించిన్నీ కూడా కార్యసంఘంవారు ఆలోచించారు. ఈ యుద్ధంవల్ల అన్నిదేశాలలోను వెనుకటి నిర్మాణాలన్నీ పూర్తిగా మారిపోతాయి. ప్రపంచానికి నూతన స్వరూపం కలుగుతుంది. ఈ విశ్వపునర్నిర్మాణంలో భారతదేశం కూడా భాగస్వామి అవుతుంది. కార్యసంఘంవారింకకడపటి నిర్ణయమును చెయ్యలేదు. దీనిని గురించిన్నీ ప్రతిరోజును జరిగే వ్యవహారాలను గురించిన్నీ అనేక ప్రశ్నలు కలుగుతూ వుంటాయి. ఆ ప్రశ్నలను మాకు తెలిపితే వాటికి సరియైన జవాబులను యియ్యడానికి మేము ప్రయత్నిస్తాము. ఇందుకు కార్యసంఘంవారు మమ్మలను ముగ్గురినీ యుద్ధ ఉపసంఘంగా నియమించారు. మాకు వ్రాసిన వారి కందరికీ సలహా యియ్యడానికి మేము యెల్లప్పుడు సిద్ధంగా వుంటాము.

మహాత్మగాంధి, రాజేంద్రప్రసాదుగార్లతో కూడా అవసరమయినప్పుడు మేము ఆలోచిస్తూనే వుంటాము.

- బలమూ ప్రతిష్ఠా వీటి కెంతమాత్రం
భంగం కలగగూడదు.

ఏది యేలాను జరిగినా కాంగ్రెసుయొక్క బలమునకూ ప్రతిష్ఠకూ యెంతమాత్రం భంగం కలగగూడదు. దేశంలో వేరువేరు పార్టీలవారికీ మతాలవారికీ వివాదలుండగూడదు. 'ప్రజలలో గాఢమైన ఆయికమత్యం కలగాలి. కాంగ్రెసుకూ దేశానికి మేలుకోరేవారెవరూ యిందుకు ప్రతికూలంగా యేపనినీ చెయ్యగూడదు. ప్రజలందరూ యేకీభవించి పని చెయ్యటానికి అందరూ తోడ్పడాలి. ప్రజలలో స్వార్థపరత్వం పూర్తిగా అంతరించాలి. అందరూ భారతజాతీయ యోధులు కావాలి. ఏకవాక్యంగా మాట్లాడాలి. ఏకకార్యంగా పనిచెయ్యాలి. కాంగ్రెసు ఆశయాలకున్నూ సిద్ధాంతాలకున్నూ అనుగుణంగాను అధికమైన క్షమాగుణంతోను కాంగ్రెసుప్రతిష్ఠకు భంగం కలగకుండానూ మనమందరం పని చేస్తూ వుండాలి. ఏవేళప్పుడు యేమిచేయవలసివస్తుందో తెలియదు గనక దేశమందంతటా కాంగ్రెసు సంఘాలన్నీ సిద్ధంగా వుండాలి. కాంగ్రెసువారందరూ సిద్ధంగావుండాలి. సంఘాలుగాని వ్యక్తులుగాని తొందరపడి యేమాటను చెప్పగూడదు, ఏపనినీ చెయ్యగూడదు. ఉద్రేకంవల్ల యుక్తకాలం కాకపూర్వమే ఉద్యమాన్ని ప్రారంభించగూడదు. కార్యసంఘం వారి ప్రకటనలోని విషయాలకు మించిగాని, నాటికి విరుద్ధంగా గాని యెవరూ ప్రవర్తించగూడదు, మాట్లాడగూడదు. ఆలాగు చేస్తే ఐకమత్యానికిన్నీ కార్యసాఫల్యానిన్నీ కూడా నిరోధం కలుగుతుంది.

భా. కాం. కార్య సంఘం వారి ప్రకటన ప్రతులను అన్ని భాషాలలోను లక్షలుకొలదిగా అచ్చువేయించి దేశమందంతటను ప్రజలకందరికీ పంచిపెట్టాలి. దానిని గురించి ప్రజలకందరికీ బోధపడేలాగు చెప్పాలి. ఈపనిని అన్ని కాంగ్రెసు సంఘాలవారు కూడా వెంటనే సిద్ధపరచవలెను. కష్టాల ననుభవించడానికిన్నీ త్యాగం చెయనడానికి ప్రజలందరినీ సిద్ధపరచడం ముఖ్యతమమైనపని. ఐకమత్యం, విధేయత-యివి రెండూ ముఖ్యంగా ఉండాలి. ముందు జరుగబోయే స్థితిగతులనుబట్టి కార్యసంఘంవారు కడపటినిర్ణయమును చేస్తారు. కార్యసంఘంవారు స్థితిగతుల నన్నిటినీ యీతీర్మానంద్వారా అన్ని దేశాలవారికీకూడా తెలియజేశారు. మనమందరమూ దానినే అనుసరించాలి. ప్రపంచంలోను ఇరిషియాలోను స్వాతంత్ర్య పునర్నిర్మాణాలు జరగడానికి తగినట్లు మనమంతా నడుచుకోవాలి. కాంగ్రెసువారిలో యెవరైనా యీతీర్మానాన్ని అతిక్రమించి పనిచేసేయెడల విధేయతకు భంగం కలుగుతుంది. వివాదలు కలుగుతాయి. అయికమత్యానికి విరోధం కలుగుతుంది. కాంగ్రెసు బలం తగ్గిపోతుంది. వ్యక్తులు పనిచేయడంవల్లను దడబిడలుగా మాటలాడడంవల్లను బలం కలగదు. విధేయత, అయికమత్యం వీటివల్లనే బలం కలుగుతుంది" అని భారతకాంగ్రెసు యుద్ధసంఘసభ్యులైన నెహ్రూ, పటేలు, అజదుగార్లు సంతకాలు చేసిన ఒకసర్క్యులరు లేటరును రాష్ట్రీయకాంగ్రెసుసంఘాల కన్నిటికి పంపారు. (ఆ. ప్రె.)

లండనులో పాలసప్లయికి లోటు లేదు

లండను, సెప్టంబరు 15:—

లండనులో పాలు సరిపోవుటలేదని జర్మనీ రేడియోద్వారా ప్రపంచమంతకు తప్పుడుప్రచారం చేయుచున్నారు. దానికి జవాబు మిల్లు మార్కెటింగ బోర్డువారు నేటి పత్రికలలో గావించిన ప్రకటనయందు తెలియగలదు. ప్రతి కుటుంబమునందు ప్రతి ఒకరికిని దినమునకు ఒక పైంటు (అర్ధసేరు) పాలకు తక్కువలేకుండా సేకరించవచ్చునియు, తగినంత సప్లయి గలదనియు తెలుపబడెను. యుద్ధం లేనపుడుగూడ దినమునకు బిక్యవ్యక్తీ అరపైంటే వాడుకచేయుచుండెను.

రష్యా-జపాను యుద్ధవిరామ ఒడంబడిక

జర్మనీయందు సంతసము

రష్యావైఖరిని గురించి అన్యదేశములలో అనుమానములు

ఐరోపాసంగ్రామమున జోక్యము గల్గించుకొనునా?

మంగోలియా సరిహద్దులయందు యుద్ధమును విరమించుకొనుచు, జపాను-రష్యా ప్రభుత్వములు సంధిచేసుకొనెను. ఈ ఉభయ దేశములకును ఇంతవరకు గల వివాదములను పరిష్కరించుకొని నాన్-ఎగ్రెషను ఒడంబడికను గూడ గావించుకొనెద రని తెలియుచున్నది.

ఈ యొడంబడికవలన, ప్రాచ్యమున భయము బలగిన రష్యా ఐరోపా సంగ్రామమున జోక్యము గలిగించుకొనునా యని అన్యదేశీయులయందు చాల అనుమానములు వ్యాపించినవి.

యుద్ధవిరామ ఒడంబడిక కుదిరెను

మాస్కో, సెప్టెంబరు 16:—

మంచుకో సరిహద్దు ప్రాంతములయందు జపానుపను, రష్యాపను కొన్ని వత్సరములుగా అపుడపుడు సాగుచున్న పోరాటముల సందర్భమున, ఉభయపక్షములవారును తాత్కాలికమగు సంధి యొడంబడికను గావించుకొనిరి.

ఈ తాత్కాలిక యొడంబడిక ప్రకారము, సెప్టెంబరు 15 తేదీ 10 గంటలవేళ ఏయే ప్రాంతము ఎవరి స్వాధీనమున నుండెనో, అది వారి స్వాధీనమునందే యుండుకొనవలెను. జపానువారు తమచే ఖైదీలుగ పట్టుకొనబడిన రష్యను సైనికులను రష్యనులను తిరిగి ఇచ్చివేయవలెను. రష్యావారు తమచే పట్టుకొనబడిన జపాను సైనికులను తిరిగి జపానీయులకు ఇచ్చివేయవలెను.

ఉభయపక్షములవారికిని వివాదమునందున్న సరిహద్దులగురించి పరిష్కరించుకొనుటకుగాను సాధ్యమైనంతత్వరలో జపానువారు ఇద్దరు ప్రతినిధులను రష్యావారు ఇద్దరు ప్రతినిధులను నియమింపవలయును.

అంతకుపూర్వపు వార్తలు

మాస్కో, సెప్టెంబరు 16:—

మాస్కోయందలి జపాను రాయబారికిని, రష్యానిదేశాంగమంత్రి యగు మాలటావుగారికిని జరిగిన సంప్రదింపుల ఫలితముగా, మంగోలియా సరిహద్దులయందు ఉభయ సైన్యములను యుద్ధమును వెంటనే తాత్కాలికముగ విరమించుకొనుటకు ఒడంబడిక యేర్పరుచుకొనబడెను.

జర్మనీలో సంతసము

బర్లిను, సెప్టెంబరు 16:—

జపాను—సోవియటు ప్రభుత్వములు, మంగోలియా సరిహద్దు పోరాటమును గురించి గావించుకొనిన ఒడంబడికను, జర్మనుపత్రికలు చాలా సంతసమును వెలిబుచ్చుచు ఆహ్వానించుచున్నవి. ఈ యొడంబడిక ఇంగ్లాండువకు చాలదిసలును కలుగజేయగలదని తెలుపుచున్నవి.

"హంబర్గరు ఫ్రెండెన్ బ్లాట్" పత్రిక ఈవిషయమై వ్యాఖ్యాన మొనర్చుచు ఇరువురుపారునను నున్న ఈ యుభయ రాష్ట్రములును తమలాభనష్టములను సమాలోచన మొనర్చుకొని ఉభయులకును అనుకూలమగు ఒడంబడిక కొనర్చుట కిది అవకాశ మొసగుచున్నదనియు, దీనిని ప్రారంభముగగొని, మిగిలిన వివాదాంశములన్నియును గూడ పరిష్కరించుకొనబడగలవనియు వ్రాయుచున్నది.

చైనాలో దిగులు

చుంకింగు, సెప్టెంబరు 16:—

రష్యా—జపాను సైన్యములకు మంగోలియా సరిహద్దులందు జరుగుచున్న సంగ్రామమును ఏలిపివేయుచు తాత్కాలిక యొడంబడిక గావించుకొనబడెనను వార్త—ఇట్టి రాయబారములు జరుగుచున్న విషయము కొంతకాలముక్రిందటనే దెలిసియున్నను—ఇచట దినలు కలుగజేసెను.

1938 సంవత్సరము ఆగస్టు నెలలో చంగుపుంగువద్ద పోరాటము సాగినపుడు జపాను రష్యాప్రభుత్వములు ఇటులనే ఒడంబడిక గావించుకొని యున్నను, దానికి దరిమిలానుగూడ రష్యావారు యథాపూర్వకముగనే చైనాకు సహాయమొనర్చుచుండిరి. చంగుపుంగు సంధి యొడంబడికవలన రష్యనులు చైనీయుల కొనర్చుచున్న సహాయమున కేమాత్రమును భంగము గలుగలేదు. అటులనే ఇపుడు గావించుకొనబడు యొడంబడికవలననూడ రష్యా చైనాకొనర్చు సహాయమునకు అడ్డుదగుల దని భావించుచున్నారు.

సోవియటులు యుద్ధమునకు వచ్చెదరను భయము తొలగిపోయినయెడల, జపానుచైనాలో ఇపుడు ఇతరదేశీయుల హక్కులగురించి అవలంబించుచున్న విధానమును పూర్తిగ మార్చుకొని విదేశీయుల హక్కుల లాగుకొనుటకు ప్రారంభించు నని భావించుచున్నారు. కాని జపాను ఇటులచేయుటకు అమెరికా సంయుక్త రాష్ట్ర ప్రభుత్వమువారు చైనా మొదలగు దూరప్రాచ్య దేశములం దిపుడు అవలంబించుచున్న తాటస్థ్య భావమునవదలి ఇదివరకుకంటె ఎక్కువ ప్రత్యక్షమగు కార్యవిధానమునకు దిగెదరని తలంచుచున్నారు. (రూటరు)

రష్యావైఖరి దురవగాహముగ నున్నది

లండను, సెప్టెంబరు 16:—

'ప్రస్తుత ఐరోపా మహాసంగ్రామ పరిస్థితులలో రష్యాయొక్క వైఖరి ఇంకను చాల దురవగాహముగ నున్నది' అని రాయిటరు రాజ్యతంత్ర విలేఖరి దెలుపుచున్నాడు. మెండటబర్కి ఇంగ్లాండు అన్యోన్య సహాయపు మైత్రియొడంబడికను గావించుకొనుచు, ఆయొడంబడియందు చేరవలసినదని సోవియటు ప్రభుత్వమునగూడ ఆహ్వానింపగా సోవియటు ప్రభుత్వము అందుకు నిరాకరించెను. దూరప్రాచ్య వ్యవహారములలో తన దృష్టిని శక్తిని అంతను ఉపయోగించి చర్యనైకొనుటకు వీలుంచుకొనుగాను— సోవియటు ప్రభుత్వము యూరపియను వివాదములలో జోక్యము గలిగించుకొనకుండ దూరముగ నుండదలచునున్నదని ఇతరు లనుకొనిరి. కాని అటు తరువాత ప్రపంచ వ్యవహారము లతివేగముగ మారిపోవుటకు ప్రారంభించెను. అందుచే రష్యా ఇపుడు జపానుతో గూడ తాత్కాలికపు సంధిని గావించుకొనుట ఆశ్చర్యకరమగుగాదు. ఈ సంధిని పురస్కరించుకొని ఒకరిపైనొకరు యుద్ధమునకు దిగకుండ నొక యొడంబడికను గావించుకొనెదరని గూడ తలంపవచ్చును. ఇందువలన, సోవియటు ప్రభుత్వము చెనుక తొందరయేదియు లేకుండ, యూరపియను వ్యవహారములలో తన ఇష్టము వచ్చిన వ్యవహార విధానము నవలంబించుటకు అవకాశముండును. ఈ యవకాశమును సోవియటు ప్రభుత్వము యెటుల నుపయోగించుకొనెదరన్న విషయము గొప్ప సమస్యగ నున్నది.

ఇటీవల "ప్రవాద" పత్రిక యందలి వ్రాతలను జూడగా సోవియటులు, పోలండులో కొంత భాగమును తీసుకొనదలచినటుల గన్పించుచున్నది. పోలండునందు తాము గోరు భాగములలో 100 లక్షల వైటు రష్యనులు, యుక్రేనియనులు గలరని ఆ పత్రిక వ్రాసెను. ఈ సందర్భమున రెండు పద్ధతులు సాధ్యము గావచ్చును (1) పోలండును విభజించుకొనువిషయమై ఇదివరకే సోవియటుప్రభుత్వము జర్మనీతో యొడంబడిక గావించుకొని యుండవచ్చును. (2) జర్మనుల విజయవేగమును గాంచి భయపడి, సోవియటు ప్రభుత్వమువారు తాము గోరుచున్న ప్రాంతములను ఆక్రమించుకొనుటకు అవసరముగుచో యుద్ధమునకు సిద్ధముగ నుండుటకుగూడ నిశ్చయించుకొని యున్నారని భావించుటకుగూడ అవకాశముగలదు. సోవియటు ప్రభుత్వమువారు 40 లక్షల సైన్యములను సిద్ధమొనర్చుకొని యుండుట, పైరెండు పద్ధతులలో దేనికైననుగూడ అనుగుణముగానే యున్నది. అందుచే, అన్ని పరిస్థితులకునుగూడ రష్యా సర్వసంసిద్ధముగ నుండుటకు జాగ్రత్తపడుచున్నదని భావింపవచ్చును. రష్యా వైఖరినిగురించి ఇతర దేశములెంత అంగీకారస్థితియందున్నవో జర్మనీ కూడ అంత గురవగాహన స్థితియందే యున్నటుల గన్పించుచున్నది.

సోవియటు-జపాను తాత్కాలిక యుద్ధవిరామ యొడంబడికవలన, జపానువారికి చైనా యుద్ధమును త్వరితముగ జయప్రదముగ ముగింపు చేసుకొనుటకు తమ శక్తినంతను వినియోగించుకొనవచ్చును. కాని జపానువారీ యుద్ధవిరామ యొడంబడికను నమ్ముకొని, రష్యాసరిహద్దులందు కేంద్రీకరించియుంచిన 3 లక్షల జపాను సైన్యమును సరిహద్దులనుండి చైనాలోనికి మరల్చుకొనసాహసించెదరా యనునది చాల కఠినసమస్య. ఎంతకాలమునుండి ఉభయదేశములకును గల అనుమానములు ఒక్కరాత్రిలో పూర్తిగ తొలగిపోగలదని చెప్పుట దుస్సాధ్యము. అయితే, రష్యా జర్మను ఒడంబడికనుగురించి గూడ ఇటులనే చెప్పవచ్చును. వారికిగల చిరకాలాగతముగ నున్న ద్వేషానుమానము లింతకంటె అధికమైనవి.

అంటే, సోవియటు-జపాను యుద్ధవిరామ యొడంబడికవలన, వ్యవహారపరిస్థితులు స్పష్టముగా లేదు. దీనివలన వ్యవహారములలో అనుమానాస్పదమగు మరియొకవిషయము ప్రవేశించి, పరిస్థితుల మరింత సందిగ్ధ మొనర్చెను.

ఇతర దేశములలో దిగ్భ్రమ

బ్రుసెల్సు, సెప్టెంబరు 16:—

ఇచ్చటకువచ్చిన వార్తల జూడగా, రోపా ఐరోపా మహాసంగ్రామమునందు సోవియటు ప్రభుత్వము అవలంబించు వైఖరి, ఇతర దేశములందలి ప్రజల కెంత అగమ్య గోచరముగ నున్నదో బర్లినునందలి తటస్థదేశీయాధికారులకు గూడ అంత దురవగాహముగనే యున్నది.

జర్మను అధికారులు, రష్యా జర్మను సంబంధములు హిట్లరుగారి ఉపన్యాసమున సూచింపబడిన విధముగనే అన్యోన్యముగ నుండునని తెలుపుచున్నారు. ఇటీవల జర్మనీకిని, సోవియటు ప్రభుత్వమునకును సాగుచున్న సంప్రదింపుల స్వభావమును గురించి జర్మను అధికారు లేమాత్రమును చూచాయగనైన పైకి తెలియనిచ్చుట లేదు. కాని అనధికారుల అభిప్రాయము ప్రకారము!— యూరులు యెడల రష్యా అవలంబించుచున్న విధానము చాల ముఖ్యమైనది. లిట్వినావుగారి నధికారమునుండి తొలగించుటతోబాటు సోవియటు ప్రభుత్వమువారు యూరులనందరనుగూడ వెడలగొట్టుటకు ప్రారంభించినచో రష్యా యొక్క విధానము జర్మనీ విధానమునకు చాల సన్నిహితముగనుండెడిదని అనధికార రాజకీయ ప్రముఖులు దెలుపుచున్నారు. (రూటరు)

రష్యా జర్మనీలు పోలండును పంచుకొనునా?

లండన్, సెప్టెంబరు 16:—

రష్యా పత్రికలలో, పోలండుపై ఆకస్మికముగ సాగింపబడిన ప్రతికూల ప్రచారము ఆందోళనకరముగ నున్నది.

పోలండులో రష్యను ప్రజలు బాధింపబడుచున్నారని యు, పోలిషు విమానములు రష్యాపై కెగిరివచ్చుచు రష్యను తాటస్థ్యమును భంగపరచుచున్నవనియు రష్యనుపత్రికలందు ప్రకటింపబడుచున్న ఆరోపణల జూడగా, రష్యావారుగూడ పోలండుపైకి వచ్చునటుల అనుమానము గలుగుచున్నది. రష్యనులు పోలండులో, పైటు రష్యాప్రాంతమును పోలిషు యుక్రేనియాను 'కర్జనులైను' వరకును ఆక్రమించెదరని అనుకొనుచున్నారు. రష్యాపను జర్మనీకిని ఒకేసరిహద్దు ఏర్పడకుండ, రెంటికిని మధ్యగ, ఉభయ దేశముల రక్షణక్రింద—లుథేనియాతో కలిపి ఒక చిన్న స్వతంత్రరాష్ట్రము పాడుచునను ఏర్పరుచుకొనబడవచ్చును.

పైవిధముగ జరిగినయెడల నికరుమేనియా, హంగరీలు రెండునుగూడ నాజీలకు లొంగిపోవలసినదే. బాల్టికుదేశములు రష్యా యొక్క పలుకుబడిక్రింద నుంచుకొనబడును.

రష్యాసైన్యములును, జర్మను సైన్యములును పోలండును పూర్తిగ ఆక్రమించినపిదప హిట్లరు తిరిగి మిత్రమండలికి శాంతిసందేశమును పంపునని యు, మనులోనీ యెంతచెప్పిననుగూడ వినక హిట్లరు, పోలండులో రష్యా ఆక్రమించిన భాగము తప్ప మిగిలిన ప్రదేశమంతయు జర్మనీక్రిందకు రావలెనని పట్టుపట్టుననియు కోపెనుహేగను నుండి న్యూస్ క్రానికలు విలేఖరి వ్రాయుచున్నాడు.

గ్రంథపరిచయము

శ్రీమృగీస్తోత్రం

గ్రంథకర్త పుల్లెల సుబ్రహ్మణ్యకవిగారు
శ్రీరామకృష్ణ హరిజన సేవాసంఘము,
బొరువా, విశాఖపట్నంజిల్లా

ఇది ప్రతిదినము ప్రార్థన చేయడానికి తగిన చక్కని పద్యాలతో కూడిన భక్తిరస గ్రంథం. ఒకలేడి ఆపత్కాలంలో భగవంతుని ప్రార్థించినట్లు ఉత్కృష్టభాగవతంలో ఉంది. ఇది ఆంధ్రభాగవతంలో లేదు. దీనిని సుబ్రహ్మణ్యకవి గారు పద్యాలుగా తెలుగులో వ్రాశారు. వీరిని సుబ్బారావు అని కూడా పిలుస్తారు. స్వగ్రామం ఇచ్ఛాపురం. అధ్యాత్మరామాయణము అని మొదట 4 కాండములను వీరు పాటలుగా వ్రాశారు. ఒక అణా తపాలబిళ్లను పంపినవారికి అధ్యాత్మరామాయణ పాటల గ్రంథమును ఉచితముగా పంపుతారు. మృగీస్తోత్రం వెల రెండు అణాలు. ఇది గజేంద్ర మోక్షమువలెనే వున్నది. గజేంద్రుడు భగవంతుని స్తుతించినట్లు యీ లేడి భగవంతుని స్తోత్రం వేసింది. బొరువలో శ్రీరామకృష్ణ హరిజనసేవా కాంగ్రెసుసంఘాల కార్యదర్శి మూర్తింటి సుబ్బారావు వేంకటజగన్నాథ సత్యనారాయణమూర్తిగారు దీనిని అచ్చువేయించారు. ఈగ్రంథం వారి వద్ద దొరుకుతుంది. దీనిలో 80 పేజీలున్నాయి; 90 పద్యాలున్నాయి.

నాడు—నేడు అనే నవల

గ్రంథకర్త-ఏ. అడయింకో
అనువాదకుడు రామమోహన్

తూర్పు గోదావరిజిల్లా అంబాజీపేట సమీపం ముంగండలో విశ్వసాహిత్యమాలవారు దీనిని 14 వ గ్రంథంగ ప్రకటించారు. ఇది సోషలిజంకు సంబంధించిన నవల. దీనిలో అడయింకోపటం వున్నది. దీనివెల. 1-4-0 దీనిలో 440 పేజీలున్నాయి. ఇది వాడుకభాషలో వ్రాయబడింది. దీనిలో 44 ప్రకరణాలున్నాయి.

జ్ఞానప్రియ
కొత్త తెలుగు మాసపత్రిక

సంపాదకులు-
శ్రీ తత్వానందస్వాములవారు

గుంటూరుజిల్లా కొల్లూరునుంచి 1939 ఆగస్టు నెలలో వెలువడిన జ్ఞానప్రియ అనే కొత్త తెలుగు మాసపత్రిక మొదటి సంపుటం మొదటి సంచిక మాకు చేరింది. సాలు చందా రెండు రూపాయలు. విడిసంచిక పూడణాలు మేనేజరు ఆఫీసు కొల్లూరు గుంటూరుజిల్లా. సంపాదకుని ఆఫీసు తేళాలివద్ద గూడపల్లి, నడింపల్లి పోస్టు, గుంటూరుజిల్లా దీనిలో 28 పేజీలు 7 వ్యాసాలూ వున్నాయి.

అమెరికనులు రష్యానుండి వెడలిరావలెను

వాషింగటను, సెప్టెంబరు 16:—

మాస్కోయందలి, అమెరికా సంయుక్తరాష్ట్ర ప్రభుత్వ రాయబారి కార్యాలయమువారు, రష్యాయందుగల అమెరికను లందరను వెంటనే రష్యానుండి వెడలిపోవలసినదని హెచ్చరించుట నిజమేనని ఇచట అధికారులు గ్రహింపగలుగుచున్నారు. సంగ్రామాపాయము గన్పించినపుడు అవలంబించవలసిన నిబంధనల ననుసరించి రాయబారి కార్యాలయమువారు వ్యవహరించును, అమెరికా పౌరులను పై విధముగ హెచ్చరించిరని దెలియుచున్నది. (రూటరు)

గవర్నమెంటు టెక్నాలజీ స్కూలు విద్యార్థులసంఘం

ప్రధాని గౌ॥ సి. రాజగోపాలాచారియార్ గారు పైసంఘముయొక్క ప్రారంభోపన్యాసం రేపు 18వ తేదీ సాయం. 5-45 గం. స్కూలు హాలులో నొసగెదరు.

(1 పేజి తరువాయి)

నాలకంటె ఫ్రెంచి బ్రిటిషువిమానములు చాలా ప్రశస్తమైనవి. జర్మను లీతరపరకును పెద్ద ఫిరంగులను కాల్చుచు ఫ్రెంచివారిని నిరోధించుచున్నారు. కాని ఫ్రెంచివారి ఫిరంగిమోటార్లు (టాంకులు) నిర్లక్ష్యంగా ముందుకు సాగగలవు.

పోలిషురంగంనుండి వచ్చినవార్తలను పరిశీలిస్తే జర్మనులు దర్పంగా డాబుగా ఏమేమో పట్టణాలను వశపరచుకొన్నామని పైకి చెప్పుకొనుచున్నారేగాని అదంతా నిజమైనవిజయం కాదు. ఎందుచేతనంటే, జర్మనుల మోటారు శకటసైనికశ్రేణి ఆయాపట్టణములకు చొరబడుచున్నదేగాని వెనుకనుండి రావలసిన జర్మనుసైటాలములు మాత్రము జయించినప్రాంతాలకు వచ్చి ఇంకను చేరలేదు. వెనుకనుండి రావలసిన పటాలములున్ను ముందుకు సాగిన పటాలములకు చేరవలసిన వస్తుసామగ్రులున్ను ముఖ్యంగా పెట్రోలున్ను చేరకుండా పోలిషుసైనికులు అడ్డగించి చాటుమాటు యుద్ధమును అతి నేర్పుగా చేయుచున్నారు.

ప్యారిస్, సెప్టెంబరు 1 :—

సార్బ్రూకెనకు దక్షిణంగా జర్మనుల ఫిరంగులు గతరాత్రి యెక్కువగా కాల్చబడెను. మోసెల్లీకి తూర్పుగా ఫ్రెంచిసేనలు ముందుకు సాగెను "నీడి"అను కొండలో యకు దినువగానున్నప్రాంతంలో జర్మనులు ఎదురించుటకు వచ్చిరి. కాని వెనుకకు తరిమివేయబడిరి.

ప్యారిసు, సెప్టెంబరు 16:—

సార్నదియొక్క దక్షిణతీరమందు జర్మనుల దుర్గములు కలవు. ఈ దుర్గములకొరకై గట్టిపోరాటము జరుగుచున్నది. నీడ్ నదికిని, వాడంటు అరణ్యమునకును మధ్యనున్న పీఠభూమివద్ద జర్మను సేనలు ఫ్రెంచిసేనలమీదపడవచ్చి పోరాడసాగెను. నీడ్ నదీ ప్రాంతములో దిగువభాగంలో నీడ్ నదియొక్క కుడియొడ్డున ఆనగా, ఆనది బూడోమునిస్లీ మీదుగా, మియాండర్సుమీదుగా పంపులు తిరిగిపోవుచున్నట్టి ఎత్తయిన పీఠభూమిమీదనున్నచిట్ట తవులలో పోరాటం జరుగుచున్నది. ఈ నదికి ఆవలిమొడ్డున అసలు సీగ్రీడులయిను (జర్మనుల అశ్వేవ్యనుర్గనుశ్రేణి) కలదు. కనుక యీ పీఠభూమియొక్క అంచుకు ఫ్రెంచిసేనలురాకుండా తరిమివేయవలసిన ఆవశ్యకత జర్మనులకు కలదు. ఇందుకొరకై చాలా పెద్ద జర్మనుసేనలు పంపబడెను. కాని అవి యన్నియును వెనుకకుతరుమగొట్టివేయబడెను.

జర్మనుసేనలు ఎక్కువగా పంపబడుచున్నవి. కొన్నిచోట్ల జర్మనులు వెనుకకు మరలి పోవుచు తమ సొంతగ్రామాలనే నాశనంచేసికొని పోయిరి. (రూటరు.)

కడపటివార్తలు

టర్కీ-సోవియటు మైత్రి

అంకారా, సెప్టెంబరు 17:—

టర్కీ విదేశాంగమంత్రి సారాగా జగ్లూగారిని సోవియటు ప్రభుత్వంవారు సాధ్యమైనంత త్వరలో మాస్కోకురావలసినదిగా పిలువనంపిరి. టర్కీ సోవియటు మైత్రిని దృఢపరుచుకోటానికి రష్యాతో టర్కీ కొత్త ఒడంబడిక చేసుకొనునని పెద్దనమ్మకంగా ఉన్నది. (రూటరు)

నాగార్జునకొండ బౌద్ధశిల్పములు, ప్రదర్శనశాల

బౌద్ధయుగములో బుద్ధఘోషాచార్యులు తరువాత మహాయాన బౌద్ధమతములో పేరుగాంచిన మహాయాన పరంపర స్థాపించిన నాగార్జునుడు గుంటూరుజిల్లా మాచర్లకు సమీపములో కృష్ణవేణీనది సమీపమున విహారములను కొన్నిటి కట్టించియున్నారు. వానిని (Archaelogical Department) వారు కనుగొని అక్కడ లభించిన శిల్పములను ప్రదర్శించుటకుగాను ఆ విహారములకద్దనే ఒక ప్రదర్శనశాల కట్టించుచున్నారు. ఈ ప్రదర్శనశాల ఇండియా గవర్నమెంటువారి ఖర్చుమీద కట్టబడుచున్నది. ఇటులనే హరప్ప, మహంజదారో ప్రదేశములలో కూడా ఇండియా గవర్నమెంటువారే కట్టించుచున్నారు. వీనిని స్థానికప్రదర్శనశాలలందురు. అనగా ఏస్థలమందు Archaelogical Finds దొరుకునో ఆ స్థలముగ్గరనే అక్కడ దొరికిన శిల్పాదులను భద్రపరచి విద్యార్థులకును పరిశోధనలకును ఇతరదేశములనుండి చూచుటకు వచ్చు శాస్త్రజ్ఞులకు చూచుటకు అవకాశము కలుగజేయబడుచున్నది.

ఇంతియకాక ఇండియా గవర్నమెంటువారు కలకత్తా, ఢిల్లీ పట్టణములలో అక్కడక్కడ దొరకిన (Archaelogical Finds) తీసుకొని వచ్చి భద్రపరచి జనసామాన్యమునకు, శాస్త్రజ్ఞులకు, పరిశోధనలకు అందుబాటులో యుంచుదురు. ఇట్టి వస్తుప్రదర్శనశాలలు 3 లేక 4 ప్రదేశములలో మాత్రము ఉన్నవి. మిగతా పట్టణములలో (Musuems) వస్తుప్రదర్శనశాల లన్నియును 'Provincial' గవర్నమెంటువారిచే వారి ఖర్చుమీదనే నడుపబడుచున్నది.

ఈ సంవత్సరములో ఇండియాగవర్నమెంటువారి Archaelogical excavations పనులను విమర్శించు స్థానిక Musuems వలన లాభము లేదనియు Archaelogical పరిశోధనలు ఎక్కువ విరివిగను క్రమముగ జరుపబడుట లేదనియు ఇంగ్లండులో (Archaelogical Department)కు చెందిన Dr. Woolley గారు చెప్పియున్నారు. అందువలన ప్రస్తుతము స్థానిక వస్తుప్రదర్శనశాలగ నిర్మింపబడుచున్న నాగార్జునకొండప్రదర్శనశాల పూర్తికాకపోవచ్చును. ఇందులసతోడు బయోపాదేశములో విషమపరిస్థితు లేర్పడినవి. ఇండియాగవర్నమెంటువారు యీ స్థానికశాలను నేర్పరచక యుండవచ్చును.

ఇతియుకాక, నాగార్జునకొండవద్దకు వెళ్లుట కూడ కష్టము. Provincial గవర్నమెంటువారు అంతవరకు రోడ్డువేసెను అ ప్రదేశము ఒకనూలు నుండుటచేత వెళ్లుటకు కష్టము.

ఇట్టి సంకీర్ణములలో అక్కడక్కడ దొరికిన శిల్పాదులను ఆంధ్రదేశములో నొక కేంద్రస్థలములో ప్రదర్శనశాల నిర్మించి భద్రపరుచుట ముఖ్యావసరము. బెజవాడ ఆంధ్రదేశమునకు కేంద్రస్థానమనియు రైళ్లకు కూడలి అనియు అందరికి తెలిసిన విషయములు. బెజవాడలో Musuem నిర్మించబడి పూర్తిగ ప్రదర్శింపదగినవస్తువులు లేక ఖాళీగనున్నది. వేరు ఉపయోగములేక TeaParty లకున్ను, జిల్లాబోర్డు సభలకున్ను, యుపయోగపడుచున్నది. ఈ భవంతిచుట్టును విస్తీర్ణమయిన ఖాళీస్థల మున్నది. ఇట్టిప్రదేశములో భవంతిలోనున్నూ అది చాలక అవసరమైనచో ఆ భవంతికి తోడు వేరొకదానిని నిర్మించి నాగార్జున విహారములలో శిల్పాదులను భద్రపరచిన యెడల ఆంధ్రులకున్ను, ఆంధ్రేతరులకున్ను వానిని యుపయోగించుకొనుటకెక్కువ అవకాశముండును. ఆంధ్రదేశమునుండి ఇతరచోటుకు తీసుకొనివెళ్లినచో ఆంధ్రులకును వారి దేశచరిత్రపరిశోధనలకును చాలా నష్టము సంభవించును.

పూర్వదేశచరిత్రలను రాళ్లలోను శిల్పాదులలోను వ్రాయబడింది. పూర్వపు నాగరికత తెలుసుకొనవలెనన్న ఆ శిల్పాదులను పరిశీలించి శిల్పకౌశల మనోదృష్టిని గ్రహించవలెను.

ఇండియా గవర్నమెంటువారు ఏ నిమిషమందైనను యీనాగార్జునశిల్పములను ఆంధ్రావని దాటించగలరు. ఇండియా గవర్నమెంటువారు అట్లుచేయక పూర్వమే ఆంధ్రులు మేల్కాంచి Provincial గవర్నమెంటువారిని ప్రోత్సహించి యీ శిల్పాదులను, ఆంధ్రదేశ కేంద్రస్థానమైన బెజవాడలో భద్రపర్చునటుల ఆంధ్రులు అవసరమైన ఆందోళన చేయవలసియున్నది.

ఇదివరకు గుంటూరువద్ద నున్న అమరావతి శిల్పములలో అందమైనవి, ప్రాముఖ్యమైనవి, ఆంధ్రదేశములో భద్రపరచియుంచలేరు. వానిని ఆంధ్రులు చూడవలసినచో లండను, కలకత్తా, చెన్నపట్టణం పోవలయును. ఇప్పటికైన ఆంధ్రులు యీ నాగార్జునశిల్పము లైన ఆంధ్రావని దాటకుండ ప్రయత్నించుట ఆంధ్రులకర్తవ్యము అయియున్నది. ఇతర పట్టణములకు వీని తీసుకొనివెళ్లి భద్రపరచిన తరువాత తిరిగి ఆంధ్రరాష్ట్రమువచ్చినను రాగలదు తత్లంచుట కేవలము భ్రమ.

తుమ్మలపల్లి జగన్నాథరావు

హిందూ-ముస్లిము సభ్యత

సర్ సఫ్రూగారిని పరిష్కర్తగ నియమించవలెను

సర్ షఫతు అహమ్మదుగారి విన్నపము

అలహాబాదు, సెప్టెంబరు 13:— సర్ షఫతు అహమ్మదు ఖానుగారు వైస్రాయిగారి ప్రకటనను కొనియాడుచు, ఇండియాలోని ప్రజలందరు బ్రిటిషువారికి యీ అవసర సమయమున తోడ్పడవలెనని కోరుచు దీర్ఘ ప్రకటన గావించిరి.

"హిందూ ముస్లిము తగవులు, షియా-సున్నీ వివాదము, కొలుచుట్టం వివాదములు అన్నియు యుద్ధసమయమున మరచిపోయి, అందరు తాము హిందువులు, ముస్లిములు, క్రైస్తవులను విషయము మరచి భారతీయులమని తలంచి యుద్ధంలో పాల్గొనవలెను.

"ఫెడరేషను గూర్చిన యేర్పాటులు ప్రస్తుతం నిలిపివేసితి మని వైస్రాయిగారు చెబుతుట ఎంతయు యుక్తియుక్తముగ నున్నది. యుద్ధం జరిగే కాలంలో వివిధ సంఘముల మధ్య అన్యోన్యత కుదిరి, అనుమానాలు తొలగినచో ఇంతకన్న అనుకూలమగు ఫెడరలు విధానము యుద్ధానంతరము లభించు ననుటకు సందియములేదు. వివిధ సంఘ సామరస్యమునకు ప్రయత్నించవలెను. సర్ తేజ బహాదూరు సప్రూగారిని హిందువులకు మహమ్మదీయులకు మధ్యవర్తిగ నుండగోరుట మంచిది. ఈ కార్యమునకు తగినంత ఆరోగ్యం వారి కుందో లేదో కాని, యింతు కొరకైన మితవాదులను హిందువులు మహమ్మదీయులును శ్రద్ధగ పనిచేయవలెను. బ్రిటిషువారికి సహాయం చేయుటకు ముస్లిములు తప్పక తోడ్పడెదరని నమ్ముచున్నా"నని. (అ. ప్రె.)

పంజాబు భూమిశిస్తు

వివారణసంఘంవారి నివేదిక

సొంతవ్యవసాయం గలవారికి సౌకర్యాలు

లాహోరు, సెప్టెంబరు 15:— సొంత వ్యవసాయంగల రయితులకు ప్రత్యక్షంగాను పరోక్షంగాను సహాయంచేసే ముఖ్యమగు శిఫార్సులెన్నో పంజాబు భూమిశిస్తువిచారణ సంఘమువారి నివేదికయందు గలవు. ప్రభుత్వంవారా నివేదికను ప్రకటించిరి.

స్వయంగా వ్యవసాయంచేసుకొను రయితులకు తాత్కాలికంగా కొంతపన్ను తగ్గించి, పెద్ద భూస్వాములకు నూటికి 64 నుండి 25 వరకు పెంచిరి. చిన్న వ్యవసాయదారులకు సౌకర్యములకై వెచ్చించుటకు ప్రతీయేడు 10 లక్షలు ప్రత్యేకించబడెను. అది క్రమేణ రూ 25 లక్షలకు హెచ్చించబడును. ఈ విధంగా 25 సంవత్సరాలలో 5 కోట్లు వెచ్చింపబడును.

ఈ శిఫార్సులన్నియు బాగుగ ఆలోచించి పిమ్మట, మితవ్యయసంఘనివేదికగూడ అమలు జరుపుటగూర్చి ఆలోచింపబడునని పంజాబుప్రభుత్వంవా రనిరి. నివేదిక ప్రభుత్వంవారికి 1938 డిశంబరులో చేరింది. అప్పటినుండి మంత్రులును, నిపుణులును ఆలోచించుచుండిరి. చిన్నవ్యవసాయదారులకు సహాయం గూర్చిన శిఫార్సులు అమలుజరుపుటకు, మరికొన్ని ఉపసంఘముల నివేదికలకై నేచియుండవలెను. శాసనసభ్యులకు వ్యవధి యెక్కువగుటకై నివేదిక ముందుగ ప్రకటింపబడినదని ప్రభుత్వంవారు దలిపిరి. (అ.ప్రె.)

ధరలకంట్రోలు

జోధపూరు ప్రభుత్వచర్య

(అ. ప్రె. స్పె.)

జోధపూరు, సెప్టెంబరు 14:— యుద్ధం వచ్చినతర్వాత ధరలు అమితంగా పెంచబడినవి. అందువల్ల ఇండియారక్షణ ఆర్డినెన్సుక్రింద రూల్సును అమలుజరిపి, ప్రభుత్వంవారి స్వప్రమయిన అనుమతి లేకుండా ఎవరును సెప్టెంబరు 1 వ నాటి ధరలలో నూటికి 10 కి పైగా హెచ్చించగూడదని ఉత్తరువుచేస్తూ జోధపూరుప్రభుత్వపు అసాధారణగెజెటు ప్రకటింపబడినది. ఉత్తరువుల నుల్లంఘించినవారు మూడు సంవత్సరముల ఖయిదు జుల్మానాకు గూడా పాత్రులగుదురు.

న్యూఢిల్లీలో నైజాంగారి మహాలు

కేంద్రప్రభుత్వానికి అర్పణ

సిమ్లా, సెప్టెంబరు 14:— న్యూఢిల్లీలోనున్న ఏడు మహాలును కేంద్రప్రభుత్వానికి హైదరాబాదు నైజాంగారు వాడుకకు ఇచ్చివారని అధికారి విడుదల చేసిన ప్రెస్సునోటు తెలుపుచున్నది. వచ్చే శీతకాలంలో, అక్కడ కొన్ని ఇండియాప్రభుత్వ కార్యాలయములు ఉంచబడును. (అ. ప్రె.)

జాంపాహెబుగారు సిమ్లా చేరుట

సిమ్లా, సెప్టెంబరు 14:— నరేంద్రమండలి చాన్సిలరు జాంపాహెబుగారు ఇవాళ సిమ్లా చేరిరి. (అ. ప్రె.)

విమానదళవలంటీర్ల రిజర్వు

బిల్లుఅసెంబ్లీలో ప్రవేశపెట్టబడును

సిమ్లా, సెప్టెంబరు 14:— 1939 సం॥పు భారతీయ విమానదళవలంటీరు రిజర్వుక్రమశిక్షణ ఆర్డినెన్సును బిల్లురూపంగా త్వరలో అసెంబ్లీలో ప్రవేశపెడతారని తెలుస్తున్నది. అందులోని నిబంధనలు భారతీయ నౌకాదళ వలంటీరు రిజర్వుక్రమశిక్షణ చట్టంయొక్క నిబంధలమాదిరిగనే ఉండును. ఇండియా ప్రభుత్వంవారు ఫ్లయింగుక్లబ్బులతో సన్నిహిత సంబంధం పెట్టుకొని యున్నారు. వారివద్దనుండి తరిబీదు అయిన పైలట్టుపట్టి తెప్పించుకొనియున్నారు. ఫ్లయింగుక్లబ్బులో ఉండేవోట అప్పుడే దీనియేర్పాట్లు జరుగుచున్నవి. ఈదళములో భారతీయులు మాత్రమే ఉందురు. కాని తొలిఘట్టములలో భారతీయేతరఫిట్టరు, ఇంజను సిబ్బందిని చేర్చుకొనవలసి వచ్చును.

కేంద్ర ప్రభుత్వాధికారములు

క్రింది ఉద్యోగస్థుల కిచ్చుట

(అ. ప్రె. స్పెషలు)

సిమ్లా, సెప్టెంబరు 14:— అసాధారణ ఇండియా గెజెటులలో మూడు ప్రకటనలు చేయబడినవి.

మొదటిదానిలో, బ్రిటిషు బెలూచిస్థానులో 1939 వి చేరియలు ఉత్తరువు క్రింద కేంద్రప్రభుత్వపు కార్యములన్నీ చీఫు కమిషనరు చేయుటకునూ, పంజాబు ముఖ్యాధికారులలో ఆ కార్యములను పంజాబులోని గవర్నరు- జనరలయొక్క యేజెంటు చేయుటకునూ, సరిహద్దురాష్ట్ర ముఖ్యభాగములలో ఆ రాష్ట్రంలోని గవర్నరు- జెనరలయొక్క యేజెంటు చేయుటకునూ, ఆసాం ముఖ్యభాగములలో ఆ రాష్ట్రంలోని గవర్నరు- జెనరలయొక్క ఏజెంటు చేయుటకును, డారెలు, టాంగీసు ముఖ్యభాగములలో జిజ్జిటులో పొలిటికలు ఏజెంటు చేయుటకును అధికారము ఇవ్వబడినది.

రెండవ ప్రకటనలో, జిజ్జిటు సబ్‌డివిజనులోని పొలిటికలు ఏజెంటు ఆ సబ్ డివిజనులో రాజప్రతినిధియొక్క విధులు నిర్వర్తించుటకు అధికార మియ్యబడినది.

మూడవ ప్రకటనలో, బ్రిటిషుగారు సబ్‌డివిజను పరిహద్దులలో ఇండియా రక్షణ ఆర్డినెన్సు క్రింద కేంద్రప్రభుత్వ అధికారాలు, విధులు నిర్వర్తించడానికి లక్ష్మీపూరుజిల్లా డిస్ట్రిక్టుమజిస్ట్రేటుకు అధికారం ఇవ్వబడినది. డిస్ట్రిక్టుమజిస్ట్రేటు అనుమతి లేకుండా, ఈ క్రింది వారు బ్రిటిషుగారు సబ్‌డివిజనులో ఉండగూడదని కూడా ఇండియా రక్షణరూల్సుక్రింద ప్రకటింపబడినది. మహమ్మద్ అహమ్మద్‌ఖాదరి, సాధుసింను, మహమ్మదువక్షీ, అబ్దుల్‌కరీమునూర చక్రవర్తి, జగన్నాథు ఉపాధ్యాయ, సయ్యదు అబ్దుర్రహీమేను, మహమ్మదుసిద్దికు, అమర్నాథుటిబారిగార్లు.

విమానదళ ఆర్డినాన్సు

సింలా, సెప్టెంబరు 14:— భారతీయ విమానదళ వలంటీరు రిజర్వు (క్రమశిక్షణ) ఆర్డినాన్సు సెప్టెంబరు 16 నుండి అమలులోనికి వస్తుందని అసాధారణ ఇండియా గెజెటులో ప్రకటింపబడినది. (అ. ప్రె.)

యుద్ధఖర్చుకుగాను 5 లక్షల విరాళము

మోర్వీమహారాజుగారి ఔదార్యము

(అ. ప్రె. స్పెషల్.)

రాజకోటు, సెప్టెంబరు 14:— యుద్ధఖర్చుకుగాను అయిదులక్షల రూపాయల విరాళమిస్తున్నామని మోర్వీమహారాజుగారు బహిరంగసభలో ప్రకటించారు. బ్రిటిషు ప్రభుత్వానికి సహాయంగా ప్రతివారు తమ శక్తికొద్దీ ఇవ్వవలసినది విధియని తమ పౌరులకు మహారాజుగారు విజ్ఞప్తిచేసారు.

తాము ప్రకటించిన విరాళము ప్రభుత్వ కోశమునుండి కాబట్టి, అందుకు ప్రజల సమ్మతి పొందుట అవసరమని మహారాజుగారు పల్కిరి.

కరాచిలో రక్షింపబడిన ప్రదేశాలు

కరాచి, సెప్టెంబరు 12:— మనోరాలోని మిలిటరీరేవు గోదాము దక్షిణంగా, పడమటగా ఉన్న ప్రదేశముంతా, (హిందూ దేవాలయం, సోర్టుస్ట్రీటు పనివారల లైనులు మినహాయించి) రక్షింపబడిన ప్రదేశాలుగా గవర్నరుగారు ప్రకటించారు. ఆస్థలంలోనికి అధికారం లేనివారు వెళ్లితే, మూడుసంవత్సరముల ఖయిదు వరకు శిక్షకు పాత్రులవుతారు. (అ. ప్రె.)

యుద్ధంలో గాయపడినవారికి మోటారు అంబులెన్సు

రాంపూరు రాజదంపతుల విరాళము

(అ. ప్రె. స్పెషలు.)

రాంపూరు, సెప్టెంబరు 14:— యుద్ధంలో గాయపడిన వారి ఉపయోగార్థము పెద్ద లక్షరూపాయల ఖరీదైన మోటారు అంబులెన్సును రాంపూరు నవాబు, బేగంగార్లు దానమొనర్చినారు.

ఎగుమతివ్యాపారము: స్టీమరుకంపెనీల చర్య

వైస్రాయికి ఫిర్యాదు

(అ. ప్రె. స్పెషలు)

బొంబాయి, సెప్టెంబరు 14:— యుద్ధం వచ్చినందువల్ల కొన్ని స్టీమరుకంపెనీలు స్టీమర్ల కాంట్రాక్టులను కొట్టివేస్తూ వ్యాపారస్థులకు తెలిపారని ఇండియా ప్రభుత్వవాణిజ్యశాఖవారిదృష్టికి తెస్తూ, భారతవాణిజ్యమండలి కమిటీవారు ఒకతంతి నంపినారు. స్టీమరు కంపెనీలు ఇలా చేయడం ఎగుమతివ్యాపారాన్ని తారుమారుచేసి, ఎగుమతివ్యాపారస్థులను ఆందోళన పెట్టినదనిన్నీ తంతిలో తెలుపబడినది. యుద్ధం జయప్రదంగా సాగించడానికి ఎగుమతివ్యాపారం జరుగుచుండుట ప్రాణావసరమని కమిటీవారు చూపించి, ఈ సందర్భంలో ఇండియా ప్రభుత్వంవారు తమ పలుకుబడిని వినియోగించవలసిందని కోరుచున్నారు.

ఇండియన్ టెరిటోరియల్ సైన్యము

మామూలు సైన్యస్థానమున నుంచబడుట

సిమ్లా, సెప్టెంబరు 14:— సెప్టెంబరు 4 నుండి ఇండియను టెరిటోరియల్ సైన్యముతో చేర్చబడిన 13 పటాలములు అప్పుడప్పుడు విదేశాలకు వెళ్లిన మామూలు సైన్యస్థానం తీసుకొనునని తెలుస్తున్నది. శాంతి కాలంలో, ఇండియను టెరిటోరియల్ సైన్యము సంవత్సరములో రెండుమాసాలు మాత్రం ఉండగలదు. ఆ తర్వాత, ఆ సైనికులు తమ గ్రామాలకు వెళతారు. ఈ సైన్యంలోని నాలుగుపటాలాలు ఇంకా పిలువబడలేదు. అవి 14 కూర్గు, 12, 13 మద్రాసు, 11/19 హైదరాబాదు పటాలములు.

విమానప్రయాణికులకు హెచ్చరిక

సిమ్లా, సెప్టెంబరు 14:— స్ట్రేయిట్సు సెటిల్మెంటులలో అలహాబాదు, కొన్నూరునుండి విమానంమీద వచ్చేవారికి క్వారంటైను నిబంధనలు వర్తింపజేస్తున్నారు. కాబట్టి, అలహాబాదు, కాన్పూరులనుండి విమానంలో ప్రయాణంచేసేవారు కలరా ఇనాకులేమను సర్టిఫికెట్లు ఉంచుకొంటే బాధలు తప్పగలవని ఒక ప్రెస్సునోటు తెలుపుచున్నది.

విమానదాడి రక్షణయత్నము

బొంబాయి, సెప్టెంబరు 14- బొంబాయిలో విమానదాడి రక్షణయత్నాల భాగంగా, ఒక ప్రసిద్ధయూనకం పేనీవారిడిపోలో పెట్రోలు పంపులను ఇసుకబస్తాలచేత కప్పుచున్నారు. (అ. ప్రె.)

ఢిల్లీ ఇండ్ల అద్దెలను హెచ్చుచేయు ప్రయత్నము

ప్రభుత్వంవారు కంట్రోలుచేయనెంచుట

సిమ్లా, సెప్టెంబరు 14:— ఢిల్లీలో ఇండ్లఅద్దెలు అధికంగా పెంచి విపరీతలాభాలు పొందుచున్నారని కేంద్రప్రభుత్వానికి ఫిర్యాదులు వచ్చినవని ఒక ప్రెస్సునోటు తెలుపుచున్నది.

యుద్ధం ప్రారంభమైనదిమొదలు పెనుకకొలానికి కూడ వర్తించేటట్లు అద్దెలకంట్రోలుగురించి చర్య తీసుకొనుటకు ప్రభుత్వంవారు ఆలోచిస్తున్నారు. (అ. ప్రె.)

ఈవారం యూరపుకు టపావెళ్లదు

స్టీమరుప్రయాణము రద్దుచేయుట

బొంబాయి, సెప్టెంబరు 14:— "ఈ 16 వ తేదీ శనివారంనాడు వెళ్లవలసిన ఇంగ్లీషు మెయిలుస్టీమరు ప్రయాణముకొరద్దుచేయబడినందున ఈ వారంలో యూరపుకు టపా వెళ్లదు. (అ. ప్రె.)

సంస్థాన పోలీసు, మిలిటరీలకు రక్షణ

(అ. ప్రె. స్పెషలు)

సిమ్లా, సెప్టెంబరు 14:— రాజుగారి మిలిటరీ, పోలీసు సిబ్బందులకు ఇండియా రక్షణ ఆర్డినాన్సుద్వారా యివ్వబడిన ప్రాసిక్యూషనునుండి రక్షణ, ఇవాళ ప్రకటింపబడిన సవరణద్వారా, సంస్థానములలోని మిలిటరీ పోలీసు సిబ్బందులకు కూడ ఇవ్వబడినది.

పూనా, సెప్టెంబరు 15:— పూనా పౌరజన పౌరస్వాతంత్ర్య సంఘము నిన్న సమావేశమై బ్రిటిషు ప్రభుత్వమునకు యుద్ధసమయమున సహాయము జేయ తీర్మానించెను. (అ. ప్రె.)

దేశరక్షణ ఆర్డినెన్సును అతిక్రమించుట

కరాచిలో మరియొకని అరెస్టు

(అ. ప్రె.)

కరాచి, సెప్టెంబరు 12:— ఇండియారక్షణ ఆర్డినెన్సురూల్సు సెక్షను 34 క్రింద ఇవాళ ఉదయం అరెస్టుచేయబడిన మరొకనినిఅడిషనల్ జిల్లామేజస్ట్రేటు జి. హెచ్. ఆగాగారి యెదుట హాజరుపెట్టిరి.

ప్రేడుయూనియను కాంగ్రెసు యాజమాన్యమున నిన్నరాత్రి జరుపబడిన బహిరంగసభలో అతడు ఆగ్రహావేశకరమైన ఉపన్యాసము నిచ్చెనని అతనిపై నేరమారోపింపబడెను. అతడు తన పక్షం వాదించనెంచెను. ప్రాసిక్యూషనుసాక్షులు ఏడుగురిలో 5 మందిని పరీక్షించెను.

కేసు విచారణ సెప్టెంబరు 20 కి వాయిదా వేయబడెను.

ప్రాఫిటీరింగు ఆర్డినెన్సుక్రింద చర్య

పాట్నాలో 6 గురి అరెస్టు

(అ. ప్రె.)

పాట్నా, సెప్టెంబరు 13:— ప్రాఫిటీరింగు (విపరీత ధరల కమ్మి ఎక్కువ లాభం పొందడం) గురించి ఇండియారక్షణ ఆర్డినెన్సుక్రింద వివిధ మందు రుకొనాలకు చెందిన ఆరుమంది విక్రయదారులు అరెస్టుచేయబడినారు.

ఈ విషయమున చట్టము నతిక్రమించినదుకొరకు యజమానులమీదగూడ స్థానికాధికారులు చర్యదీసుకొంటున్నారని తెలుస్తున్నది.

ఒక స్థానిక కెమిస్టుడ్రగిస్టుకొరకాన్ని పోలీసులు సోదాచేయగా, అమ్మడానికి నిరాకరించిన కొన్ని మందులు దొరికినవని తెలుస్తున్నది.

మూల్తానులో అహ్రారునాయకుల అరెస్టు

ఆర్డినెన్సుక్రింద చర్య

(అ. ప్రె. స్పెషలు)

మూల్తాను, సెప్టెంబరు 14:— మూల్తాను మజ్లిసు-ఇ-అహ్రారు యొక్క ముగ్గురు ఉద్యోగులు, ఇండియారక్షణ ఆర్డినెన్సు 38 సెక్షనుక్రింద అరెస్టుచేయబడినారు.

కాంగ్రెసునాయకుని అరెస్టు

మూల్తాను, సెప్టెంబరు 14 :— భాసేవాల్ రాజకీయ మహాసభలో ఆక్షేపకరమైన ఉపన్యాసాలు ఇచ్చినారన్న ఆరోపణక్రింద శ్రీ. ప్రా. కో 107-114 సెక్షనుక్రింద మూల్తానులో ఒకప్రముఖ కాంగ్రెసు నాయకుడును, మరి ముగ్గురున్ను అరెస్టుచేయబడినారు. (అ. ప్రె.)

పంజాబు శాసన సభ్యుని అరెస్టు

ఆర్డినెన్సుక్రింద చర్య

కంగ్రా, సెప్టెంబరు 14 :— పంజాబు అసెంబ్లీ సభ్యుడైన పండిత భగత్రాంగారిని నిన్నసాయంత్రం ధర్మశాలలో వారి గృహమందు ఇండియారక్షణ ఆర్డినెన్సు 38 సెక్షనుక్రింద అరెస్టుచేశారు. ఆయనను ధర్మశాల మేజిస్ట్రేటు దివాను సోమర్నాథుగారి కోర్టులో హాజరుపెట్టారు. కేసు సెప్టెంబరు 23 కు వాయిదావేయబడినది.

స్త్రీలఆక్షియరిదళము

వాలంటీరులు అధికముగ చేరుచుండుట

లండన్, సెప్టెంబరు 14:— స్త్రీల ఆక్షియరిదళమున చేరు వాలంటీరుల సంఖ్య నానాటికి అధికమగుచుండుటచే వాలంటీరులను రిజిస్టరుచేసికొను కార్యాలయపు పనిసమయము అధికముచేయబడినది. మిలిటరీ ప్రైయివిసు ఆక్షిలరీ రిజిస్టరు అయినవారు త్వరలోనే డ్యూటిలో చేరవలసియుండునని నేడు ఒక ప్రకటన గావింపబడినది.

పోస్టాఫీసు కాషు సర్టిఫికేట్లు

సిమ్లా, సెప్టెంబరు 14:— 1939 ఆగస్టు మాసమునందు పోస్టాఫీసు కాషు సర్టిఫికేట్లు రూ 1,26,66,000 విక్రయించబడినవి. 1938 ఆగస్టులో 1,33,15,000, 1937 ఆగస్టులో 1,52,85,000 విక్రయించబడెను. (అ. ప్రె.)

లాహోరు, సెప్టెంబరు 15:— యుద్ధం ప్రారంభమైన తరువాత యూరోపునుండి తిరిగివచ్చిన పంజాబీలు డాక్టరు హరిశ్చంద్రసూరి, ఆయన భార్యా, తల్లిగారలు మాత్రమే అయిదున్నారు. వారుయెన్నో తంటాలుపడియిబ్బందిచేశి. చాలామంది భారతీయులు యూరోపులోని తటస్థదేశాలలోనున్నట్లు వారు చెప్పిరి. (అ. ప్రె.)

వై. యం. ఐ. ఏ. పార్లమెంటు

సర్ యస్. వరదాచారిగారి హితవు

మద్రాసు, సెప్టెంబరు 15:— వై. యం. ఐ. ఏ. పార్లమెంటుయొక్క ఈ సంవత్సర ప్రారంభోపన్యాసమును ఫెడరల్ కోర్టు జడ్జి సర్ యస్. వరదాచారిగారు నిన్న సాయంత్రం గోఖలే హాలులో యిచ్చారు. అల్పాహారవిందు, ఫోటో, తర్వాత సభజరిగింది. పార్లమెంటు సభ్యులే కాక, డా॥ తిరుమూర్తి, ఏ. రంగనాథం, కె. సంజీవకామతుప్రభృతులు వచ్చియుండిరి. పార్లమెంటు స్పీకరు డి. హెచ్. నంబూద్రిపాదు, ఎం. ఏ. బి. యల్. గారు అగ్యక్షతవహించిరి. జస్టిసు వరదాచారిగారిని పార్లమెంటుయొక్క రైటు ఆనరబల్ సభ్యులుగా చేర్చుకొనిరి.

సర్ యస్. వరదాచారిగారు తమ ఉపన్యాసంలో ఈలాంటి పార్లమెంటులు ఏవిధంగా పౌరసేవ జేయగలిగినదన్న విషయంగురించి హితవుచెప్పారు. బ్రిటిషు పార్లమెంటునుసరించి, పార్టీవిధానం ప్రకారము ఈ పార్లమెంటు ఏర్పరుపబడి నడుచుచుండినను, కేవలం అనుకరణతోనే తృప్తిపడగూడదని వారు సెలవిచ్చారు. భారతదేశ స్థితిగతులు మారినాయి. ఇక్కడి ప్రజాస్వామ్యపద్ధతి బాల్యావస్థలో నున్నది. ఇప్పుడు సామాన్యపౌరులకు జ్ఞానబోధ చాలా అవసరము. రాజకీయ జీవితంలో పాల్గొనేవారు తమ పక్షానుసరణంగా ప్రచారము సల్పుతారు. ఈవిధంగా ప్రజలకు బోధనిస్తారు. కాని, ప్రచారమునకు ఒకవిధమైన నీచార్థము ఉన్నది. రాజకీయపక్షాలు సంపూర్ణసత్యమును ప్రజలకుబోధించజాలవు. ఏ విషయమునకైన పక్ష, ప్రతిపక్ష వాదాలు ఉంటాయిగాబట్టి, ఈ పార్లమెంటు సభ్యులు తొలుత తాము ఉభయపక్షవాదాలను సమగ్రంగా తెలుసుకొని, వాటిని ప్రజలకు తెలియజేస్తే బాగుంటుందని జస్టిసు వరదాచారిగారు సెలవిచ్చారు. ఎదిరిపక్షం వాదంలోని నిజాన్ని గ్రహించడానికి సిద్ధంగా నున్నప్పుడే ప్రజాస్వామ్యము బాగానడుచును. రాజకీయములలో భేదాభిప్రాయములు కలిగినా వ్యక్తిమైత్రి సాగుచుండును. కాబట్టి తాను పట్టినకుందెటికి మూడే కాళ్లు అని వాదించకుండా, ఎదిరిపక్షంవారి వాదాన్ని గ్రహించి, అందులోని సత్యం స్వీకరించాలని సర్ యస్. వరదాచారిగారు సెలవిచ్చారు.

కార్యదర్శి ఆర్. చక్రవర్తిగారి వందనార్పణలతో సభముగిసింది.

హిందీప్రచారవారము

చెన్నపురి, సెప్టెంబరు 13:— దక్షిణభారత హిందీప్రచారసభ (త్యాగరాయనగరం) ప్రధానకార్యదర్శి యం. సత్యనారాయణగారిట్లు వ్రాయుచున్నారు:—

అక్టోబరు మొదటివారములో హిందీప్రచార సభవారు హిందీ ప్రచార వారమును జరుపనున్నారు. ఈప్రచారవారము యొక్క ఉద్దేశమేమనగా దక్షిణహిందూదేశమున గావింపబడుచున్న హిందీప్రచారమును మరింతబలపరచుటకు ప్రజల సానుభూతిని పొందుటయే.

ప్రచార వారవార్షికోత్సవము 1934 సంవత్సరమునుండి ప్రారంభింపబడి ప్రతిసంవత్సరము జయప్రదముగా కొనసాగింపబడు చున్నది. దక్షిణ ఇండియాలోనున్న 4 భాషాయుక్త రాష్ట్రములలో అనగా ఆంధ్ర, తెలుగు, కేరళ, కర్ణాటకములయందు మొత్తం 500 కేంద్రములు గలవు. వీటిమూలమున సభవారు తమపనిని కొనసాగించుచున్నారు. కాబట్టి ప్రచార వార్షికోత్సవము జరుపదముగా సాగవలెనన్న ఆకేంద్రమువారు చేయూత ఒసంగవలెను.

త్వరలో వారముయొక్క కార్యక్రమము, సరియైన తేదీలు ప్రకటింపబడును. వార్షికోత్సవము సందర్భమున ఇంకొకవిచారము కావలసినవారు హిందీప్రచారకులు, స్థానికసంస్థలవారు సభవారితో ఉత్తరప్రత్యుత్తరములు జరుపవలెను.

మదరాసులో కార్మికుల జీవితపుఖర్చు పరిమాణము

మదరాసు, సెప్టెంబరు 15:— మదరాసులో కార్మికుల జీవితపుఖర్చు పరిమాణము ఆగస్టులోకూడా నెలకటి నెలలోవలెనే 98 పాయింట్లతో ఒక్కటేలాగున స్థిరముగా నుండెను.

జాబితాప్రకారముతో సరిపోల్చిచూడగా పప్పులు, కొన్ని కూరగాయలు, చేపలు, మాంసము, పాలు మున్నగు పదార్థములధరలు హెచ్చినందున ఖర్చు పరిమాణము సూచిక ఒకపాయింటుతో 95 వరకు హెచ్చెను. వంటచెరకులు బొగ్గు, కిరసను సూదిగరలు పడిపోయినందున పైకార్యములకైన వ్యయము మూడుపాయింట్లు తగ్గెను. వస్త్రములకు యింటిఅద్దెలకు యితర చిల్లరవస్తువులకు అయినవ్యయము 108, 110, 103 పాయింట్లతో మార్పులేకున్నది. అని పరిశ్రమల డైరెక్టరు ప్రకటనలో కలదు.

బాపినీడుగారు

మదరాసు ప్రచురణశాఖా మంత్రిగారి పార్లమెంటరీ కార్యదర్శి ఎం. బాపినీడుగారు 18, 19, 20 తేదీలందు పడమటి గోదావరిజిల్లాయందు విద్యాశాఖమంత్రిగారితో సంచారంచేసి తిరిగి 21 వ తేదీకి మదరాసు వచ్చెదరు.

సమర సహాయ సంసిద్ధతను తెల్పినవారికి

(*)

మద్రాసు గవర్నరుగారి కృతజ్ఞత

చెన్నపురి, సెప్టెంబరు 15:— యుద్ధము ప్రారంభమైన తరిమండియు, అనేక నుంది చక్రవర్తిగారికి సహాయముచేయ సంసిద్ధతను తెలుపుచు, రాజభక్తిని చూపినవారందరికి మద్రాసు గవర్నరుగారు కృతజ్ఞతను వెలిబుచ్చుచు, అది ఏరూపమున ఎప్పుడు అవసరమో తెలియపరచెదమనియు అప్పుడు అందరునూ తమమాటలను చెల్లించుకొనుటకు సిద్ధముగ నుండెదరని తలచుచున్నామని సందేశమంపిరి. (అ. ప్రె.)

దక్షిణ భారత హిందీప్రచారక సభ

చెన్నపురి, సెప్టెంబరు 18:— త్యాగరాయనగర్ (మద్రాసు) దక్షిణ భారత హిందీ ప్రచారక సభ సిటీ ఆర్గనయిజరుగారిట్లు ప్రకటించుచున్నారు:—

సెప్టెంబరు 10 వ తేదీ మేము జరిపిన ప్రాథమిక పరీక్షలకు పట్టణమునుండి 418 విద్యార్థులు హాజరైరి. పట్టణములోగల విద్యార్థులసంఖ్యతో యీసంఖ్యను సరిచూడగా చాల తక్కువ. భారత దేశముయొక్క ఏకభాష అగు హిందీని పట్టణములోని విద్యార్థులందరూ నేర్చుకొనునట్లు పట్టణములోని అన్ని ముఖ్య ప్రదేశములయందు తరగతులు పెట్టబడి విద్యార్థులకు సదుపాయములు చేయబడును.

ఈ అవకాశమును విద్యార్థులు పోగొట్టుకొనరాదు.

సెప్టెంబరు 18 వ తేదినుండి యీక్రింది కేంద్రములలో ప్రాథమిక, మధ్యమ, రాష్ట్రభాష, ప్రాథేశిక తరగతులు ప్రారంభింపబడును:—

1. దక్షిణభారత ప్రచారసభ పట్టణకార్యాలయం వై. యం. ఐ. ఏ. భవనములు (ఆక్సిలియరీపీఠి జి. టి. మద్రాసు; 2. సర్ యం. సి. టి ముత్తయ్యచెట్టియారు హైస్కూలు (పరసువాకం); 3. మహాజనసభ (రాయపేట) 4. మైలాపూరు శ్రీలక్ష్మీ, మైలాపూరు.

పైరెగులలో చేరనుద్దేశించువారు పైకేంద్రములలోని ఉపాధ్యాయులను కలసికొని మాట్లాడవచ్చును; లేక పట్టణ కార్యాలయము వై. యం. ఐ. ఏ. భవనము విచారణ చేయవచ్చును.

ఆర్యవైశ్యమహాసభ

గుంటూరుమండలిసభ

ఈ సంవత్సరము మహాసభకు యేర్పరచబడిన నిబంధనల ప్రకారము గుంటూరునందు 13 తేదీ శ్రీ నూకల కృష్ణమూర్తిగారి అగ్యక్షతక్రింద శ్రీ కన్యకాపరమేశ్వరి ధర్మసత్ర భవనమునందు గుంటూరుపురవైశ్యుల సమావేశము జరుపబడి మండలసంఘసభ్యులను గుంటూరు పట్టణమును నాలుగు ప్రాథమికస్థానములుగా జేసి ప్రాథమిక సంఘసభ్యులను యెన్నుకోవడమైనది.

మండలసంఘమున కీ క్రిందివారెన్నుకొనబడిరి.

శ్రీయుతులు మద్ది వెంకటసుబ్బయ్య, (అధ్యక్షులు). తెల్లాకుల జాలయ్య, (ఉపాధ్యక్షులు). లేకపల్లి భాస్కరరావు (కార్యదర్శి). తూనుగుంట్ల నాగరత్నం, కొల్లిపర రాధాకృష్ణమూర్తి మాజేటి హనుమంతరావు, పుష్పటూరి వెంకటపున్నయ్య, నూకల కృష్ణమూర్తి, మద్ది సుదర్శనం, నూనె శివయ్య, రాచపూడి వెంకటసుబ్బారావుగార్లు సభ్యులు). (ఒ. వి.)

యస్సైజు యుద్యోగిపై దౌర్జన్యము

పెనుకొండ, సెప్టెంబరు 12:— ఈ యూరిమునస్సైజు ఆఫీసులో కొంతకాలము క్రిందట హెడ్ గుమాస్తాగా నుండిన కె. కల్యాణరామన్ అను నతడు ఈ యూరి యస్సైజు సబ్ యిన్సుపెక్టరుగారిని 2-2-39 వ తేదీన ఆఫీసుకువచ్చి సవుసు కొన్నిమాటలు జరిగినతరువాత కోపోద్రేకముతో సబ్ యిన్సుపెక్టరుగారిని చెంపపై కొట్టెదని సబ్ యిన్సుపెక్టరుగారు ఈ యూరి సబ్ మేజిస్ట్రేటు కోర్టులో ఫిర్యాదుచేసియుండిరి. యస్సైజు అసిస్టెంటు కమీషనర్ గారు డిపార్టుమెంటుగా విచారణసల్పి సదరు కల్యాణరామన్ గారిని ఉద్యోగమునుండి తక్షణమే తొలగింపవలెనని ఇపుడు ఉత్తరువుచేసిరి (స్వ. వి.)

ఆంధ్రరాష్ట్ర

వైదిక యువజన మహాజనసభ

కోటిపల్లి, సెప్టెంబరు 15:— ది 22 వ తేదీని కోటిపల్లి గ్రామములో వైదిక సంఘముయొక్క మహాజనసభ శ్రీ కొంతేటి నీరాజుగారి యధ్యక్షతను జరుగబోవుచున్నది. కావున వైదిక మతాభిమానులీ తరుణము బోగొట్టుకొనక తప్పక రావలసినదిగా గోరబడుచున్నారు. అని కార్యదర్శి కొడమంచిలి వేంకట సత్యనారాయణమూర్తిగారు జెబుపుచున్నారు.

మునగాల సత్యాగ్రహ ఖైదీలు

నందిగామ, సెప్టెంబరు 14:— మునగాల సత్యాగ్రహ ఖైదీలను నిన్న షూరు పండ్రెండు గంటలకు రాజమండ్రి సెంట్రల్ జైలునుంచి షూరు ఎనబదిమందిని మునగాల సత్యాగ్రహ ఖైదీలను ప్రభుత్వమువారు విడుదలజేసిరి. నాయకులను మాత్రము విడుదల చేయలేదని తెలియుచున్నది. (స్వ. వి.)

పోలండుదేశ పూర్వప్రస్తుతపరిస్థితి

నైసర్గిక ఖనిజ వ్యవసాయిక వాణిజ్య సైనిక సంపద

పోలండు విస్తీర్ణత:—పోలండు ఐరోపాలోని పెద్దస్టేటులలో 6 వది. దానివిస్తీర్ణత 151,000 చ॥మైళ్లు. ఇంగ్లండులో సగభాగము దాకా యుండును.

ఇరుగుపొరుగు దేశములు:—ఇది జర్మనీ రష్యా దేశముల మధ్య 550 మైళ్ల నెడల్పున నున్నది. ఉత్తరమున బాల్టిక్‌స్టేట్సు, సముద్రమును గలవు. దక్షిణమున హంగేరి, స్లొవేకియా, రుమేనియాలు గలవు. ఇది ఇంచుమించు ఐరోపా మధ్యభాగమందున్న దనవచ్చును.

నైసర్గికస్థితి:—దక్షిణమున కార్పేతియన్ పర్వతశ్రేణిస్థ, దేశమంతయు చదునైన, వ్యవసాయపు భూములు గలిగి, పెద్ద అడవుల తోనూ, పెక్కు చెరువులతోనూ నిండియున్నది.

జనాభా:—పోలండు జనాభా 35,000,000; 100కి 70 మంది పోలాలు, 10 మంది యూదులు, 2 జర్మనులు అనగా 750,000 జర్మనులు సంఖ్యమొత్తం.

పోలుల స్వభావము:—శౌర్యము, ధైర్యము, సహనము, ప్రత్యేక వ్యక్తిత్వము, పోలుల సహజ గుణములు. వర్తకమునందు వీరి క్రాంతివైపుణ్యము లేదు. వంతెనలు కట్టువారుగను, రైల్వే ఇంజనీయర్లుగనూ ప్రఖ్యాతి గడించిరి.

విదేశములలోని పోలులు:—జర్మనీలో 1,500,000 అమెరికాలో 4,500,000, రష్యాలో 100,0000, ఫ్రాన్సులో 500,000, బెల్జియంలో 200,000 మంది పోలులు గలరు.

సముద్రతీరము:—పోలండునకున్న సముద్ర తీరము పొరాటమునకు ముఖ్యకారణ మైనది. ఇది 85 మైళ్లదూరము పొడవున్నది. ఇది రాతిమయము.

జర్మనులకగ్గమి:—వర్సెయిలిస్ సంధి నిర్మాతలు జర్మను భూభాగములనుండి కొంతముక్కలుతీసి పోలండు కిచ్చిరనియు, ఇదియే పోలిషు[ఖండిక] కారిడార్ అని పిలువబడుచున్నది. ఈతీరముపైనే పాల్టిక్‌తీరమున గిడ్నియా అను పెద్దరేవుపట్టమును పోలులు నిర్మించిరి. ఇచ్చటవర్తకము, డాంజిగు, కోపెన్‌హేగన్, స్టాక్‌హోమ్, బ్రెమెన్ రేవుపట్టముల మించియుండును. 1938లో 9000,000 టన్నుల వ్యాపారము ఈరేవుమీదుగా జరిగెను. అయితే డాంజిగ్ నుండి బాంబులు వేసినచో ఒక్క రాత్రిలో ఈరేవును తుడిచిపెట్టవచ్చును.

పోలండు సైనికబలము:—స్టాండింగ్ ఆర్మీ 400,000 కలదు. 10 లక్షలదాకా పెంపబడిరి. 80 లక్షలదాకా బ్రెయిన్డ్‌రిజర్వులగలరు. మొత్తం 60 లక్షల సైనికులు ఆధునిక సద్ధతులపై తర్ఫీదు ఇవ్వబడిరి.

విమానబలము:—యుద్ధములో పోరాడుటకు 8,000 యుద్ధవిమానములు గలవు.

సైనికులతత్వము:—పోలిషుసైనికులు చాల సమర్థులు. గత యుద్ధమునందు వారి శౌర్యధైర్యములు ప్రఖ్యాతిగాంచినవి. వారిదేశభక్తి నిరుపమానము.

పోలెండు - బ్రిటనువర్తక సంబంధము:—బ్రిటను పోలండునుండి హి 9,500,000 విలువగల పందిమాంసము, కోడిగ్రుడ్లు, వెన్న, కలప కొనును. పోలండు బ్రిటనునుండి హి. 5,40,000 విలువగల యంత్రసామగ్రి ప్రత్తిరూలు, విమానములు వస్త్రములు కొనును.

ముఖ్యపరిశ్రమలు:—ఖనిజసంపద: పోలండు ముఖ్యముగా వ్యవసాయదేశము. కాని, లోహ రసాయనిక, నూలు పరిశ్రమల వెలకొల్పి పని చేయుచున్నారు. బొగ్గు, మాంగనీసు, ఇనుము, తుత్తునాగము, సీసము మొదలగు ఖనిజసంపద ఇచ్చట విరివిగ గలదు.

అధ్యక్షుడు:—మాసిస్కి.

విదేశాంగమంత్రి:—కల్నల్ బెక్.

సేనానాయకుడు:—మార్షల్ స్మిగ్లీరిడ్జి.

పోలండు పూర్వచరిత్ర:—క్రీ॥ శ॥ 1000 శతాబ్దానంతరము పోలండు ధూర్‌నీలో ఒక ముఖ్యదేశముగ గణనకెక్కెను. 16 శతాబ్దములో దాని సంపద హెచ్చుగ అభివృద్ధి గాంచెను.

ఎలిజబెత్తు సామ్రాజ్యమునకు మందు ఒక శతాబ్దమునకు పూర్వము తరువాత నూరుగూడా పోలండు ఐరోపాలోని ఒక పెద్దదేశముగ నుండెను. అందు విధానియా రష్యాలోని పెద్ద భూభాగములు గూడా అందు కలసియుండెడివి. కాని రాను రాను సైభవోన్నత్యము, సైశాల్యము క్షీణింపజొచ్చెను. జాన్ సాబియాస్కి విజయోపేతుడైన రాజైనప్పటికి అరాజకమును అణచలేకపోయెను. పోలండు యూరప్‌యొక్క యుద్ధరంగమాయెను. క్రీ. శ. 1772. 1795 సం॥ మధ్య ఈదేశము రష్యా, ప్రష్యా, ఆస్ట్రియాదేశములమధ్య విభజింపబడి అనామకమాయెను. నేటి ఆధునిక పోలండు నిర్మాత పిల్సూస్కి 1908 సం॥నుండి అతడు పోలండును అభివృద్ధిలోకి తెచ్చెను. 1914 ప్రపంచ సంగ్రామమునందు జర్మనీ పోలండును ముట్టడించెను. 1918 సం॥ నవంబరు 11 వ తేదీన, పిల్సూస్కి అధ్యక్షతన పోలండు తన స్వాతంత్ర్యమును తిరిగి సంపాదింప గలిగెను.

(ప్రెస్ జర్నల్)

హెచ్చుధరలు

కలెక్టరుకు బరంపురం వర్తకుల విన్నపము

(స్వకీయవిలేఖరి)

బరంపురం, సెప్టెంబరు 11:—యుద్ధకారణముగా సరుకులయొక్క ధరలు పెంచి అమ్ముచున్నారు అటి లు వగైరా జరిగినప్పుడు తామెంతమాత్రము బాధ్యులము కామని యు, తగిన రుజువుపైని అట్టివారిని డెఫెన్సు ఆఫ్ ఇండియా ఆర్డినెన్సు చట్టముక్రింద ఎరస్టు గావించి శిక్షించబడుదురనియు మొదలగు వార్నింగ్ నోటులతో టమాటమా చేయుటయే గాక కలెక్టరు స్వయముగా సహితము బజారు వచ్చి కొన్ని కొన్ని దుకాణములలో చెప్పిరి. దీనిపైని గతదినము యిచ్చటి వర్తకశిఖామణులు కొంతమంది శ్రీ ఇమ్మడిశెట్టి రామమూర్తి (చైర్‌మేన్)గారి ఆధిపత్యము క్రింద (జిల్లాకలెక్టరుగారి వద్దకు, అట్టి ప్రకటన దుండగీండ్రకు కొంతవరకు అవకాశ మిచ్చునదిగా యున్నదని న్ని, ఉద్దేశములేనివారికి సహితము లూటీచేయు తలంపు జనింపజేయునదిగా యున్నదని న్ని, తామెంతమాత్రము అధికారుల ఆజ్ఞలు లేనిది ధరలు పెంచమనిన్ని తెలియజేసుకొనుటకు వెళ్లియుండిరి.

బరంపురంలో రేట్లు నిర్ణయించుట

రేట్లగూర్చి చర్చ - పెద్ద గలాభా

బరంపురం, సెప్టెంబరు 13:—నేటిదినము రాత్రి ఎనిమిదిగంటలకు మ్యునిసిపల్ ఆఫీసులో సబ్‌కలెక్టరుగారి ఆహ్వానమన్య కతలక్రింద వర్తకులసమావేశము జరిగెను.

రేట్లు అధికముచేసి సరుకులు అమ్ముచున్నారనియు, కొంతమంది పెద్దవర్తకులు సరకును అమ్ముటలేదనియు కలెక్టరుగారు యీపరిస్థితిలో లూటీజరుగుట నిశ్చయమనియు, అప్పుడు ప్రభుత్వము ఏమాత్రము పూచీవహించదనియు సుమారు 4-5 రోజులక్రిందట తెలియజేసియుండిరి.

అందుపైని వర్తకులలో కొంతమంది కలెక్టరుగారివద్దకు ధరలనుగూర్చి అడుగుటకును, లూటీ భయమును నివారణ గావించుకొనుటకును వెడలియుండిరి. కలెక్టరుగారు వారియుదంతమంతయు సాంగోపాంగముగా విని ఆలోచించి నేటిదినము యీసహవేశము సమీకలెక్టరుగారిచే గావించిరి. వీరు ధరలు నిర్ణయించేముందు ప్రస్తుతమార్కెటు పరిస్థితినిగూర్చి జనరల్‌గా కొన్నిసూచనలు ఈ ప్రకారము చేసిరి.

"ధరలు ప్రతిసారము ప్రభుత్వమే పెరిగించుటగాని, తగ్గించుటగాని, లేదా యథాప్రకారమే ఉంచుటగాని యుద్ధతీవ్రత ననుసరించి, సరుకుల సరఫరా (ఎనుమతిదిగుమతుల)ను బట్టి గావించుచుండును. కొంతమంది పెద్దవర్తకులు చిల్లరవర్తకులకు అమ్మకము ఒకధరలో చేస్తూ మరోధర (తగ్గింపు)వేసి బిల్లు తయారుచేసి యిస్తున్నారు. అట్టిపనులు ప్రభుత్వమువారికి తెలిసినచో కఠినశిక్షకు పాత్రులు చేయుదుము. కొంతమంది సరుకులేదని ఆబద్ధము ఆడుచు నిలవచేయుచున్నారు. ఇది పట్నికును మోసముచేయడం క్రిమినల్‌గా దండనార్హ తీసుకుని జుల్మానా విధించవలసి వస్తుంది.

బియ్యము, పంచదార, మైదా, కిరసనాయిలు, పప్పులు, వగైరా వాటిమీద ధరలు అధికముచేయరాదు. కిరసనాయిలు విషయములో బర్మాషెల్ కంపెనీవారు రేటు అధికముచేయలేదు. కనుక మీరున్ను పాతరేటుకే అమ్మవలయును.

అనంతరము ధాన్యము, ఉప్పుడుబియ్యము, మంచిబియ్యము, నూకలు వీటివిషయములో ధరలు తెలుపుచు పెద్దవర్తకులఅభిప్రాయము గ్రహించి ఉప్పుడుబియ్యము 10½ శేర్లున్ను, మంచిబియ్యము 8¾ లగాయితు 9½ శేర్లవరకు బియ్యపురకాల ననుసరించి అమ్మేటట్లును కొలత రేటు నిర్ణయించిరి. ఈసందర్భములో బియ్యము మిల్లింగుచేస్తే వర్తకులకును (Rice Mill Proprietors), వారివద్ద హోల్‌సేలుగా కొనేవర్తకులకును రేట్లు నిర్ణయవిషయములో చాలా గడబిడ జరిగినది. జానెమగ్య చిల్లరవర్తకులుగూడా ఊరకోకుండా గలాభాచేసిరి.

శ్రీ ఇమ్మడిశెట్టి రామమూర్తి (చైర్‌మేన్) గారు వర్తకులనందరినీ ప్రబోధిస్తూ యీసహవేశములో అల్లరిచేసి సభ కొకుండాచేయుట వర్తకులకే నష్టకరమని మందలించిరి. రాత్రి సుమారు 10½ గంటలవరకు రేట్ల నిర్ణయచర్చ జరిగినది.

(స్వ. వి.)

విజయనగరం మహిళాసంఘసభ

విజయనగరం, సెప్టెంబరు 14:—మొన్నటిదినమున ఖరిషురా రాకుమారి శ్రీమతి లక్ష్మీదేవమ్మగారి అధ్యక్షతను సభ సమావేశమైనది. రాజవంశీయులను అనేకమహిళామణులును, ఉన్నత కుటుంబస్త్రీలు విచ్చేసిరి. శ్రీ లక్ష్మీదేవమ్మగారు ప్రస్తుత ఐరోపా క్లిష్ట పరిస్థితిని వివరించుచు, శక్తివంచనలేక బ్రిటిష్ ప్రభుత్వమునకు సహాయము చేయవలసినదని ఉద్బోధించిరి.

ఆ సందర్భమున శ్రీమతి అమ్మన రాజాగారు పెట్టిన దేవదాసి బిల్లులో పురాతనముగ వచ్చుచున్న దురాచారము, గజ్జపూజ, మాన్పు సవరణకు పెట్టవలసినదిగా కోరుచు తీర్మానింపబడెను. (స్వ. వి.)

బందరులో ధరల హెచ్చింపు

మునిసిపల్ మీటింగు

బందరు, సెప్టెంబరు 14—బందరు మునిసిపల్ కౌన్సిలువారి అత్యవసర సభ నిన్నసాయంకాలము చయిర్మన్ గారయిన జనాబు యు. యం. తిక్కీసాహెబుగారి అధ్యక్షతను జరిగెను. యుద్ధము జరుగుచున్నదనే నెపముతో వర్తకులు తిను వస్తువుల ధరలను లాభములు వృద్ధిచేసుకొనుటకు విస్తారముగా పెంచుచున్నందున, యీధరలను మద్రాసుప్రభుత్వమువారిని కంట్రోలుచేయుమనికోరుటకు తీర్మానించిరి.

షహరు వారమునిదినములనుండి ప్రతిదినము బందరు తహశీలుదారు గారు బందరులోని మార్కెటులలో ధరలు విచారించుచూ, హెచ్చు రేట్లు వసూలు చేసిన వర్తకులను శిక్షించెదమని ప్రచారముచేయుచున్నను, తహశీలుదారుగారు మార్కెటులో వున్నంతకాలముధరలు సామాన్యములు గానుండుటయు, వారు మార్కెటునుండి వెడలగనే యథావిధిగా హెచ్చింపబడిన రేట్లతోనే సరకులు అమ్మబడుచున్నవి. మావిలేఖరి శ్రీ తహశీలుదారుగారిని యీ ధరలవిషయమై ప్రశ్నింపగా పైసంగతులను ఖాయపరచుచూ, వర్తకులమీద చర్యజరిపినచేగాని ధరలు సరసములుగా వుండవని తెలిపిరి. హెచ్చుధరలకు విక్రయించు వర్తకులపై చర్యజరుపుటకు యేర్పాటులు చేయబడుచున్నవనియు తెలియుచున్నది.

(స్వ. వి.)

ప్రభుత్వోద్యోగులు దుకాణములతనిఖీ

శ్రీకాకుళం, సెప్టెంబరు 12:—నిన్న మధ్యాహ్నము శ్రీకాకుళం సయుకలక్టరు, శ్రీ యస్. చక్రవర్తిగారు, పెద్దాడ కామరాజునాయుడు, శంకర శ్రీనివాసరావు నాయుడు, తహశీల్దారు, మేజస్ట్రేట్లు, పట్నములో కిరానీదుకాణములకు, మిల్లులకు, జిల్లా దియ్యం, పంచదార, మొదలగు ఆహారపదార్థముల ధరలను, వివరముగా భోగట్టాచేసిరి.

వర్తకులకు హెచ్చుధరలుగా అమ్మవద్దని హితవొసంగిరి.

ఇటులనే జిల్లాలోగల వివిధ రెవిన్యూ యిన్స్పెక్టర్లను తమతమ ఫిర్కాలోగల గ్రామాలలో ధరలు, ఎటులున్నవో ఎరుంగవలెనని గ్రామస్థులకు వర్తకులకు పూర్వపుధరలుగానే యున్నవనియు తెలియపరచమని హుకుము యిచ్చినట్లుగా తెలియుచున్నది.

భైరి లూటీదార్లకు కాంగ్రెసువారి హితవు

భైరిలో సాహుకార్లు భుగతలు ధాన్యం అప్పుల నియ్యకపోవుటచే పాటకజనం లూటీచేసి ధాన్యం కొల్లకొట్టుకు పోయిరి. నిన్న సాయంకాలం, శ్రీ చల్లా నరసింహంనాయుడు సాకేటిసరుపులు ఎం. ఎల్. ఎ. గార్లు, పట్టణ కాంగ్రెసు సంఘాధ్యక్ష కార్యదర్శులు డాక్టరు సక్కరి వెంకట్రాయుపంతులు, ముండా కామేశం గార్లు భైరి కామేశశర్మగారు, పూడిపెద్ది సుబ్బారావుపంతులుగార్లు కారులో, భైరిగ్రామం వెళ్లి, లూటీచేయగా మిగిలివాళ్లుకూడ లూటీకి సిద్ధపడుట తప్పనియనియు, లూటీచేసినవారిని ఎరస్టునుండి విడిపించుట కిది మార్గంకాదనియు, ఆకలియంటగాయున్న మీ రెన్నుకున్న శాసన సభ్యులద్వారాను, కాంగ్రెసువారి ద్వారాను గవర్నమెంటువా రేర్పరచిన ఋణముల సంఘాల ద్వారాను ధనసహాయము పొందవలెననీ యీ పద్ధతి అక్రమమనిన్ని హితవొసగిరి.

నిన్న ఉదయంనుండి రాత్రి 10 గంటలవరకు శ్రీకాకుళం పోలీసు సబ్‌యిన్‌స్పెక్టరు, ఆర్. యస్. పట్నాయక్‌గారు, 2. హెడ్‌కాన్‌స్టేబిల్సు, 4 గురు కాన్‌స్టేబిల్సుతో భైరిగ్రామంలో క్యాంపుచేసి లూటీసందర్భంలో పరిస్థితులు, విపమించుట కవకాశము లేనట్లుగా మంచిమాటలతో ప్రబోధము చేసిరి. శాంతిపరిస్థితులు పోలీసువారి ప్రబోధనలతోను, కాంగ్రెసువారి హితవులతోను ఏర్పడెను.

తూర్పుకృష్ణాకాంగ్రెసుసంఘము

సడివాడ, సెప్టెంబరు 15:—తూర్పుకృష్ణా మండల కాంగ్రెసుసంఘ మహాజన సభ నిన్నటిదినం సాయంకాలం స్థానికలాలూకా కాంగ్రెసుసంఘ కార్యాలయమున శ్రీ కొల్లిపర సూరయ్య చౌదరిగారి అధిపత్యమున సమావేశమయ్యెను. అపుడు కాంగ్రెసు ఆశయములగూర్చి ప్రచారముచేయు నిమిత్తము ఒక ఉపసంఘము నియమింపబడెను. ఆ యాకట్టులో క్రొత్తగా చేర్చబడిన భూములపై విధింపబడు నజరానామానూరు ఎకరముల భూమి అంకుపైన గల ఆసాములనుండి మాత్రమే వసూలు జేయవలెనని మీరానున్న వేసవిలో ముంపువలన నష్టముపొందుచున్న భూముల సౌకర్యమునిమిత్తము కృష్ణా డెల్టాలో డ్రెయినేజి స్కీమును అమలులో పెట్టవలెననియు, యితర దేశములనుండి ముడి వస్తువుల దిగుమతిని నిషేధించి, యిచ్చటి ముడి వస్తువుల ధరలను నిర్ణయింపవలెననియు ప్రభుత్వము నోరబడెను.

కౌన్సిలిట్యుయంటు ఎన్నికల్లో నిర్మాణమునకు అంగీకరించుపక్షమునపై అంతర్జాతీయ యుద్ధములో బ్రిటనుకు సాయముచేయుట కంగీకరించుటకు జాతీయోపసంఘమును నోటుటకు తీర్మానింపబడెను. (స్వ. వి.)

బెజవాడ పురపాలక సంఘము

టెండర్లనుగురించి చర్చ

(స్వకీయవిలేఖరి)

బెజవాడ, సెప్టెంబరు 13:—నిన్న సాయంత్రం మునిసిపల్ ఆఫీసునందు బెజవాడ మునిసిపల్ కౌన్సిలువారు చైరుమన్ సి. రాజగోపాలాచారిగారి అధ్యక్షతను సమావేశమయినది. కార్యక్రమ పట్టికయందు టెండర్లు గలవు. దానివిషయమై ప్రాముఖ్యము వహించియుండెను. అందు డి. ఈశ్వర వెంకటేశ్వర్లుగారి టెండరు అంగీకరించవలెనని జె. కె. సుబ్బారావుగారు ఉపపాదించిరి. దానిమీద కాంట్రాక్టర్ పిచ్చయ్యగారు రోడ్లవారీగావున్న టెండరులో ఈశ్వర వెంకటేశ్వర్లుగారు పెట్టిన రోడ్లలో కొన్నిటికి ఎక్కువగావున్నది గాన ఆ రోడ్లకి తక్కువటెండరుదారను డి. యన్. నరసింహంగారికి యిస్తూ మిగతా వెంకటేశ్వర్లుగారికి యివ్వవలెనని పుపపాదించిరి. కోట నాగభూషణంగారు రోడ్లుఅన్ని యావరేజిచేసి ఆ ప్రకారం డబ్బుయివ్వవలెననిరి. గ్రూపులుగా పిలిచినప్పటికి టెండర్లలో ప్రతిరోడ్డుకు రేటు యిచ్చుటను ఆలీచేసుగోరు ఆక్షేపించిరి.

తుర్లపాటి వెంకటేశ్వంరావుగారు నాగభూషణం పిచ్చయ్యగార్ల అమెంకు మెంటులు సక్రమమైనవి కావని ఆక్షేపించిరి. చైర్‌మేన్‌గారు దానితోనే వేళ్లి వోటుకుపెట్టిరి. పిచ్చయ్యగారి సవరణ వోటుకుపెట్టగా వోడిపోయినది.

బెజవాడలో లెవిల్ క్రాసింగువద్ద అండరుబిజ్జి కట్టుటకుగాను సెంటేజిలేకుండా డి. పి. డబ్లియువారిని కట్టవలసినదనియు, దానికిఅగు ఖర్చులో రెండువంతులు జిల్లాబోర్డువారు భరించి యివ్వవలసినదిగా కోరిరి. బెజవాడ మునిసిపల్ మేనేజరు శ్రీ బి. సుబ్బారావుగారిని, రాజమండ్రి ట్రాన్సుపోరుచేయరాదనియు బెజవాడలోనే వుంచవలసినదిగా తీర్మానించిరి. మునిసిపల్ పరిపాలనా నివేదిక పరిశీలించుటకుగాను ఒకకమిటీని వేసిరి. మునిసిపల్ మార్కెట్లకు పేరుపెట్టుటనుగురించి వచ్చిన తీర్మానము నాల్గవసారి వాయిదా వేయబడెను. డాక్టరు దక్షిణామూర్తిగారి ఓల్డింగు పనులకొట్టుటకు మునిసిపల్ కమీషనరుగారు యిచ్చిన నోటీసుమీద వేశిన యింజక్షను దావా నోటీసు నివయము రాగా గణపతిరావు పొత్రుడుగారు రికార్డు చేయవలెననిరి. సులాం మొహద్దీన్ సాహెబుగారి ప్రతిపాదనపై ఈ విషయమై చర్చ వాయిదా వేసిరి. దేవదాసీలుగా వుంచు పద్ధతి రద్దుచేయ వలసినదని తెచ్చిన అమ్మన్న రాజాగారి బిల్లును, సపోర్టు చేయవలెనని తుర్లపాటి రాజ రాజేశ్వరమ్మగారు తెచ్చిన తీర్మానమును అంగీకరించిరి. మరియు యుద్ధకారణములు చెప్పి బెజవాడలో వర్తకులు అకస్మాత్తుగా ఆహార పదార్థములు వగైరాలకు ఎక్కువగా ధరలు పెంచినారు గనుక గవర్నమెంటువారు తగిన చర్య కైకొన వలసినదిగా దుగ్గయ్యగారు తెచ్చిన తీర్మానం అంగీకరించిరి. గవర్నమెంటుకు క్రూయవలెననిరి.

ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు సంఘము

1. ప్రాథమిక సభ్యులను చేర్చుటకు గడువు తేదీ ఈనెల 30 వ తేదీ వరకును పొడిగించబడినది గాన తెలియచేయడమయినది.

2. ప్రత్యేకముగా చేకూరిన ఈగొప్ప సరుపాయమును ఆంధ్రదేశమందలి కాంగ్రెసు సంస్థలన్నియును సార్థకపరచునని ఆశించుచున్నాము.

3. ఈ సందర్భమున లోగడ జారీకాబడిన 67, 68 సర్క్యులర్లు ఇందుమూలముగా రద్దుకాబడినవి, తిరిగి సకాలమున జారీ కాబడును.

4. అక్టోబరు 70 వ సర్క్యులరులో మూడవ పేరాయున్నూ రద్దుఅగును.

5. 64 వ సర్క్యులరు ననుసరించి జిల్లా, తాలూకా సంఘముల నియోజకవర్గములు ఈ నెలాఖరులోగా విధిగా యేర్పాటు కావలెను. తరువాత ఇతరుల అనుమానములకు అవకాశమీయకుండ 30 వ తేదీలోగా సదరు నియోజకవర్గముల నేర్పరచి తెలుపగోరుచున్నాము.

గో॥ బ్రహ్మయ్య,
ప్రధానకార్యదర్శి-బందరు.

గుంటూరు జిల్లా హరిజన సేవక సంఘము

హరిజన పట్టభద్రులు విచేకానంద స్వామి లేఖలు శ్రీతత్వానందస్వామివారు ఉచితముగ నిచ్చుటకు సిద్ధముగనున్నారు. మన రాష్ట్రమునందున్న జిల్లా హరిజన సేవక సంఘములవారు ఆయాజిల్లాలలోనున్న పట్టభద్రుల నామములు మాకు తెలియజేసిన పుస్తకములు వారికి ఉచితముగ నొసగబడును అని కార్యదర్శి శ్రీ రామస్వామిచౌదరిగారు తెనాలినుండి వ్రాయుచున్నారు.

శ్రీ సి. ఎఫ్ ఆంద్రూసుగారు

మదనపల్లి, సెప్టెంబరు 14:—ప్రస్తుతము శ్రీయుత రెవరెండు సి. యఫ్. ఆంద్రూసుగారు ఆరోగ్యముకొరకు మదనపల్లి ఆరోగ్యవరములో నున్నారు. వీరు యీమధ్యసాంతమునకు యిచ్చలనేయుండి తర్వాత వాల్తాపు వెళ్లి మహాత్మాగాంధి గారియొద్ద నుంటారు.

శ్రీ ఆంద్రూసుగారు దక్షిణాఫ్రికా సంచారము అక్టోబరునెల 11 వ తేదీనుండి ప్రారంభించాలని తలచియుండి యుద్ధకారణము పల్లను అనారోగ్యమువలను ప్రస్తుతము సంచారము మానుకొన్నారు. (స్వ. వి.)

మద్రాసురేడియో

(18-9-1939)

మద్రాసు 1. (వి. యు. యం. 211 మీటర్లు)

సాయంకాలము: 5-00 గం. యస్. ఎ. రామకృష్ణ అయ్యర్ (గాత్రం) 5-30 గం. కె. వెంకటరమణరావు (జలతరంగం) 6-0 గం. పి. లంబోదరన్ (గాత్రం) 6-20 గం॥ కర్నాటిక్ ఆర్కెస్ట్రా, 6-25 గం॥ పి. లంబోదరన్ (గాత్రం) 6-45 గం॥ కె. వి. జానకి, వెంకటేశన్ (పాటలు) 6-55 గం॥ కర్నాటిక్ ఆర్కెస్ట్రా, 7-10 గం॥ సైగల్ పాట (గ్రామఫోను రికార్డు) 7-15 గం॥ "గంగాయి కొండ చోళపురం దేవాలయము" కె. వి. రామచంద్రన్ తమిళప్రసంగం. 7-30 గం॥ కీ॥ శే॥ యస్. జి. కిట్టప్పపాటలు (గ్రామఫోను రికార్డులు) 8-30 గం. కర్నాటిక్ ఆర్కెస్ట్రా. 8-40 గం॥ శ్రీమతి యం. కె. సరస్వతీబాయి (గాత్రం) 8-55 గం॥ "ఆటలు" ఏ. రామస్వామి అయ్యర్ ప్రసంగం; 9-10 గం. స్థానికవార్తలు, ప్రకటనలు. 9-15 గం. వార్తలు, వాతావరణ నివేదిక; 9-30 గం॥ శ్రీమతి యం. కె. సరస్వతీబాయి (గ్రాంతం) 10-30 గం॥ ముగింపు.

మదరాసు 2. (60.98 మీటర్లు) సాయంకాలం. 5-00 గం. నుండి 6-00 గం. వరకు మదరాసు 1 లో వలె, 6-0 గం. "తందానతానా తందానతానా" యస్. యస్. రామస్వామి, 6-10 గం. తెలుగులో బజారు ధరలు, ప్రకటనలు 6-15 గం. హాస్యరసప్రదర్శనము తెలుగునాటక ప్రదర్శనము; 6-25 గం. "ఈ వారపు వార్తలు" జె. కిరీటరావుగారి ప్రసంగం; 6-35 గం. యస్. యస్. రామస్వామి గారు (పాటలు, పద్యములు పాడెదరు) 6-45 నుండి 9-30 గం. వరకు ఇంగ్లీషు సంగీతము; 10-30 గం. ముగింపు.

ఆంధ్రరాష్ట్ర నిమ్నజాతీయ ద్వితీయమహాసభ

నూజివీడు, సెప్టెంబరు 13:—ఆంధ్రరాష్ట్ర నిమ్నజాతీయ ప్రచారక మహాజనసభ సుప్రసిద్ధ నిమ్నజాతీయ నాయకులను ఆదిఆంధ్ర రత్న శ్రీ కళ్లెం రామస్వామిగారి అధ్యక్షతక్రింద ఆగిరిపల్లి గ్రామములో మొన్న అత్యంతవైభవముగా జరిగినది. ఆంధ్రరాష్ట్రములోని అన్నిప్రాంతములనుండియు, అవర్ణ సవర్ణ నాయకులు పలువురు మహాసభకు విచ్చేసిరి.

ఆహ్వానసంఘాధ్యక్షులను బొల్లాపల్లి రామదాసుగారు మన్వాతోపన్యాసమున ఆంధ్రరాష్ట్ర నిమ్నజాతీయ మహాసభవారు ఇంతవరకు రాష్ట్రములో చేసిన కార్యముల వివరించి, తమకు అన్నివిధముల సహాయసానుభూతుల జూపుచున్న ప్రముఖులకు కృతజ్ఞతాభివందనము చెప్పిరి. శ్రీ దేవులపల్లి విశ్వనాథముగారిని మహాసభా ప్రారంభోత్సవ మొనర్చిరి.

తరువాత శ్రీ ఆకుల కొంతారాయుడుగారు స్వర్గీయ సర్. ఆర్. వేంకటరత్నము నాయుడుగారి జీవితచరిత్రము సంగ్రహముగ వివరించిరి.

శ్రీ కాకు మానలక్ష్మయ్య చౌదరిగారు కాంగ్రెసు నిమ్నజాత్యుద్ధరణకై యెట్లు పాటుబడుచున్నదియు వివరించుచు, నిమ్నజాతీయులెల్లరు, కాంగ్రెసు ఆదేశముల ననుసరించుచు, అభివృద్ధి గాంచవలయునని యుపదేశించిరి.

హైదరాబాదునుండి విచ్చేసిన శ్రీఅల్లూరి రామచంద్రయ్యగారును గొప్ప కృష్ణాజిల్లా నేరపుజాతుల సంఘకార్యదర్శి శ్రీ పోలాప్రగడ లక్ష్మీనరసింహారావుగారు ప్రసంగించిరి.

అధ్యక్షుడు తన అంత్యోపన్యాసములో హరిజనుల విద్యావిజ్ఞాన ఆర్థికాభివృద్ధులను గురించి ముచ్చటించుచు వారు కేవలము అగ్రవర్ణుల వారియొక్కయు, ప్రభుత్వము యొక్కయు సహాయములపై యెప్పుడును అపేక్షించుచు, నోరు తెరచుకొని కూర్చుండక స్వయంకృషి స్వయం సహాయముల నవలంబించి స్వశక్తిపై ఆధారపడి యుండుట మేలని యుద్బోధించిరి.

కొన్ని తీర్మానములు చేయబడినతరువాత వందనములతో మహాసభ ముగిసెను.

బెజవాడ కార్మికసంఘము

బెజవాడ, సెప్టెంబరు 14:—బెజవాడ కార్మికసంఘ సమావేశము నిన్నటి రోజున నగరాల బాలసేవాసంఘమునందు శ్రీ పోతిన గణపతిరావు పొత్రుడుగారి అధ్యక్షతను సభజరిగెను. ఈ క్రిందివారు అధికారసభ్యులుగా ఎన్నుకొనబడిరి. బోను అప్పన్నగారు (అధ్యక్షులు) నానపల్లి పరశురామయ్యగారు (ఉపాధ్యక్షులు) బైపిల్ల అప్పలస్వామిగారు (ప్రధాన కార్యదర్శి) కొరగంజి రాములుగారు నడిపనేటి అప్పారావుగారు (సహాయకార్యదర్శులు), పాట్నూరి అప్పలస్వామిగారు (కోశాధిపతి). యింకను 16 మంది కార్యనిర్వాహక సభ్యులుగా ఎన్నుకొనబడిరి. (స్వ. వి.)

బొపట్ల స్త్రీహితైషిణీ మండలి

బాపట్ల, సెప్టెంబరు 14:—రానున్న సంవత్సరమునకు యీక్రింది నాలిని బాపట్ల స్త్రీ హితైషిణీ మండలి యొక్క కార్యనిర్వాహక వర్గమునకు ఎన్నుకొనబడిరి.

శ్రీమతి ఆర్. సావిత్రమ్మగారు అధ్యక్షురాలు శ్రీమతి రామరాజు సెంకాయమ్మగారు (ఉపాధ్యక్షురాలు), శ్రీమతి కనపర్తి నీరజలక్ష్మమ్మగారు (కార్యదర్శిని), శ్రీమతి కొమరాజు వెంకటలక్ష్మమ్మ, పులిపాక బాలాత్రిపురసుందరమ్మగార్లు (సంయుక్త కార్యదర్శినులు) మరికొందరు. (స్వ. వి.)

ఫిల్ముప్రొడ్యూసర్లు గమనింపవలసినది

దక్షిణ భారత ఫిల్ముకామర్సు ఛేంబరువారి విజ్ఞప్తి

చెన్నపురి, సెప్టెంబరు 15:—యుద్ధపరిస్థితులవలన 'రాప్టాక్' ఫిల్ము ప్రొడక్షనుకు తగినంత భారతదేశములో లేదుగావున ప్రొడ్యూసర్లు, మొదలుపెట్టబోవు ఫిల్ములు, ఇప్పుడే ప్రారంభించినవి తాత్కాలికముగా ఆపుచురనియు, అన్నివిధముల సహకారము చేయుదురనియు, తాము ఈ క్లిష్టపరిస్థితులు సర్వవిధముల నెదుర్కొనుటకు ప్రయత్నింతుమని దక్షిణ భారతఫిల్ముకామర్సు ఛేంబరు అధ్యక్షుడు ప్రకటించుచున్నారు.

లండను మార్కెట్టు

(రూ. స్పె. కేబిల్)

లండను, సెప్టెంబరు 16.—స్టాక్ ఎక్స్ఛేంజి నేడుకూడా మందముగా నుండెను. మూనెథరలు మాత్రము అభివృద్ధిగాంచెను. ఇతరవాటాల నెలలు కొంత అస్థిరముగా నుండెను. పొగాకులో యిటీవల తగ్గుదల ఆగిపోయినట్లు దోచుచున్నవి. వాల్టీ వ్యాపారము స్థిరముగా నుండెను.

విదేశధరలు

(యూటరు) ప్రత్యేకసర్వీస్)

(యూటరు) లండను, సెప్టెంబరు 16—

	కడపటిధర	నేటిధర
నెండి హాజరు	22 1/8	Closed
వాయిదా	21 15/16	,,
బోన్సుబార్ బంగారు పౌ.	8-8-0	Closed

లండను మారకము

లండను, ఆసెప్టెంబరు 16—

తంతెమీద	కడపటిధర	నేటిధర
లండను- న్యూయార్కు	4.02/4.04	4.02/4.04
లండను - ప్యారిసుకు	176/177	176/177
,, బెర్లినుకు	—	—
,, మాడ్రిడ్	42.00 విక్రేతలు	42.00
,, మాంట్రియల్	4.40/4.46	4.42/4.48
,, అమ్స్టర్‌డమ్	7.55/7.62	7.55/7.62
,, బ్రుస్సెల్సుకు	23.80/23.60	28.80/23.60
,, మిలాన్	74.75	73.00
,, బగ్దాదు	17.65/17.85	17.65/17.85
,, బొంబాయి (ఆ)	1/5 29/32	1/5 29/32
,, బొంబాయికి(వి)	1.5.31.32	1.5.31/32

కలకత్తా షేర్‌మార్కెటు

(అసోసియేటెడ్

Advertise in Andhra Patrika,
The Premier Telugu Daily,
& increase Your Sales.

ఆంధ్రపత్రిక

1939 సం॥ సెప్టెంబరు 17 తేది ఆదివారము

ఆంధ్రపత్రికలో
మీ ప్రకటనలను ప్రచురించి
వ్యాపారమును వెంపొందించుకొనుడు

వర్కింగు కమిటీ సమాప్తం

బెంగాలు విషయమై తీర్మానము

అధ్యక్షు నెన్నుకొనవలెనని తిరిగి ఉత్తరువు

నాయకులు వెళ్లిపోవు చుండుట

వార్ధాగంజి, సెప్టెంబరు 15:— కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ నుహోసభ నేటి సాయంత్రము సమాప్తమయ్యెను. యుద్ధమువిషయమై విచారించుట కేర్పరుపబడిన ఉపసంఘ సభ రేపుజరుగును. తరువాత బాబురాజేంద్రప్రసాదుగారు తెప్ప తక్కిన నాయకులందరును తమతమ తావులకు వెళ్లెదరు. యుద్ధమువిషయమై వర్కింగ్ కమిటీవారు గావించిన తీర్మానమునకు అనుకూలముగా వివిధశాసనసభలయందలి కాంగ్రెస్ పార్టీలు అవలంబింపవలసిన చర్య లేవో తెలుపుటయు, బెంగాలు రాష్ట్రీయ కాంగ్రెసు వ్యవహారమును ఆలోచించి నిర్ణయము గావించుటయు మధ్యరాష్ట్రీయులవ్యవహారము పరిష్కరించుటయు నేటిసమలో ముఖ్యకార్యక్రమముగా నుండెను. కమిటీసభలో మ॥ రా॥ ప్రధాని ఆర్. ఎస్. శుక్లాగారును మంత్రి మిశ్రాగారును హాజరుగానుండిరి. ఇటీవల భూలాభాయ్ దేశాయిగారు గావించియుండిన విచారణవిషయమై చర్చ జరిగెను. వర్కింగ్ కమిటీ వారి ప్రకటనము విషయమై గాంధి ఒక ప్రకటన గావించుచున్నారు. నేటి వర్కింగ్ కమిటీ సభలో గాంధిమహాత్ముడు 3 గంటలపైగా నుండెను.

బెంగాలువిషయమై తీర్మానము

కాంగ్రెస్ వర్కింగ్ కమిటీవారు ఈ క్రింది తీర్మానము గావించిరి:—

"బెంగాల్ రాష్ట్రీయ కాంగ్రెస్ సంఘసభ యొకటి 1939 సం॥ ఆగస్టు 30 తారీఖున జరిగెను. దీనిలో ఒక తీర్మానము గావింపబడెను. ఈ కమిటీవారి రెండు నిర్ణయములను ఆ తీర్మానము సింహావలోకనము గావించుచున్నది. అనగా బెంగాల్ రాష్ట్రీయ కాంగ్రెస్ సంఘాధ్యక్షునిపై ఈ కమిటీవారు గైకొనవలసివచ్చిన డిసిప్లినరీ చర్య విషయమును, 1939 సం॥ జులై 28 తారీఖున జరిగిన బెంగాల్ రాష్ట్రీయ కాంగ్రెస్ సంఘసభవారు గావించిన తీర్మానములను రద్దు చేయుచు ఈ సంఘమువారు గావించిన నిర్ణయమును బెంగాల్ కాంగ్రెసువారు అంగీకరింపకపోయిరి. వర్కింగ్ కమిటీ తీర్మానములను అమలు చేయవారు నిరాకరించిరి. మరియు వర్కింగ్ కమిటీవారి తీర్మానమును నిరాకరించుటకు కాంగ్రెస్ కమిటీవారు బెంగాల్ రాష్ట్రీయ మహాసభను జరుపవలెనని వారు తీర్మానించిరి.

తీర్మానమునందలి విషయము, తీర్మానము గావించుటయందు బెంగాల్ కాంగ్రెసు కమిటీవారు ప్రకటించిన వైఖరి చాలఆక్షేపణీయము. వర్కింగ్ కమిటీవారికి లోబడియున్న సంస్థలు ఎన్నడును ఇట్టి పని చేయదగదు. కాంగ్రెసులో ఐకమత్యము, క్రమశిక్షణము, పైవారు గావించిన తీర్మానములకు క్రిందివారు కట్టుబడియుండుటయన్నగాని కాంగ్రెసు అభివృద్ధియం దుండజాలదు. కావున బెంగాలు కాంగ్రెసువారు తమ అధ్యక్షునెన్నుకొని యీ కమిటీవారు గావించియుండిన తీర్మానమును అమలుచేయవలెనని కోరబడుచున్నది. బెంగాల్ రాష్ట్రీయ కమిటీ నిబంధనల ననుసరించి అధ్యక్షునెన్నుకొనుట అవసరము. అధ్యక్షుడులేని కమిటీ సంపూర్ణమైనదిగా నుండదు. (అ. ప్రె.)

లండనుకు నెహ్రూగారి కేబిలు వార్త

వార్ధాగంజి, సెప్టెంబరు 15:— కమిటీపని పూర్తియైనదా యని యమ్మట ప్రెస్ వారు పండిత జవహర్లాల్ నెహ్రూగారి నడుగగా ఐనదని పండితుడు తెల్పెను. కాంగ్రెసు కమిటీవారు గావించియుండిన ప్రకటనయొక్క తీర్మ సంగ్రహమును, అనగా 2000 మాటల తంతిసారమును పండితుడు లండనుకు పంపెనని తెలియుచున్నది. (యు. ప్రె.)

మహాత్ముని తోనాయకుల సంభాషణ

వార్ధా, సెప్టెంబరు 16:— డా॥ రాజేంద్రప్రసాదు, పండిత నెహ్రూ, సర్దార్ పటేలు, మౌలానా అబ్దుల్‌కలాంఆజాదు, ఆచార్యకృపాలినీ ముగ్గురు వర్కింగుకమిటీ సభ్యులు నేటిమధ్యాహ్నము గాంధిమహాత్ముతో శేవగానుండు 3 గంటలు మాట్లాడిరి.

సర్దార్ పటేలుగారు తనపుత్రాయను మణిబెన్ పటేలుకన్యతో బొంబాయికి బయలుదేరి వెళ్లెను. ఆచార్యకృపాలినీ, డా॥ ప్రఫుల్లచంద్ర ఘోషు, మహాదేవ దేశాయిగారలు పటేలుగారిని సాగనంపిరి. డా॥ ఘోషుగారు రేపుఉదయము కలకత్తా మెయిలులో వెళ్లును. డా॥ రాజేంద్రప్రసాదుగారు రిచ్చట కొన్నాళ్లునిశ్రాంతి పుచ్చుకొందురు. (అ. ప్రె.)

అ. భా. కా. కమిటీసభ

అక్టోబరు 7 తారీఖున వార్ధాలో జరుగును

ఆచార్య కృపాలినీగారి ప్రకటన

వార్ధా, సెప్టెంబరు 16:— కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ అక్టోబరు 7 తారీఖున వార్ధాలో జరుగునని కాంగ్రెస్ కార్యదర్శి ఆచార్య కృపాలినీగారు అధికారికత్యాప్రకటించుచున్నారు. అ. భా. కా. కమిటీసభ వార్ధాయందలి నవభారత విద్యాలయహాలులో అక్టోబరు 7, 8, 9 తారీఖులలో జరుగును. అ. భా. కా. కమిటీ సభ్యులుమాత్రమే సభకు రానివ్వబడుదురు. కార్యదర్శికి దరఖాస్తులు పెట్టుచో పత్రికలవారికిసూడ కొందరికి ప్రెస్‌టికెట్టు లొసంగబడును. ప్రేక్షకులను రానివ్వరు. (అ. ప్రె.)

యుద్ధోపసంఘ సభ

వార్ధా, సెప్టెంబరు 16:— యుద్ధోపసంఘమువారు నేడు ఉదయము సభ గావించిరి. కాంగ్రెస్ మహాసభాధ్యక్షుడును యితర సభ్యులును సభలో నుండిరి. (అ. ప్రె.)

కాంగ్రెస్ మంత్రివర్గములకు ఉత్తరువులు

ప్రధానమంత్రుల సభాకార్యక్రమమును వర్కింగుకమిటీ విచారించుట

వార్ధా, సెప్టెంబరు 16.— శ్రీ హరికృష్ణ మెహతాజీగారు నేడు ఉదయము కటకమువెళ్లిరి. పండిత జవహర్‌లాల్ నెహ్రూగారు రాత్రియు, తిరిగి నేడుఉదయం మహాత్మునితో మాట్లాడుటకు శేవగాము వెళ్లెను. ఆయన రాత్రి అలహాబాదు వెళ్లుచున్నాడు. నేడు ఉదయము యుద్ధోపసంఘసభలో పాల్గొనుటకు ఆయన ఆగవలసివచ్చెను.

పూనాలో జరిగిన ప్రధానమంత్రుల సభా కార్యక్రమ నివేదికను నిన్న వర్కింగుకమిటీవారు విచారించిరని తెలియుచున్నది. ఆర్డినెన్సులు, ఇతర నిరంకుశ చర్యలవలన నేర్పడిన స్థితిగతుల నెదుర్కొనుటకు కాంగ్రెసు మంత్రివర్గములవలంబించిన చర్యవిషయమై ఉత్తరువులు జారీ చేయబడెననిగూడ తెలియుచున్నది. (యు. ప్రె.)

రాజప్రతినిధి - కాంగ్రెస్ నాయకుల సంభాషణలు

త్వరలో జరుగవచ్చును

వార్ధాగంజి, సెప్టెంబరు 15:— అక్టోబరులో జరుగు అ. భా. కాం కమిటీ సభకు పూర్వమే గాంధిమహాత్ముడు, డా॥ రాజేంద్రప్రసాదు, పండిత జవహర్లాల్ నెహ్రూగారలతో రాజప్రతినిధి దూరి మాటలాడగలడని యిప్పటినాయకులు నమ్ముచున్నారు. (యు ప్రె)

ననస్థలిలో జమ్నలాల్జీకి స్వాగతం

జెయిపూరు, సెప్టెంబరు 14:— జయపూరు ప్రజామండలి అధ్యక్షులగు శ్రీ జమ్నలాల్జీని వనస్థలివాసులు రథములో పూలేగించి సన్మానపత్రమర్పించి సన్మానించిరి. ఉదయం శాంతి శిక్షాపటీర బాలికలు సందన గౌరవములర్పించిరి. (అ. ప్రె)

జమ్నలాల్జీకి స్వాగతము

సికార, సెప్టెంబరు 16:— జెయిపూరు జిల్లులనుండి విడుదలబడిన అనంతరము సికారునగరమునకు విచ్చేసిన ప్రథమసందర్భమున నగరవాసులు శ్రీ జమ్నలాల్ బజాజ్‌గారికి గొప్ప స్వాగత మొసంగి ఊరేగింపులో గొంపోయిరి. తరువాత బహిరంగసభ జరిగెను. (అ. ప్రె)

మహాత్ముని కార్యభారము



నడచుచుసూడ కర్తవ్యనిర్ణయముగూర్చి నెహ్రూగారితో ఆలోచించుట.



ఆచార్య నరేంద్రదేవు, సుబాసుచంద్రబోసు, నెహ్రూ, జయప్రకాశ నారాయణగార్లు వర్కింగు కమిటీ సభకు వెడలుట.



ప్రఖ్యాతాంధ్రనాయకులు మహాత్ముని దర్శనానంతర సమాలోచన

తూ॥ గో॥ జిల్లాబోర్డు ఎన్నికలు

మరికొన్ని నియామకములు

అమలాపురం, సెప్టెంబరు 15:— తూ॥ గో॥ జిల్లా కాంగ్రెసు సంఘాధ్యక్షులు ఇటుల తంతి నిచ్చుచున్నారు:— ఆత్రేయపురం సర్కిల్ - పసుయమంతుల నాగేశ్వరరావుగారు కొత్తపేట సర్కిల్ - పయ్యపరాజు వెంకటసత్యనారాయణరాజు గారు అంతర్వేదిపాలెం సర్కిల్ - అల్లూరి వెంకట కృష్ణరాజు గారలు కాంగ్రెసు అభ్యర్థులుగ నియమింపబడిరి. 17 వ తేదీలోపున అప్పీళ్లు కాకినాడకు పంపవచ్చును.

వివిధ సర్కిల్సుకు పేర్కొనబడిన కాంగ్రెసు అభ్యర్థులు 18 వ తేదీన కాకినాడలో సూచనలు గైకొనుటకు తప్పక హాజరు గావలెను. రాష్ట్రీకాంగ్రెసు సంఘమునకు జిల్లాసంఘము ద్వారా అపీళ్లు చేసేవారు 18 వ తేదీన స్వయంగా వచ్చి కాకినాడలో అట్లు చేయవచ్చును.

హరిజన దేవాలయ ప్రవేశనిషేధము అదర్మము

వేదాన్తం శంభుశాస్త్రిగారు, బెజవాడ.

శ్లో॥ లోకయాత్రాచక్రవర్త్యా ధర్మశాస్త్రమ్ హితానిచ॥

ధర్మనిర్ణయము చేయుటకు ముఖ్యసూత్రమేదియని ధర్మరాజు వ్యాసమహర్షినడుగ నాబుషి ఘంగవుడు, పైనుదహరించిన శ్లోకమును త్రిమహాభారతమునం దుదహరించెను. అనగా, ధర్మనిర్ణయము చేయునపుడు అధర్మనిర్ణయము, లోకయాత్రకు అనగా దేశక్షేమమునకు అనుకూలముగ నుండెనేని యానిర్ణయమే ధర్మమనబడును. ఆ ధర్మమే ఈశ్వరప్రీతికర మనబడును. పరాశర మహర్షిసైతము ఇటులనే వక్కాణించెను.

శ్లో॥ దేశకాలవయోవస్థా, బుద్ధిశక్త్యనుసారతః। ధర్మోపదేశో దైవజ్ఞం వక్తవ్యం ధర్మకోవిదైః॥

అనగా దేశకాలముల నవగతించి ధర్మమును, వయస్సును అవస్థను అనుసరించి వైద్యమును నడుపవలెనని తాత్పర్యము. గనుకనే భారతదేశక్షేమనిర్ణయమున కేర్పడిన భారతీయమహాపరిషత్తు, అనగా (కాంగ్రెసు) దేశకాలములననుసరించియే దేశక్షేమమున కాటంకము ధర్మవిరుద్ధమను ఆసురమనునీ అస్పృశ్యతాచార పిశాచమును దేశమునుండి పారద్రోలినగాని, భారత ధర్మానుసారముగ నీశ్వరుపర్చించి ఈశ్వరానుగ్రహమునవ డసి భారతదేశ పూర్ణస్వాతంత్ర్యమును పొందజాలమని నిశ్చయించి భారతదేశ స్వాతంత్ర్య సంపాదనకు అస్పృశ్యతాచార నివారణను ప్రథమసోపానముగ నిర్ణయించెను. అందునకై భారతీయ మహాపరిషద్రాజ్ఞానుసారము భారతదేశమునం దన్నిభాగములను అస్పృశ్యతా చారమును నిర్మూలించుట ఆయాప్రాంతీయుల విధియైయుండెను. పరిషద్రాజ్ఞయే ఈశ్వరాజ్ఞగాన దేశక్షేమంసెంచిన మహాపురుషులు ఆయాస్పృశ్యతాచార నివారణను ఆచరణరూపమునొందించుచుండ పరద్రేయస్సును సహించని, ఆసురధర్మ నిరతులగు పండితబ్రువులు హరిజన దేవాలయప్రవేశమున కాటంకములు కలిగించుట కడుశోచనీయము. కనుంగడు పాపము. మన భారతదేశమునం దన్నిమతములవారికిని వేదము ప్రమాణముగ నంగీకరింపబడెను. ఆవేదరహస్యములనే మన్వాది ధర్మశాస్త్రములుగ వివరించబడెను. వేదవిరుద్ధమగు ధర్మము అప్రమాణము గాన అట్టి ధర్మము ఆచరణయోగ్యము కాదు అని మనువు వక్కాణించెను.

ధర్మశాస్త్రములందు విధి, నిషేధములను, దేశకాలముల నవగతించి యను నియమము పూర్వకముగ విధించిరి. దేవాలయ నిర్మాణమునకును, అందలి విగ్రహముల పూజావిధానమునకును వేరు ధర్మశాస్త్రమును రచించిరి. వాటినే ఆగమములందురు. ఈ యాగమములు ఆయా గ్రంథకర్తల అభిప్రాయమును మాత్రము నిర్దేశించునవిగానికేవల ధర్మార్థనిర్ణయమును చేయజాలవు. గనుక వేదవిధులకువిరుద్ధమునతప్పదు. వేదములందు మానవజాతి నంతను ఏకముగను, ఈశ్వరస్వరూపముగనవర్ణించబడెను. యీ యాగమములు మానవులలో తరతమతారతమ్యములను కల్పించి నీచమను న్యూనాధిక భావమునకును, ఆసురభావములకును తావొసంగెను. గనుకనే ఆగమములను ప్రమాణముగగ్రహింపజనరు. వేదవిహితములగు ధర్మశాస్త్రములునాన జాతుల నిర్దేశించుచూ నొక జాతిని చండాల జాతియని నిరూపించి, ఈ చండాలజాతి సర్వకర్మ బహిష్కృతులనియును, సర్వసంఘ బహిష్కృతులనియును విధించెను. ఇదియును వేదవిరుద్ధమేగాన ఈ యాచారము తొలగించుట వేదవిధి యన జెల్లును. చండాలుడనగా బ్రాహ్మణస్త్రీకి శూద్ర పురుషునివలనజన్మించినవాడనియును, అట్టి జన్మ చండాలుడు గ్రామములలోనికే రాగూడదనియును, వానికి శ్మశానమే నివాసమనియును, అతడు యొక రాత్రి మాత్రమేననియును గాకిలను కుక్కల పెంచుకొని జీవించుట, ఇనుముతో ఆభరణములను ధరించుట, ఎంగిలి అన్నమును తినుట మొదలగు విధులను నియమించెను. ఇవియు మన దేశమున నస్పృశ్యులుగ నెన్నబడు కులములయం దీయాచారము తెలియు నుగాన రావు గాన వీరిని చండాలురనుట నరక హేతువగును. వీరిని ధర్మశాస్త్రమునందు కౌరావకులని యును, ఆ హింసికులనియును పట్టి-చిరి శ్లో॥ కౌరావకోనిషాదాస్తు చర్మకారః ప్రసూయతే, ఆ హీల డికోనిషా దేవ వైదేహ్యాం మేవజాయతే అనగా నిషాదపురుషునకు వైదేహజాతి స్త్రియందీ లెందు తెగలును జన్మించెను. చర్మకారవృత్తిచే కౌరావకులనియును పట్టి పనిచేయుటచే అహింసికులనియును ఆ కాలమున వీరికి పేర్లేర్పడెను. వారే మన దేశభాగ.చే మాలలనియు, మాదిగలనియును వ్యవహరింపబడుచుండిరి. వీరికి మూలపురుషుడగు నిషాదుడుయజ్ఞాది కర్మాధికారము గలవాడగుటచే వీరి కేవిధమగు నిషేధమును ఏ ధర్మశాస్త్ర కారుడును విధించియుండలేదు. గాన వీరిని చండాలురని వాడియుటకన్న పేరుపాపము లేదు. వారే చండాలు రని ప్రేపండితులైన నియోజకులు నేను వారు విధించు ప్రాయశ్చిత్తమునకు బద్ధులగైయుండుదురని మధురలో అస్పృశ్యతా నివారణ ప్రచారము చేసినపుడును ఇంక ననేక పర్యాయములు పత్రికా మూలమునను ప్రతిజ్ఞ చేసియుంటిని. కాని యే పండితులును నేటివరకును తగిన సమాధాన మిచ్చియుండలేదు. ఇపుడు నిరూపించినను ప్రతిజ్ఞ నతిక్రమించువాడనుకాను: అని ప్రమాణ పూర్వముగ మనవిచేయుచున్నాను. దేశమునందు నిష్పాక్షికముగ నీ విషయమై ధర్మనిర్ణయము చేయుగల పండితుండునేని, నిష్పాక్షికమును పరిషత్తు నేర్పరచిగాని, పత్రికా ముఖమునగాని సమాధాన మీయ ప్రార్థితులు. మన దేశమందు సమస్త కర్మలను నడిపింపగల పండిత ప్రవరులెల్లనీ విధమగు పక్షపాతదృష్టితో దేశమునకుపదేశకు లనుటచేతనే వీరెన్ని జపములుచేసినను, ఎన్ని వైశ్యదేవములు చేసినను ఎన్ని యజ్ఞాదిక్రతువులాచరించినను నిష్పాక్షికబుద్ధితో, ఈశ్వరప్రీతిబుద్ధితో నాచరించబడినవి కాకపోవుటచే "అవిధి నా కృతమకృతం" అనగా విధినతిక్రమించి యాచరించిన కర్మ "అకర్మయే యనును, గాన వీరి జపతపాదులన్నియును వ్యర్థములై లోకమునకుగాని వీరికికాని ఉపకరింపకున్నవి. ఈసంగతి పండితు లెరుగనిది కాదు.

శ్లో॥ ఋషీణాం పురదాద్యానాం వాచమర్థో నుధావతి' అనగా పుణ్యాత్ములగు మహర్షులు పలికినవిధమున కార్యము జరిగితీరును. అను న్యాయమున మహర్షి తుల్యమగు దేశీయ మహాపరిషత్తుయొక్క ఆశీర్వచనమున కనుగుణముగ దేశమునందలి అస్పృశ్యతావారము నశించి వారలపు హరిజనులను నామమేర్పడి వారికి దేవాలయ ప్రవేశములు సులభసాధ్య మగుచుండెను. ఈ సంగతి తెలిసియు, తిరుపతి దేవాలయ హరిజన ప్రవేశవిషయమై చర్చజరిగినపుడు అనేక పండితులు నిషేధించుట, దేవాలయము, తిరుపతి కొండ, బహు పవిత్రమైనవనియు, హరిజనులుగాని, క్రిస్టియన్లుగాని, మహమ్మదీయులుగాని, తిరుపతి కొండనే ఎక్కకూడదని ప్రగల్భములాడుట, హనుమంతుని ముందు పుష్పగంధులు వేసినటుల హాస్యాస్పదముగ నున్నది. ఏలన ఈ పండితులకు "పవిత్ర" శబ్దముయొక్క అర్థము గాని, మహిమగాని తెలియదు. తెలసినవారైనటుల తీర్మానించియుండరు. "పవిత్ర"మనగా పతితపావనమని తాత్పర్యము ఈ పతితపావనత్వము, పరమేశ్వరునకు స్వభావము. తిరుపతి దేవాలయముగాని, మరియే ఇతర దేవాలయముగాని నిజముగ దేవునకు, అనగా ఈశ్వరునకు స్థానమని ఈ పండితు లెరిగియుండుటేని వారటులు నిషేధించరు. వారిటుల నిషేధించుట దేవుని యందలి మహిమ తరిగిపోవునని కాబోలు వారి తాత్పర్యము. హరిజనులు దేవాలయప్రవేశము చేసినంతమాత్రమున దేవునిమహిమ తగ్గునైన యెడల దేవునియందు పతితపావనత్వమే లేదన వలసివచ్చును. దేవునియందలి పతితపావనత్వ మహిమ ఎన్నటికిని తగ్గనదికాదు. ప్రజ్వలించుచున్న అగ్నియందు ఇనుపముద్దును వేసినను ఆ ఇనుపముద్దుకూడ అగ్నిరూపమును పొందుచున్నది. గాని అగ్నియొక్క తేజస్సుగాని, శక్తిగాని తగ్గుటలేదు. అగ్నియం దెటువంటి మలిన వస్తువును చేర్చినను అగ్ని ఆవస్తువువందలి మలిన మంతయును హరించి యావస్తువునకు అగ్ని స్వరూపము నిచ్చుచున్నది. ఇటులుండ మన తిరుపతిపండితులు హరిజనులు దేవాలయప్రవేశము జేసినేని దేవుని పవిత్రతకు లోటువచ్చునని పలుకుటచే నిజముగ దేవునిమహిమ తరుగదు.

గాని ఈ పండితుల అసూయ, ఆసురభావము మాత్రము వెల్లడియగుట నిశ్చయము. అనగా అనేక తరములనుండి మావంశములే ఈశ్వర సన్నిధిని ఈశ్వరసేవ చేయుచున్నవి. మీరుకూడ మాతో సమానముగ నీశ్వరసేవజేసి మాతో సమానులయ్యెదరా? అను అర్థము స్ఫురింపచున్నది. శ్లో॥ ఈశ్వరోహం మహాంభోగీ, సిద్ధోహం బలవాన్సుఖీ। ఆఢ్యోభిజనవానస్మి, కోన్యోస్తి సదృశోమయా॥ నేనే ఈశ్వరుడను నేనే సుఖపడుటకు పుట్టినవాడను, సర్వసిద్ధులవాడను బలవంతుడను, పెద్దమర్యాదగలవాడను, పెద్దపలుకుబడిగలవాడను నాతో సమునెవరు అని ఆసురగుణములను భగవద్గీత వర్ణించియే యుండెను. గాన తిరుపతి దేవస్థానమున హరిజనులకు ప్రవేశ మీయగూడదని తీర్మానించుట, ధర్మశాస్త్ర విరుద్ధమని మనవి చేయక తప్పదు. ఆంధ్రమహాశయులారా ఇతర దేశములన్నియు దేశీయ మహాపరిషద్రాజ్ఞయన హరిజనదేవాలయప్రవేశమున కై ప్రయత్నించుచుండ, మనము మాత్రము ఆంగ్రులమని బోర్డులు మాత్రము వ్రాసుకొని ఈ విషయమై ఇతరదేశస్థుల నవ్వలను పెట్టుకొనుచూ కూర్చుండవలసినదేనా? రాజాజ్ఞయే మనకు శరణ్యమా? ఆంధ్రదేశమున ఒక్క దేవాలయమందునను హరిజనులకు ప్రవేశము కల్పింప ప్రయత్నమును ఆంధ్రమహాశయులెల్లరు పూనుకొనుచుగాక యని యాంధ్రలోకమునకెల్ల వినయపూర్వకముగ మనవి చేయుచున్నాను.

వేదాన్తం శంభుశాస్త్రి
బెజవాడ.

పి. సి. ఏ.

Printed & Published by S. SambhuPrasad at the Andhra Patrika Press, 6 & 7, ThambuChetty Street Madras